ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

20-8-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 200 పేజీలు: 10+4 వెల: 6.50


6 వేల విద్యార్థి వీసాలు రద్దు!

మరో 15 యేళ్లలో చంద్రునిపైకి భారత్ వ్యోమగామి

5లో

## విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి

# జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి



**ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే**

**న్యాయవేత్తగా సుదర్శన్ రెడ్డి ప్రఖ్యాతి**

**ఎన్డీయే అభ్యర్థి ఏకగ్రీవ యత్నాలకు గండికొడుతూ బరిలోకి దిగిన విపక్షం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయ స్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగ ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. 'దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్‌రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి' అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

**ఉస్మానియా వర్సిటీ నుంచి..**

జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జూలైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. >>2

## సంపన్నుల చేయూత

# పేదలకు అందాలి



మంగళవారం కుప్పం బంగారు కుటుంబాలకు అడాప్ట్ ట్రీని అందించిన సిఎం చంద్రబాబు

**పి-4 పథకాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు**

**ప్రజారోగ్య పరిరక్షణకు 'సంజీవని' కొత్త పథకం**

**విదేశాలలో ఉన్న మార్గదర్శులతో జూమ్‌లో మాట్లాడిన సిఎం**

**విజయవాడ, ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థిక సంస్కరణలవల్ల సంపద సృష్టించడం చాలా సులభమైన ప్పటికి, సమాజంలో పేదలు ఇంకా అలానే ఉన్నారని సిఎం చంద్రబాబు అన్నారు. అలాంటి వారిని ఆర్థికంగా అందరితో సమానంగా పైకి తీసుకొచ్చేందుకే పి4 కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరిట కొత్త పథకం తీసుకొస్తున్నట్లు సిఎం స్పష్టం చేశారు. ఉత్తమ ఆరోగ్య విధానంగా సంజీవిని అమలవుతుందని అన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతామని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే సంజీవనిలానే ఈ పథకం అమలవుతుందని వెల్లడించారు. మంగళగిరిలో నిర్వహించిన పి4 ప్రారంభ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న మార్గదర్శులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. మానవత్వంతో మంచి సమాజం కోసం పని చేయాలని కోరుతున్నానని అన్నారు. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని సిఎం ఆకాంక్షించారు.

సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలని తెలిపారు. విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా ముఖాముఖి నిర్వహించారు. బంగారు కుటుంబాల దత్తతకు సౌదీ అరేబియాకు చెందిన పలువురు తెలుగువాళ్లు ముందుకొచ్చారు. అలాగే కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను చంద్రబాబు దత్తత తీసుకున్నారు. దత్తత సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు అందించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ మార్గదర్శులు డబ్బులివ్వడమే కాదు, ఇబ్బందులు తొలగించేలా భరోసా ఇవ్వగలగాలని స్పష్టంచేశారు. ఓ అజ్ఞాత భక్తుడు తాను పెట్టిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ.140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని వెంకన్నకు ఇస్తున్నారని గుర్తుచేశారు. భూమి మీద ఎవరూ శాశ్వతం కాదని వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు ఉన్నప్పుడు మనుషులుగా బతకాలి చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలని అభిప్రాయపడ్డారు. మానవత్వంతో మంచి సమాజం కోసం పని చేయాలని కోరుతున్నానని అన్నారు.

మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోని అభివృద్ధి చెందాలని సిఎం ఆకాంక్షించారు. మార్గదర్శులు ఇచ్చిన చేయూతను బంగారు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చిందని, ఇప్పుడు సమాజంలో >>2

## అధికారంలోకి రాగానే సిఇసిపై చర్యలు

**గయ సభలో రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు**

**ఓట్ల చోరీ కోసమే బీహార్ ప్యాకేజీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఓట్ల చోరీ వ్యవహారంలో సిఇసి జ్ఞానేశ్ కుమార్‌తో పాటు, మరో ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై కూడా చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బిహార్‌లో చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో భాగంగా గయాలో నిర్వహించిన సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇసిపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల్లో ఓట్ల అవకతవకల వ్యవహారం వెలుగుచూసినప్పటికీ, ఎలక్షన్ కమిషన్ తనను అఫిడవిట్ దాఖలు చేయాలని కోరుతోందని రాహుల్ విమర్శించారు. కొద్ది సమయంఇస్తే, ప్రతి అసెంబ్లీ, లోక్‌సభ స్థానంలో ఇసి లోపాలను ప్రజల ముందు ఉంచుతామని, అప్పుడు వారే ఎన్నికల సంఘాన్ని అఫిడవిట్ ఇవ్వాలని అడుగుతారని రాహుల్ అన్నారు.

**ఎస్ఐఆర్ ఓట్ల చోరీకి ఒక కొత్త రూపం!**

'ప్రధాని మోడీ స్పెషల్ ప్యాకేజీ గురించి మాట్లాడినట్లే, ఇసి కూడా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) పేరిట బిహార్ కోసం ప్రత్యేక ప్యాకేజీ తీసుకొచ్చింది. ఓట్ల దొంగతనానికి ఇదొక కొత్త రూపం. అయితే, బిహార్ ప్రజలు ఈ మోసాన్ని జరగనివ్వరు. అయితే ఒక్క విషయం కచ్చితంగా గుర్తుంచుకోండి. కేంద్రంలో, బిహార్‌లో కచ్చితంగా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడే రోజు వస్తుంది. అప్పుడు సిఇసితో సహా ఎలక్షన్ కమిషనర్లపై చర్యలు తీసుకుంటాం'అని రాహుల్‌గాంధీ హెచ్చరించారు. ఆ సమయంలో భోరున వర్షం పడుతున్నప్పటికీ రాహుల్ తన >>2




**సిద్ధమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే**

**ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా**

**తెలంగాణ ఫోర్త్ సిటీకి ఈ ప్రాజెక్టు అనుసంధానం**

## విజయవాడ నుంచి హైదరాబాద్

# రెండు, మూడు గంటలే

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలంగాణా రాష్ట్రాలను అనుసంధానం చేసే అత్యంత కీలకమైన విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి ఆధునీకంగా తీర్చిదిద్దుతున్నారు. అమరావతి- హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మిస్తున్నారు. ఆంధ్రా-తెలంగాణ అనుసంధానంలో సరికొత్త గేమ్‌ఛేంజర్ అవుతుందంటున్నారు. ఈ రోడ్డు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల రాజధానుల నడుమ రెండు నుంచి మూడు గంటల్లోనే వెళ్లే అవకాశం ఉంది. ప్రతిపాదనలే కాదు ప్రభుత్వాల ప్రముఖులు కూడా తరచూ ఈ ప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తున్నారు. 2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖంగా ఉండటంతో కేంద్రం కూడా ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. అందులో భాగంగానే సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలు ప్రారంభించాలని కేంద్రం ఆదేశించింది.

ఇరు రాష్ట్రాలు అమరావతి-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాయి. తెలంగాణ సర్కారు ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫోర్త్‌సిటీకి ఈ ప్రాజెక్టులు అనుసంధానం చేయాలని భావిస్తోంది. హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మించి అక్కడి నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గానికి ప్రణాళికలు చేస్తోంది. ఇదే విషయం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎపి సిఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్‌లతో చర్చలూ జరిపారు. ఇక ఈ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరిగితే ఇరు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలకు లబ్ధి చేకూరనుందని రవాణారంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకోవడానికి 5 గంటలకు పైగా సమయం పడుతుంది. అలాగే, ఇరు రాష్ట్రాలకు ఎగుమతులు, దిగుమతులు సులభం అవుతాయి. కారిడార్ సమీపంలోని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. రహదారి వెంబడి వాణిజ్య, వ్యాపారాలు పెరిగి ఆర్థికవృద్ధి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఇరు రాష్ట్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అభివృద్ధితో పాటు ప్రాంతీయ సమైక్యత బలపడి రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు బలోపేతం కావాడానికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఇరు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే అంశాలపై తెలంగాణ, ఎపి ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటోంది. అందులో భాగంగానే అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం హైదరాబాద్‌విజయవాడ మధ్య 65వ నంబరు నేషనల్ హైవే ఉంది. ప్రస్తుతం >>2

## వివేకా కుమార్తె అల్లునిపై కేసులు క్వాష్ చేసిన 'సుప్రీం'

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్త ప్రతినిధి:** వివేకా హత్య కేసుపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎంఎం సుందరేష్,జస్టిస్ ఎన్‌కె సింగ్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు అల్లుడి నర్రెడ్డి రాజశేఖర రెడ్డి, అప్పటి సిబిఐ విచారణాధికారి రాంసింగ్‌పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకాకుమార్తె సునీత తరపున న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిలును రద్దు చేయాలనికోరారు. సుప్రీంకోర్టుగడువువల్లే దర్యాప్తు ముగించినటుల సిబిఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్యకేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతో పాటు రాంసింగ్ పైనా కుట్ర పూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీం కోర్టు >>2



మంగళవారం ప్రకాశం బ్యారేజ్ నుంచి భారీగా దిగువకు వదులుతున్న వరద నీరు

## ప్రకాశం బ్యారేజ్‌కి

# భారీగా వరద


**మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా నదికి వరద పోటెత్తుతోంది..దాంతో అధికారులు విజయవాడ ప్రకాశం బ్యారేజీవద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజీకి ప్రస్తుతం 3.91లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగు తోంది. మంగళవారం సాయంత్రం లేదా బుధవారం నాటికి ఇన్‌ఫ్లో 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీ 69 గేట్లు ఎత్తి పూర్తి స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పైనుండి చేరుతోన్న వరద నీటి కారణంగా ప్రకాశం బ్యారేజ్‌వద్ద కృష్ణమ్మ పరుగులు తీస్తోంది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3.25 లక్షల >>2

# 'ఉచిత బస్సు'కు భారీ స్పందన

**● ఒక్కరోజే 18 లక్షల మంది ఉచిత ప్రయాణాలు ● మహిళలకు రూ. 7 కోట్లు పైగా ఆదా**

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణ పథకం స్త్రీశక్తికి అద్భుతమైన స్పందన కనిపిస్తోంది. రోజు రోజుకీ మహిళా ప్రయాణికుల సంఖ్య పెరుగుతోంది. నిన్న ఒక్క రోజులోనే 18 లక్షల మందికి పైగా మహిళలు జీరో ఫేర్ టికెట్ తో ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. దీంతో వారికి రూ.7 కోట్లకు పైగా ఆదా అయ్యింది. పథకం ప్రవేశపెట్టిన నాలుగు రోజుల్లో 47 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోగా.. దాదాపు రూ.19కోట్ల మేర వారికి ఆదా అయ్యింది. రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం అమలు తీరుపై ఆర్టీసీ ఉన్నతాధికారులతో సచివాలయంలో సిఎం సమీక్షించారు. ఘాట్ రూట్‌లలోని ఆర్టీసీ సర్వీసుల్లో స్త్రీ శక్తి పథకం అమలుకు సిఎం అంగీకారాన్ని తెలిపారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆర్టీసీ ఉచితబస్సు ప్రయాణ పథకం కింద ప్రయాణించే మహిళల గుర్తింపు ధృవీకరణ కోసం ఆధార్ జిరాక్సుతో పాటు మొబైల్ డిజిటల్ లాకర్లోని సాఫ్ట్ కాపీని కూడా అనుమతించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మరోవైపు రోజువారీ ప్రయాణంలో తమకు ఎంతమేర ఆదా అవుతుందన్న అంశాలను మహిళలు తమతో సంతోషంగా పంచుకుంటున్నట్టు అధికారులు సిఎంకు తెలిపారు. స్త్రీశక్తి పథకం వర్తించే సర్వీసులను మహిళలు సులభంగా గుర్తించేలా బస్సులోపలా బయటా బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీశక్తి పథకం ప్రభుత్వానికి భారం కాదు, బాధ్యతన్నారు. ప్రజలు ఆనందించే ప్రతీ పథకాన్ని అవహేళన చేయటమే వైఎస్సార్సీ పనిగా పెట్టుకుందన్నారు. దిగ్విజయంగా అమలవుతున్న స్త్రీ శక్తి పథకాన్ని చూసి కడుపుమంటతో వైఎస్సార్సీ ఓర్వలేకపోతోందన్నారు. ఆధార్, పాన్, ఓటర్ కార్డుల లాంటివి జిరాక్సులు, సాఫ్ట్ కాపీలు కూడా అనుమతిస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం దిగ్విజయంగా



అమలు కావడం వైఎస్సార్సీ వారికి నచ్చడం లేదన్నారు. లక్షలాది మంది అక్క, చెల్లెమ్మలకు ఈ పథకంద్వారా నేరుగా లబ్ధి చేకూరుతుంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాల అమలులో వైఎస్సార్సీ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ, అక్కసుతో ప్రవర్తించడం పట్ల ప్రజలు తీవ్ర ఆక్షేపణ చేస్తున్నారన్నారు.

## డి.సిఎంపై సిబిఐ విచారణకు డిమాండ్

**విజయవాడ,ఆగస్టు 19,ప్రభాతవార్తప్రతినిధి:** హరిహర వీరమల్లు సినిమా, వాణిజ్య కార్యక్రమాలను ప్రమోట్ చేసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేశారని, ఈ వ్యవహారంపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మాజీ ఐఎఎస్, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు విజయ్‌కుమార్ వేసిన పిటీషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. విచారణను వారంరోజులకు వాయిదావేసింది. సిబిఐ, ఎసిబి తరపు న్యాయవాదుల పేర్లను కేసుల విచారణ జాబితాలో (కాజ్‌లిస్ట్‌లో) చేర్చాలని రిజిస్ట్రీనిఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు ఇవ్వాలని పిటీషనర్ తరపు న్యాయవాది బాల చేసిన అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ దశలో ఎలాంటి నోటీసులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. వ్యాజ్యంపై ప్రాథమిక విచారణ అనంతరం తగిన ఉత్తర్వులు ఇస్తామని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.

# గోదావరి-శబరికి వరదపోటు

**● నాలుగు రోజులుగా కుండ పోత ● భద్రాచలం వద్ద 36.2 అడుగులు దాటిన గోదావరి ● చింతూరు వద్ద 33 అడుగులు దాటిన శబరి ● నీటమునిగిన ఎన్‌హెచ్ 326 ఎపి- ఒడిశా మధ్య రాకపోకలు బంద్**

**చింతూరు/కూనవరం ఆగస్టు 19 ప్రభాతవార్త :** గోదావరి-శబరి ఎగువ ప్రాంతాల్లో గత నాలుగు రోజులుగా కుంభ వృష్టి కురుస్తుంది. దాంతో మంగళవారం సాయంత్రానికి భద్రాచలం వద్ద గోదావరి నది నీటి మట్టం 36.2 అడుగులు దాటింది. చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం 33 అడుగులు దాటడంతో ఎపి నుంచి చింతూరు మీదుగా ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి ఎన్‌హెచ్ 326 చింతూరు మండలం నిమ్మలగూడెం-కుయుగూరు గ్రామాల మధ్య నీటమునిగింది. కుయుగూరు వాగుపై ఉన్న వంతెన సైతం మునిగిపోవటంతో ఇరువైపుల వందలాది భారీ వాహనాలు బారులుదీరాయి. శబరి నదికి ఉపనదులు అయిన చంద్రవంక, సోకిలేరు, చీకటివాగు, అన్నవరంవాగు, రామవరంకాలువ, అత్తకోడళ్లవాగు పొంగిప్రవహిస్తున్నాయి. చింతూరు నుంచి విఆర్ పురం మండలాన్ని కలిపే 33కిలోమీటర్ల రహదారి అనేక చోట్ల నీటిమునిగిపోయి రవాణా వ్యవస్థ పూర్తిగా స్థంభించిపోయింది. బంగాళా ఖాతంలో వరుస వాయుగుండాల కారణంగా గోదావరి, శబరి ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. ఎడతెరపి లేని వర్షాల కారణంగా జనజీవనం స్థంభించింది. నాలుగు రోజులుగా ఇండ్ల నుండి ప్రజలు బయటకువచ్చే పరిస్థితికనిపించటం లేదు. వందలాది >>2



అన్నవరం వాగు వంతెన వద్ద వరద ఉధృతి

## తీరం దాటిన వాయుగుండం

**24న బంగాళాఖాతంలో మరో అల్పపీడనం**

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** వాయవ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పాడిన వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఒడిశాలోని గోపాల్‌పూర్‌కి సమీపంలో తీరం దాటినట్లు విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. గడిచిన 6 గంటల్లో 7కి.మీ వేగంతో వాయుగుండం కదిలినట్లు అధికారులు పేర్కొన్నారు. దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో పలుచోట్ల మోస్తరు నుంచి భారీవర్షాలు కురిసేఅవకాశం ఉందన్నారు. గంటకు 35 నుంచి 45 కి.మీ >>2



మంగళవారం ఢిల్లీలో వరదలకు గురయిన ప్రాంతాలను సందర్శించిన సిఎం రేఖాగుప్తా

# సౌర కుటుంబంలో మరో అద్భుతం

## భూమికి సూర్యుడికి మధ్య పెరగనున్న దూరం

### నాలుగు రోజుల పాటు చల్లబడనున్న భూమి

**హైదరాబాద్, ఆగస్టు 19, ప్రభాతవార్త:** సౌర కుటుంబంలో మరో అద్భుతం ఆవిష్కృతం కానుంది. రాబోయే నాలుగు రోజుల పాటు భూమికి సూర్యుడికి మధ్య దూరం ఒక్కసారిగా పెరిగిపోనుంది. దీని కారణంగా భూమిపై వాతావరణం చల్లబడనుందని నాసా, అంతరిక్ష శాస్త్రవేతలు చెబుతునా న్నరు. దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాలలో వాతావరణంలో మార్పులు సంభవించి చల్లగా మారుతుందని వారంటున్నారు. సౌర కుటుంబంలో నాలుగైదు రోజుల పాటు ఏర్పడనున్న ఈ మార్పులను అఫెలియన్‌గా పిలుస్తారు. సాధారణంగా భూమికి, సూర్యుడికి మధ్య దూరం తొమ్మిది కోట్ల కిలో మీటర్ల వరకు వుంటుంది. కానీ అఫెలియన్ సమయంలో ఈ దూరం 15 కోట్ల 20 లక్షల కిలోమీటర్ల దూరం వరకు పెరుగుతుందని శాస్త్రవేత్తలు తెలిపారు. భూమికి, సూర్యుడికి మధ్య దూరం 66 శాతం పెరగడంవల్ల భూమికి సూర్యుడినుంచి వచ్చే వేడి చాలా వరకు తగ్గుతుం దని వారంటున్నారు. ఈ కారణంగా భూమి చల్లబడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇదే సమయంలో అనారోగ్య సమస్యలు వున్నవారికి కొన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం కూడా వుందని వారంటున్నారు. అస్తమా, జలుబు, గొంతునొప్పి, జ్వరం, దగ్గు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడే వారు జాగ్రత్తగా వుండాలని వారంటున్నారు. ఈ క్రమంలో విద్యుత్ వినియోగం కూడా భారీగా తగ్గే వీలుంది.

# భారత్-చైనా సరిహద్దులు ప్రశాంతం

## జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారత్ - చైనా దేశాల మధ్య సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయని, భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ అన్నారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు సానుకూల దిశగా పయనిస్తున్నాయని చెప్పారు. గత ఏడాది అక్టోబర్‌లో సరిహద్దుల్లో సైనిక ప్రతిష్టంభన తొలగినప్పటి నుంచి రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణం నెలకొందని, దీనివల్ల రెండు దేశాలూ ప్రయోజనం పొందాయని దోవల్ పేర్కొన్నారు. సరిహద్దు వివాదంపై చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో మంగళవారం అజిత్ దోవల్ భేటీ అయ్యారు. ఇద్దరూ ప్రత్యేక ప్రతినిధుల స్థాయిలో 24వ విడత చర్చలు జరిపారు. ప్రధాని నరేంద్ర మోదీ చైనా పర్యటనకు కొన్ని రోజుల ముందు ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. చైనాలోని టియాన్జిన్‌లో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సు జరగనుంది. ఆ సదస్సుకు ప్రధాని మోడీ హాజరుకానున్నారని దోవల్ ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో ప్రత్యేక ప్రతి నిధుల స్థాయి చర్చలు చాలా కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. గత తొమ్మిది నెలలుగా భారత్‌చైనా సంబంధాలు మెరుగుపడుతున్నాయని అజిత్ దోవల్ తెలిపారు. 'సరిహద్దులు ప్రశాంతంగా ఉన్నాయి. శాంతి, సామరస్యం నెలకొన్నాయి. మన ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడ్డాయి. గత ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ భేటీ తర్వాత ఈ కొత్త వాతావరణం ఏర్పడింది. అప్పటి నుంచి ఇరు దేశాలు ఎంతో లబ్ధిపొందాయి' అని దోవల్ చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీమాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రెండు దేశాల సంబంధాల్లో ఎదురైన ఆటుపోట్లు ఎవరికీ మంచివి కావని అన్నారు. గత యేడాది మోడీ, జిన్‌పింగ్ భేటీ ద్వైపాక్షిక సంబం ధాల అభివృద్ధికి సరైన దిశానిర్దేశం చేసిందని, సరిహద్దు సమస్య పరిష్కారానికి ఊతమిచ్చిందని తెలిపారు. 'సరిహద్దుల్లో ఇప్పుడు నెలకొన్న స్థిరత్వం మాకు సంతోషాన్ని కలిగిస్తోంది. ప్రధాని మోదీ మా ఆహ్వానం మేరకు ఎస్‌సిఒసదస్సు కోసం చైనాకు రానుండటాన్ని మేం ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తున్నాం' అని పేర్కొన్నారు.కాగా 2020 ఏప్రిల్ -మే నెలల్లో లధక్‌లోని వాస్తవాధీన రేఖ వద్ద మొదలైన సైనిక ప్రతిష్టంభన, ఆ తర్వాత గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణల కారణంగా ఇరు దేశాల సంబంధాలు ఆరు దశాబ్దాల కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. 2024 అక్టోబర్ 21న ప్రతిష్టంభనకు తెరపడటంతో ఆ తర్వాత రెండు రోజులకే మోదీజిన్‌పింగ్ కజాన్‌లో సమావేశమై సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలని నిర్ణయించారు.

# పేదలకు అందాలి

>> అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గివ్ బ్యాక్ అనేది మన సమాజ నినాదం కావాలని దిశానిర్దేశం చేశారు. సమాజం వల్ల పైకి వచ్చిన వారు తిరిగి సమాజానికి ఎంతో కొంత తిరిగి చేయాలని కోరారు. ఉగాది రోజు పి4 కార్యక్రమం గురించి మొదటిసారిగా చెప్పానని.. నేడు ప్రారంభించానని గుర్తుచేశారు. 13,40,600 బంగారు కుటుంబాలను ఇప్పుడు మార్గదర్శులు దత్తతు తీసుకొంటున్నారని తెలిపారు. పి4లో 15 లక్షలు కుటుంబాలను టార్గెట్‌గా పెట్టుకున్నామని... ఇది మానవతా దృక్పథంతో చేసే స్వచ్ఛంద కార్యక్రమమని ఉద్ఘాటించారు. పి4లో చేరాలని ఎవరినీ ఎలాంటి బలవంతం చేయడం లేదని... మీరు ఈ కార్యక్రమంలో పాల్గొంటే మీకు గొప్ప సంతృప్తి కలుగుతుందన్నారు. 250 కుటుంబాలను తానే దత్తతు తీసుకొని వారిని స్వయంగా మానిటర్ చేస్తున్నానని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో మూడో స్థానానికి రానుంది.

ఐర్లాండ్ నుంచి వచ్చిన కార్తికేయను అంబేద్కర్ విదేశీ విద్యా దీవెన నుంచి చదివిస్తే ఇప్పుడు గుర్తుపెట్టుకుని వచ్చి భాగస్వామి అవుతామంటున్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రెండు శాతం వరకూ తీసుకువచ్చారు. దేశంలో సంపద సృష్టించడం చాలా కష్టంగా ఉండేది. ఆర్థిక సంస్కరణల వల్ల సంపద సృష్టించడం సులభమైంది. మంచి రోడ్లు, విమానాశ్రయాలు, టెలికమ్యూనికేషన్‌లు బాగా పనిచేస్తున్నాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. త్వరలోనే అమెరికా, చైనా తర్వాత భారత్ త్వరలోనే మూడో స్థానానికి చేరుతుంది. రూ. 33వేలకోట్లు పెన్షన్‌ల రూపంలో పేదలకు కూటమి ప్రభుత్వం ఇస్తుంది. పేదల సేవ పేరుతో ఇంటికే వచ్చి అధికారులు వీటిని అందిస్తున్నారు. ఆగస్టు 1వ తేదీన పెన్షన్‌లు, ఆగస్టు 4వ తేదీన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద పిల్లలకు ఫీజులు ఇచ్చాం ఏడుమంది పిల్లలు ఉన్నా వారికి తల్లికి వందనం ఇచ్చాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేశాం.. వారికి ఆర్థిక స్వాతంత్ర్యం ఇచ్చామన్నారు. ఆడపిల్లలు స్కూలుకు, వ్యాపారాలకోసం వెళ్లడం, దేవాలయాలకు వెళ్లడం, తదితర కార్యక్రమాలకు ఫ్రీ బస్సు ఉపయోగపడుతుంది. నేను ఇచ్చే పథకాలు వినియోగించగలిగితే మీ ఆదాయమే ఎక్కువగా వచ్చే పరిస్థితి ఉంటుంది ఐటీ రంగంలో భార్యభర్తలు ఉంటే వారిలో 80 శాతం మందికి భార్యలకే ఎక్కువ జీతం ఉంటుందని తేలింది. ఏపీలో జనాభా తగ్గిపోతుంది. గతంలో జనాభా పెరుగుతుందని 1995 తర్వాత చెప్పాం.. ఇప్పుడు రివర్స్ ప్రమోట్ చేస్తున్నాం. ఖర్చులు పెరగడంతో చాలామంది పిల్లలను కనడం కూడా మానేస్తున్నారు. యూరప్ , చైనా, జపాన్లు మన మీద ఆధారపడుతున్నారు... వారికి మిషన్లు ఉన్నాయి. వాటి ఆపరేషన్‌కు మనుషులు మనవద్ద నుంచి వెళ్తున్నారు. అందుకే పాపులేషన్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ పెట్టామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# రెండు, మూడు గంటలే

>> ఉన్న రోడ్ల అభివృద్ధి, వరసల పెంపుతో ఆ ఫలితాలు ఇప్పటికే చూస్తున్నాం. వాటికి కొనసాగింపుగా ఇప్పుడు మరో మెగా ప్రాజెక్టు రానుంది. అదే అమరావతిహైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే. కేంద్ర ప్రభుత్వం కూడా దీని నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మరి, ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్‌కు అయ్యే ఖర్చెం? ఇది అందుబాటులోకి వస్తే ఇరురాష్ట్రాలకు కలిగే లాభాలేంటి? అనే అంశాలు తెలుసుకుందాం. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా ఫోర్త్ సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం, ఏపీ సర్కారు తెలిపినట్లు సమాచారం. అమరావతిఫోర్త్‌సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే వస్తే విజయవాడహైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్‌లా తయారు అవుతుంది. దీనిపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల చర్చల్లో ఎక్స్‌ప్రెస్ హైవే ఎలైన్‌మెంట్‌పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలైన్‌మెంట్ ఇచ్చిన తర్వాత కూడా ఏవైనా మార్పులుంటే వాటినీ పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది. ఇప్పటికే రెండు రాష్ట్రాల సిఎంలు ఈ రహదారిపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ విజయవాడ వరకు ఉన్న పాతరహదారితో పోల్చితే కొత్తగా రాబోతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో సుమారు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. పోర్టుల ద్వారానే విదేశాలకు సరకు రవాణా జరుగుతుంది. ఐతే, తెలంగాణకు సముద్రతీరం లేకపోవడంతో పోర్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు. దీంతో సముద్రమార్గంద్వారా ఎగుమతులు, దిగుమతులు చేయడానికి ఏపీపై ఎక్కువ ఆధారపడుతోంది. అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు తగ్గనున్నాయి. ఇందుకోసం తెలంగాణప్రభుత్వం రాజధాని నగర శివారులో డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది. ఇందుకోసం అమరావతిహైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను మచిలీపట్నం పోర్టు వరకు పొడగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్లు సమాచారం.

# క్యాష్ చేసిన 'సుప్రీం'

>> క్యాష్ చేసింది. సిబిఐ తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. 'నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ...హత్య తీరు చూస్తే నిందితులకు 2,5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్షాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది.

ముందు గుండెపోటు అని..తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి'అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు. ఎపి ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ 'నిందితుడు శివశంకర్‌రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలు కెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి'అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణ శిక్ష విధించే అవకాశం కూడ ఉందని సిబిఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

# అధికారంలోకి రాగానే సిఇసిపై చర్యలు

>> ప్రసంగాన్ని కొనసాగించారు. మరోవైపు 'ఎన్నికల కమిషనర్లు బిజెపి సభ్యత్వం తీసుకున్నారని, ఆ పార్టీ కోసం పనిచేస్తున్నారు' అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఆరోపించారు. అంతకుముందు, ఔరంగాబాద్ జిల్లాలో ఓట్లు కోల్పోయామని చెప్పిన పౌరులతో రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. 'గత 4 5 ఎన్నికల్లో ఓటు వేసిన వారి ఓట్లను కూడా చోరీ చేశారు. ఇదేమని ఎన్నికల సిబ్బందిని ప్రశ్నిస్తే, పైనుంచి ఆదేశాలు వచ్చాయని చెబుతున్నారు. మేము పేదల హక్కుల కోసం పోరాడుతున్నాం. కచ్చితంగా ఓట్ల చోరీకి అడ్డుకట్ట వేస్తాం' అని రాహుల్ పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారంపై బీహార్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కూడా స్పందించారు. ఓట్లు కోల్పోయామని చెబుతున్న వ్యక్తులు, తమ వివరాలు అందజేయాలని, అప్పుడు వారి సమస్యను పరిష్కరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**నిరాధార ఆరోపణలు**

అంతకుముందు, ఎస్ఐఆర్ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఖండించారు. ఇసికి అధికార, విపక్ష పార్టీలు అనే భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తుందని స్పష్టం చేశారు. ఓటు చోరీ పేరుతో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇసి లాంటి రాజ్యాంగ సంస్థలను అవమానించడం సరికాదన్నారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలు చేస్తున్న రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని కోరారు. లేనిపక్షంలో వాటిని నిరాధారమైన ఆరోపణలుగా పరిగణిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**16 రోజులపాటు కొనసాగనున్న యాత్ర**

ఆగస్టు 17న ససారంలో ప్రారంభమైన 'ఓట్ అధికార్ యాత్ర' సెప్టెంబరు 1న పాట్నాలో ముగుస్తుంది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి బిహార్‌లో ఇదే అతి పెద్ద యాత్ర. ఈ ఓట్ అధికార్ యాత్ర 24 జిల్లాలు, 60 అసెంబ్లీ స్థానాలను కవర్ చేస్తుంది. ఓటర్ల హక్కులను పరిరక్షించడం, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత గురించి అవగాహన కల్పించడం ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా ఉంది. అందుకే ఈ యాత్రలో రాహుల్‌తో పాటు ఇండియా కూటమిలో భాగస్వాములైన ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్, ఇతర పార్టీల నాయకులు పాల్గొంటారు.

# తీరం దాటిన వాయుగుండం

>> వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. మన్యం, అల్లూరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. బుధవారం అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు తెలియజేశారు. వాయుగుండం తీరం దాటే సమ యంలో సముద్రం అలజడి దృష్ట్యా గురువారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని విశాఖ తుపాను హెచ్చరికల కేంద్రం అధికారులు సూచించారు. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం, కాకినాడ, గంగవరం, విశాఖపట్నం, కళింగపట్నం పోర్టుల్లో 3వ నంబరు ప్రమాద హెచ్చరిక కొనసాగు తోంది. ఈ నెల 24 ఆదివారం వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని ఐఎండీ పేర్కొంది. ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 3.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో కొనసాగుతోంది. ప్రకాశం బ్యారేజీకి 6 లక్షల క్యూసెక్కులపైగా వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతోంది. శ్రీశైలం నుంచి ఐదున్నర లక్షల క్యూసెక్కులకు పైగా దిగువకు విడుదలయ్యే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. పులిచింతల నుంచి ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో మెదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. వరద పెరుగుతున్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వాగులు, కాలు వలు దాటేందుకు ప్రజలు యత్నించవద్దని చెబుతున్నారు.

**పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద వరద ప్రవాహం:**

గోదావరిలో వరద ఉధృతి పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సాయంత్రానికి అడుగు మేర నీటిమట్టం పెరగడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం పెరగడంతో పోలీసులు రాకపోకలను నిషేధించారు. వర్షాలకు తోడు మధ్యలో కుంట వద్ద శబరి వచ్చి కలవడంతో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగే అవకాశం ఉందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద సోమవారం రాత్రికి నీటిమట్టం 31.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 6.89 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

**పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద వరద ప్రవాహం:**

గోదావరిలో వరద ఉధృతి పెరుగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం సాయంత్రానికి అడుగు మేర నీటిమట్టం పెరగడంతో ఆలయం పూర్తిగా నీట మునిగింది. పోశమ్మగండి నుంచి డి.రావిలంక వరకు రహదారి జలదిగ్బంధంలో చిక్కుకుంది. సీతపల్లి వాగుకు వరద ప్రవాహం పెరగడంతో పోలీసులు రాకపోకలను నిషేధించారు. వర్షాలకు తోడు మధ్యలో కుంట వద్ద శబరి వచ్చి కలవడంతో గోదావరికి మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి వరద పెరిగే అవకాశం ఉందని జలవనరులశాఖ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే వద్ద సోమవారం రాత్రికి నీటిమట్టం 31.15 మీటర్లకు చేరింది. 48 గేట్ల ద్వారా 6.89 లక్షల క్యూసెక్కులు దిగువకు వెళుతున్నాయి. ధవళేశ్వరం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## వారం - వర్జ్యం

20-08-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి మ.2.01
పునర్వసు రా.12.29
వర్జ్యం : ఉ.8.23-9.57
దు.ఉ.11.46-12.36
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మొండి బాకీలు వసూలవుతాయి.

**వృషభం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు. బంధువుల నుండి వస్తులాభం.

**మిథునం:** నూతన వ్యక్తులు పరిచయమై చేయూత నందిస్తారు. ఆకస్మిక ధనలాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వివాహ యత్నాలుఫలిస్తాయి.

**సింహం:** ఉద్యోగంలో అనుకోని చిక్కులు ఎదురవుతాయి. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**కన్య :** రాజకీయ, కళారంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. వాహన యోగం.

**తుల :** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. సోదరుల కలయిక.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు. ఋణబాధల నుండి విముక్తిని పొందుతారు.

**ధనుస్సు:** దూరప్రాంతాలనుండి అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు. పెట్టుబడులకు అనుకూలం.

**మకరం:** భాగస్వామ్యవ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుంటుంది.

**కుంభం:** ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. ప్రయాణాలు.

**మీనం:** కొన్ని కీలక వ్యవహారాలలో సన్నిహితుల సహాయం అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



చింతూరు-విఆర్ పురం మధ్య నీటమునిగిన రహదారి

# గోదావరి-శబరికి వరదపోటు

>> గ్రామాలకు రహదారులు నీటమునగటంతో బాహ్య ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాలో భారీ వర్షాలతో గోదావరి-శబరి నదులు ఉప్పొంగుతు న్నాయి. భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 36.2 అడుగులకు చేరింది. మహారాష్ట్రలో భారీవర్షాలతో గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఇప్పటికే మహారాష్ట్ర లోని బాబ్లి, జయక్వాడి ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు చేరింది. అక్కడి నుండి తెలంగాణాలోని శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి, కాళేశ్వరం ప్రాజెక్టుల్లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. గోదావరి నది నీటి మట్టం భద్రాచలంవద్ద 36.2 అడుగులు దాటగా, కూనవరం వద్ద గోదావరి నది నీటి మట్టం 37 అడుగులు దాటింది. గోదావరి, శబరి నదులకు వరద ముప్పు పొంచి ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కూనవరం మండలం టేకులబోరు-కొనరాజుపేట కావేజ్ మునిగిపోయింది. అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. చింతూరు నుంచి చూటూరు, ముకునూరు, ఎజికొడేరు, ఉలమూరు, మల్లెతోట గ్రామాలతో పాటు వి.ఆర్.పురం మండలంలోని అనేక గ్రామాలకు రహదారి సౌకర్యం లేదు. ఈ రెండు మండలాలను కలిపే రహదారి నీట మునిగితె వారంరోజుల క్రితం వి.ఆర్.పురం మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలోఉన్న అన్నవరం వాగుపై ఉన్న తాత్కలిక వంతెన కూలిపోయింది. ఇప్పటికే వేలాది ఎకరాల్లో వేసిన పంటలు నీటమునిగాయి. ప్రస్తుతం ఉన్న వరద తగ్గు ముఖం పడుతుందా? లేదా వాయిగుండాలు, వరుస తుఫానులతో 2022 పునఃరావృతం అవుతుందా? అనే ఆందోళనతో ముంపు మండలాల ప్రజలు బిక్కు బిక్కు మంటున్నారు.

# ప్రకాశం బ్యారేజ్‌కి భారీగా వరద

>> క్యూసెక్కులుగా ఉంది. ఇది 5 లక్షల క్యూసెక్కులు వరకు చేరవచ్చని అధికారులు భావిస్తున్నారు కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చే అవకాశం ఉండడంతో.. ప్రభావిత జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణానది పరీవాహక ప్రాంత ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వాగులు.. కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దు " అని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో ప్రజలను హెచ్చరించారు. వాయుగుండం ప్రభావంతో గడచిన 24 గంటల్లో.. పాడేరులో 16 సెంమీ వర్షపాతం నమోదైంది. రాష్ట్రమంతటా ఇవాళ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు, అలాగే కోస్తా జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తీరం వెంబడి ఈదురు గాలులు కొనసాగుతాయని పేర్కొంది. వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండం మంగళవారం మధ్యాహ్నానికి దక్షిణ ఒడిశా వద్ద తీరం దాటనుంది. ఈ క్రమంలో.. గడిచిన 24 గంటల్లో ఎపిలో కుండపోత వానలు కురిశాయి. నిన్న రాత్రి నుంచి వానలు తగ్గుముఖం పట్టినప్పటికీ.. ఈరోజు అక్కడక్కడ భారీ వానలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది.

# జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి

>> తర్వాత అదే యేడాది డిసెంబరు 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సిజెగా పనిచేశారు. 2007-11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగాను సేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆ పదవికి రాజీ నామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సిపి రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలుచేసింది. ఇందులో భాగంగాకాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్‌చేసి మద్దతుఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా కూడా రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని విపక్షాలకు విజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృష్ణన్, జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి మధ్య పోటీ అనివార్యమైంది.

# వరద ముంపులో ముంబయి

## భారీ వర్షాలకు 8 మంది మృతి

### 14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసం



మంగళవారం ముంబయిలో కురిసిన భారీ వర్షానికి చెరువుల్లా మారిన రోడ్లు

**ముంబై, ఆగస్టు 19:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో మంగళవారం కూడా భారీ వర్షం కొనసాగుతోంది. కుండపోత వర్షానికి నగరం మొత్తం స్తంభించిపోయింది. రోడ్లన్నీ నదులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా ఎనిమిది మంది మృత్యువాత పడగా, 14 లక్షల ఎకరాల్లోని పంటలు ధ్వంసమయ్యాయి. 350 మిల్లీమీటర్ల వర్షం నమోదు కాగా, ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలు రంగంలో 350 మందిని కాపాడి సురక్షితంగా ప్రాంతాలకు తరించాయి. వర్షం కారణంగా పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా సెలవు ఇచ్చారు. కొనసాగుతున్న భారీ వర్షం నేపథ్యంలో ప్రైవేటు సంస్థలు కూడా తమ ఉద్యోగులకు ఇంటి నుంచి పనిచేసే అవకాశం కల్పించాలని సూచించారు. ఆర్థిక రాజధానిలో నిరంతరాయంగా కొనసాగుతున్న కుండపోత వర్షంతో జనజీవనం స్తంభించిపోయింది. విమాన రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్ డేటా ప్రకారం.. దాదాపు 250 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబై ఎయిర్‌పోర్ట్‌నుంచి బయల్దేరే దాదాపు 155 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ముంబైకి వచ్చే విమానాలు కూడా ఆలస్యం అవుతున్నాయి. దీంతో పలు ఎయిర్‌లైన్స్ తమ ప్రయాణికులకు ట్రావెల్ అడ్వైజరీలు జారీ చేశాయి. మరోవైపు రైల్వే ట్రాక్‌లపై పెద్ద ఎత్తున నీరు చేరటంతో సెంట్రల్ రైల్వే మార్గంలో పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇదిలా ఉండగా.. ముంబై నగరం, శివారు ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖహెచ్చరించింది. ఈ మేరకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.

# సిఎం కార్యక్రమాల సమన్వయకర్తగా మంతెన సత్యనారాయణ రాజు

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్తగా నియమితులయ్యారు. ఆయనకు సహాయ మంత్రి హోదా కల్పించారు. తదుపరి చర్యలు తీసుకోవాలని జీఏడీ, ప్రోటోకాల్ డైరెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టిడిపిలో క్రియాశీలకంగా పని చేసిన సత్యనారాయణ రాజు 2017-2023 మధ్య కాలంలో ఎమ్మెల్సీగా పని చేశారు. పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు. 2007-2013 మధ్య కాలంలో తెలుగు యువత కార్యదర్శిగా, ఆ తర్వాత 2013లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా వ్యవహరించి పార్టీ అధినేత చంద్రబాబు అప్పజెప్పిన పనులను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సమయంలో చంద్రబాబు నిర్వహించిన 'మీ కోసం' పాదయాత్రలో రాజు వాలంటీర్ల సమన్వయకర్తగా పని చేశారు. శాసనమండలిలో ప్రజా సమస్యలను, పార్టీ గళాన్ని గట్టిగా వినిపించారు. గత వైఎస్సార్సీ హయాంలో శాసనమండలిలో నారా లోకేశ్ నేతృత్వంలో మూడు రాజధానుల బిల్లు పాస్ కాకుండా అడ్డుకోవడంలో సత్యనారాయణ రాజు తన వంతు పాత్ర పోషించారు. అంతే కాకుండా శాసన మండలిలో నారా లోకేశ్ మీదకు నాటి అధికార పార్టీ నేతలు దూసుకొచ్చిన సమయంలో ఆయనపై దాడి జరగకుండా ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర యాదవ్‌తో కలిసి అడ్డుకున్నారు. ఇక 2022 నుంచి పార్టీ కార్యక్రమాల సమన్వయకర్తగా వ్యవహరిస్తూ వచ్చారు.

## విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక దాడులు

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు ఆకస్మిక దాడులను నిర్వహించారు. లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ జాయింట్ ఆపరేషన్‌తో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. నగరంలోని గుర్తింపు పొందిన హోటల్స్, రెస్టారెంట్లు, బేకరీల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో కాలం చెల్లిన ఆహార పదార్థాలను అధికారులు గుర్తించారు. నిల్వ ఉంచిన మటన్. ఇతర మాంసాలను అధికారులు గుర్తించారు. ఆహార భద్రతా నియమాలను ఉల్లఘించి. నిర్దేశిత వ్యవధిని దాటినప్పటికి నిల్వ ఉంచిన ఆహార పద్దార్థాలను శాంపిల్స్‌ను వారు సేకరించారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హోటల్స్ గుర్తించారు. వాటికి నోటీసులు జారీ చేసారు. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉంది.

## గుంతల్లోకి నీరు వస్తే అమరావతి మునిగిపోయినట్లేనా?

### : వైసిపి నాయకులపై మంత్రి నారాయణ ఆగ్రహం



అమరావతిలో కొండవీటి వాగు ప్రాంతాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి మునిగిపోయిందంటూ పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తోన్న వైసీపీ నాయకులపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు...అమరావతిలో కొండవీటి వాగు నీటి ప్రవాహానికి ఆటంకం కలగడంతో వరద నీరు నిలిచిపోయిన ప్రాంతాలను మంత్రి నారాయణ పరిశీలించారు...అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీ పార్ధసారధి తో కలిసి ఆయా ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. విజయవాడ పశ్చిమ బైపాస్ పై ఈ 11 రోడ్డు వద్ద కొండవీటి వాగుపై నేషనల్ హైవేస్ అధికారులు ఓ వంతెన నిర్మించారు...ఈ వంతెన నిర్మాణ సమయంలో అక్కడ మట్టిని అలాగే వదిలేయడంతో అక్కడే కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది...దీంతో వంతెన దిగువ నుంచి నీరు వెళ్లే మార్గం లేక నీరుకొండ పరిసర ప్రాంతాల్లో పొలాల్లో వరద నీరు నిలిచిపోయింది....వాస్తవపరిస్థితిని పరిశీలించేందుకు వెళ్లిన మంత్రి నారాయణ అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు...ప్రొక్లెయిన్ లు ఏర్పాటు చేసి మట్టి తొలగించడం తో పాటు జాతీయ రహదారి పై కూడా స్వల్పంగా గండి కొట్టి నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు...ఆ తర్వాత అక్కడి కొచ్చిన మీడియాతో మంత్రి నారాయణ మాట్లడుతూ వైసీపీపై తీవ్రంగా మండిపడ్డారు. అమరావతిపై ఇకనైనా మీ ఏడుపులు ఆపాలంటూ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. లేదంటే ఈసారి ఆ 11 సీట్లు కూడా ప్రజలు మీకివ్వరన్నారు...ఎక్కడైనా నిర్మాణాలు జరిగేటప్పుడు వర్షం వస్తే గుంతల్లోకి నీళ్లు రావా...?గుంతల్లోకి నీరు వస్తే ఐకానిక్ భవనాలు మునిగిపోయినట్లేనా?అని వైసీపీ నాయకులను ప్రశ్నించారు..అమరావతిపై దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరని అన్నారు... పశ్చిమ బైపాస్ పై బ్రిడ్జి నిర్మించిన దగ్గర మట్టి అడ్డుగా ఉండటంతో నీరు నిలిచిపోయిందన్న మంత్రి...అది కూడా కేవలం రెండు గ్రామాల పరిధిలో మాత్రమే పొలాల్లో నీరు నిలిచిందన్నారు. మిగతా గ్రామాల్లో వర్షం పడిన కొన్ని గంటల్లోనే నీరు బయటికి వెళ్లిపోయిందన్నారు...ప్రస్తుతం కొండవీటి వాగు ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టిని వేగంగా తొలగించే పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు మంత్రి..ఎవరెన్ని అనుకున్నా అమరావతి పనులు జరిగిపోతూనే ఉంటాయన్నారు.. వచ్చే మార్చి నాటికి అధికారులు, ఉద్యోగుల క్వార్టర్లు కూడా సిద్ధం చేస్తున్నామన్నారు... రాజధాని మునిగిపోయిందని ప్రచారం చేస్తున్న వారు వచ్చి చూడాలి.

# తిరుమల సమాచారం

## బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత !

### - అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ రద్దు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామికి రానున్న సెప్టెంబర్ 24నుండిమొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో సామాన్యభక్తుల దర్శనాలకే అధిక ప్రాధాన్యతనిచ్చేలా టిటిడి ప్రణాళికలు సిద్దం చేస్తోంది. దేవుని బ్రహ్మోత్సవాలు జరిగే తొమ్మిదిరోజులు విఐపి బ్రేక్ దర్శనాలు, వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలుతోబాటు 300 రూపాయలు ఆన్‌లైన్ దర్శనాలు, ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. తొమ్మిదిరోజులు 14 వాహనాలపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగే మలయప్పస్వామి వాహనసేవలను ఉదయం 8గంటలకు ప్రారంభించి 10గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగిస్తారు. రాత్రి వాహనసేవలు 7గంటలకుమొదలవుతాయి. భక్తుల మధ్య భగవంతుని వాహనసేవలు జరగనున్నందున పెద్దసంఖ్యలో భక్తులు విచ్చేసే అవకాశం ఉంది. బ్రహ్మోత్సవాల్లో పూర్తిగా సర్వదర్శనం మాత్రమే అమలుచేస్తారు. భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూలు నిల్వ ఉంచుతారు. భద్రత పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వాహనాల పార్కింగ్‌కు అసౌకర్యం కలగకుండా పోలీసులతో టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో వ్యవహరించనుంది. తిరుమలలో పూర్తిగా శ్రీవారి ఆలయం, తిరుమలలోని పలు ముఖ్యకూడళ్లను సర్వాంగసుందరంగా అలంకరించే పనులు మొదలయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో సెప్టెంబర్ 24వతేదీ రాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహనం, సెప్టెంబర్ 28 గరుడసేవ, 31న స్వర్ణరథం, 1వతేదీ రథోత్సవం, 2న చక్రస్నానం ముఖ్యమైన ప్రధాన ఘట్టాలు. బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో మాఢవీధుల్లో ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటుచేసి ,భక్తులకు అసౌకర్యం కలగకుండా చూస్తారు.

## టిటిడిలో విఅండ్ఇ దర్యాప్తు అంతా గప్‌చుప్!

### - ధార్మికసంస్థలో విచ్చలవిడి అనుమతులపై నో యాక్షన్



**ప్రభాత వార్త ప్రతినిధి- తిరుపతి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో గత ఐదేళ్ళలో వైసిపి ప్రభుత్వంలో జరిగిన అక్రమాలపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించిన విషయం విదితమే. ఈ విచారణ ఎంతవరకు సాగిందనేది అంతా గప్‌చుప్‌గా మారింది. ఆరునెలల క్రిందట రెండు దఫాలుగా టిటిడిలో పలు విభాగాలపై సోదాలు చేసిన విజిలెన్స్ అధికారులకు కీలక అంశాలు వెలుగు చూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు, నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి ,సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. అప్పటికే శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు, బ్రేక్ దర్శనాలు, పలు రకాల ఇంజనీరింగ్ పనులు, కీలక టెండర్లు, ప్రముఖుల సిఫార్సు లేఖలపై తిరుమలేశుని విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకేటాయింపు వంటి అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వ విజిలెన్స్ అధికారులు కొన్ని కీలక రికార్డులు, ఆధారాలను కూడా సేకరించారనేది కీలక సమాచారం. ఇదే అంశంపై తిరుపతికి చెందిన బిజెపి నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ ఎస్పీ కరీముల్లాషరీఫ్‌ను కలసి ఆధారాలతో ఫిర్యాదు కూడా చేయడం అప్పట్లో సంచలనం కలిగించింది. చేశారు. ఇప్పుడు ఈ అంశం పూర్తిగా పక్కదారిపట్టిందనేది టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. నవీన్ అందించిన సమాచారంతో టిటిడిలో ఇంజనీరింగ్ పనులకు టెండర్ల ఆమోదం, నిధులు విడుదల, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో నివేదిక సమర్పించడం విజిలెన్స్‌కు మరింత మార్గం సుగమమైందని అప్పట్లో హాట్‌టాఫిక్‌గా మారింది. అప్పుడే తిరుమలలోని అదనపు ఇఒ కార్యాలయంలో విధులు నిర్వహించిన ఇద్దరు కీలక అధికారులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించి ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలతో దర్శనాల అక్రమాలపై కీలక అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని చర్చ జరిగింది. 14 అంశాలకు సంబంధించి టిటిడిలో అవినీతి అక్రమాలు జరిగాయనే ఆరోపణలపై కూపీ లాగింది. విజిలెన్స్ అధికారులు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటు బ్యాంకులకు మళ్ళింపు,లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్ళలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను సేకరించారనేది అప్పట్లో వినిపించిన వార్తలు. మరీ ఈ దర్యాప్తు నివేదికలు ప్రభుత్వానికి చేరితే ఇంతకాలం ఎందుకు గప్‌చుప్‌గా ఉన్నారనేది టిటిడిలో ఇప్పుడు పెద్ద చర్చమొదలైంది.


## పాడనా తెలుగు పాట - కరోకే గాయనీ గాయకులకు ఆహ్వానం

### - డా.గజల్ శ్రీనివాస్

**విజయవాడ, ఆగస్టు 19, ప్రభాతవార్త ప్రతినిధి** :తెలుగు చలన చిత్ర అపూర్వ గీతాలను వెలికితీయడం, వాటిని యువతకు చేరవేయడం లక్షనంగా, ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో, రానున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం "పాడనా తెలుగు పాట" నిర్వహిస్తున్నారు. ఆ పరిషత్ పరిషత్తు అధ్యక్షులు డా. గజల్ శ్రీనివాస్ ఈ విషయాన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో డా. ఘంటసాల– ఎస్.పి.బాలు వేదికపై – తెలుగు పాటకు నీరాజనంగా ప్రతిభావంతులైన కరోకే గాయనీ గాయకులకు గానం చేసే అవకాశాన్ని అందిస్తోందనీ మంచి సాహిత్యం కలిగిన రెండు తెలుగు చలన చిత్ర గీతాలను కరోకే ద్వారా ఫోన్‌లో ఆడియో రూపంలో రికార్డు చేసి ఇమెయిల్ ద్వారా పంపాలి. మీ ఎంట్రీలు 10 సెప్టెంబర్ 2025 లోపున మాకు ఈమెయిల్ ద్వారా చేరాలి. అర్హత పొందిన గాయకులను ఎంపిక చేసి, ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై గానం చేసేందుకు అధికారిక ఆహ్వానం పంపబడుతుంది. పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రం, తెలుగు మహాసభల పతకము అందజేయబడతాయి. మీ ఎంట్రీలు అమ్మపండు ఈ మెయిల్ కు పూర్తి వివరాలతో పాటు, మీ ఫోటో, రెండు కరోకే పాటల ఆడియోలు పంపాలి. తెలుగు చలన చిత్ర అపూర్వ గీతాల సౌందర్యాన్ని ఆవిష్కరించడానికి, ప్రతిభావంతులైన గాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్ర సారస్వత పరిషత్తు విజ్ఞప్తి చేస్తోందని పరిషత్తు కార్యదర్శి రెడ్డప్ప ధవేజి, మహాసభల సమన్వయకర్త పి.రామచంద్ర రాజు తెలిపారు.

## తిరుమలలో పెళ్లికి ఆన్‌లైన్‌లోనే బుకింగ్!

### - కల్యాణవేదికలో సకల సౌకర్యాలతో ఉచిత వివాహాలు



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమలకొండపై ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఆయన చెంత పేద,మధ్యతరగతి వర్గాల యువతీయువకులు ఉచితంగా కల్యాణాలు చేసుకునేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కల్యాణవేదిక ఉంది. పాపవినాశనమ్ మార్గంలో అత్యాధునిక సౌకర్యాలతో కల్యాణవేదికను నిర్మించి అందులో అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది. ఇందుకు తెలుగురాష్ట్రాలనుండేగాక దేశం నలుమూలల నుండి కూడా యువతీయువకుల కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే వారివారికి ఇష్టమైన తేదీల్లో బుక్‌చేసుకునేలా అవకాశం ఉంది. తిరుమలలో టిటిడి నిర్వహిస్తున్న ఉచిత వివాహాలకు నూతన వధూవరుల నుండి విశేష స్పందన లభిస్తోంది. 2016 ఏప్రిల్ 25నుండి 2025 తాజా సమాచారం మేరకు 35వేలకుపైగా జంటలకు వివాహాలు అయ్యాయి. ఇందులో పురోహితుడు, మంగళవాయిద్యంతోబాటు పెళ్ళిసమయంలో పసుపు, కుంకుమ, కంకణంను టిటిడి ఉచితంగా అందిస్తుంది. వివాహానికి అవసరమైన సామాగ్రిని వధూవరులే తీసుకురావాల్సి ఉంటుంది. వివాహానికి వధూవరుల తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరుకావాల్సి ఉంటుంది. పెళ్ళికి రాలేని సందర్భంలో అందుకు సంబంధించి ఆధార పత్రాలను సమర్పించాలి. వివాహానంతరం పెళ్ళికుమారుడు, పెళ్లికుమార్తెబాటు ఇరువురు తల్లిదండ్రులను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల ద్వారా ఆరుమందికి సుపథం క్యూలైన్ ద్వారా ఉచితంగా శ్రీవారి దర్శనం కల్పిస్తారు. దర్శనానంతరం ఆరుమందికి 6ఉచిత లడ్డూలు కౌంటర్లలో అందుకోవచ్చు. తిరుమలలోని కల్యాణవేదికలో పెళ్లిచేసుకోవాలనే యువతీయువకులు ఉచిత వివాహాలు చేసుకునేందుకు ఆన్‌లైన్‌లోనే కల్యాణవేదిక స్లాట్స్ బుక్‌చేసుకునే సదుపాయం ఉంది. 2016 మేనెల నుండి నూతన వధూవరులకు టిటిడి కల్పించింది. ఆయా ప్రాంతాల్లోని నెట్‌సెంటర్‌లలో టిటిడి హెచ్‌టిటిపిఎస్://టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఓవి.ఇన్ ద్వారా బుక్‌చేసుకోవాలి. కరెంట్ బుకింగ్, ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకునే జంటలు తప్పనిసరిగా హిందూ మతస్థులై ఉండాలి. వధువుకు 18 సంవత్సరాలు, వరునికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి. ద్వితీయ వివాహాలు ,ప్రేమ వివాహాలు జరుపబడవు. ఇతర విరాలకు 0877-2263433నంబర్‌కు సంప్రదించాలి.

## న్యాయస్థానం నోటీసు సెలవుపై వెళ్లిన లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ హైకోర్టు అసహనం

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** కోర్టు నోటీసు తీసుకోకుండా ఉండేందుకు వారం రోజులు సెలవుపై వెళ్లిన కడప జిల్లా, లక్కిరెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌పై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది.

సెలవులో ఉన్నట్లు పోస్టుమెన్ చేత రాయించారని వ్యాఖ్యానించింది ఎస్ఐ చెప్పకుంటే హైకోర్టు నోటీసుపై ఒక పోస్టుమెన్ ఎలా రాస్తారని ప్రశ్నించింది. ఈసారి నోటీసుకు స్పందించకపోతే ఎస్ఐ కౌంటర్ చేసినా, చేయకపోయినా తామే విచారణ పూర్తి చేస్తామని తేల్చి చెప్పింది. విచారణను సెప్టెంబర్ 2కి వాయిదా వేస్తూ జస్టిస్ రావు రఘు నందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్ డివిజన్ బెంచ్ ప్రకటించింది.

## కృష్ణా, కర్నూలు జిల్లాల్లో వీఏఎల బదలీలు రద్దు

**విజయవాడ,ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** నిబంధనలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకే గ్రామ సచివాలయాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకుల (వీవీఏ)లను బదిలీ చేయడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. ఉమ్మడి కర్నూలు, కృష్ణా జిల్లాల్లో జరిగిన బదిలీలను రద్దు చేసింది. గత మే, జూన్ నెలల్లో వెలువడిన జీవోలు 23, 5లకు అనుగుణంగా తిరిగి కౌన్సెలింగ్/ బదిలీలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పై రెండు జిల్లాల్లో అత్యధికంగా ప్రజాప్రతినిధుల సిఫార్సుల మేరకే బదిలీలు జరిగాయని గుర్తించింది. పారదర్శకత, వ్యక్తిగతాభిమానం, ఆశ్రిత పక్షపాతం అడుకోవాలని పేర్కొంది. సిఫార్సులను యాంత్రికంగా జిల్లా కలెక్టర్లు ఆమోదించారని తప్పుపట్టింది. రూల్స్ ప్రకారమే బదిలీలు జరిగాయన్న ప్రభుత్వ వాదనను కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలకు అనుగుణంగా బదిలీలు జరిగాయని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఖండించలేదని చెప్పింది. బాధ్యత నుంచి అధికారులు తప్పుకున్నట్లు ఉన్నారని పేర్కొంది. ఈ మేరకు జస్టిస్ న్యాపతి విజరు ఇటీవల ఆదేశాలిచ్చారు. బదిలీ జరిగిన తీరును సవాలు చేస్తూ కడప, అన్నమయ్య, అనంతపురం, ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి కర్నూలు జిల్లాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు పెద్ద సంఖ్యలో పిటిషన్లు వేశారు. ఆ రెండు జిల్లాల్లోనే 217 మంది బదిలీకి ఎంపీ, ఎమ్మెల్యేలు సిఫారసు చేశారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 115 మంది, ఉమ్మడి కృష్ణా జిల్లాలో 102 మందిని బదిలీ చేయాలని ప్రజాప్రతినిధులు సిఫార్సులు చేశారు. ఈ రెండు జిల్లాల్లో జరిగిన బదిలీలను రద్దు చేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. మిగిలిన జిల్లాల్లో ప్రజాప్రతినిధుల సిఫార్సులు పెద్దగా లేవని, ఆ బదిలీల్లో జోక్యం చేసుకోబోమని ప్రకటించింది.

## కష్టమొస్తే గోవిందా అంటే అంతా శుభాలు

### - శ్రీవారిసేవలో క్రీడాకారిణి నైనాజైస్వాల్



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో అనుభూతి కలుగుతుందని, అంతేగాక ఎవరికైనా కష్టమొస్తే,ఆపద ఉంటే గోవిందా అంటే ఆ కష్టం తీరిపోతుందని,కో.. అంటే కొండలరాయుడు పలికే దైవమని టేబుల్ టెన్నీస్ క్రీడాకారిణి నైనాజైస్వాల్ దేవునిపట్ల అత్యంత విశ్వాసం వ్యక్తం చేశారు. కొండల్లో నెలకొన్న తిరుమల క్షేత్రం తనకు ఎంతో ఇష్టమని, ఇక్కడ ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడుతుందన్నారు. భక్తులు ప్రశాంతమనస్సుతో దేవుని దర్శనం చేసుకుని మనసులో ఏది తలచుకున్నా అంతా శుభం జరుగుతుందని ఆమె అన్నారు. తనకు శ్రీవారి ఆశీస్సులతోనే అంతా మంచిజరుగుతుందని తెలిపారు. అథ్లెటిక్‌కు కూడా శిక్షణ పొందుతున్నట్లు నైనా చెప్పారు. భక్తులు కూడా దేవునిపట్ల భక్తితో విశ్వాసం కలిగి ఉండాలన్నారు. మంగళవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చిన నైనాజైస్వాల్ ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి ఆశీస్సులందజేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆంజనేయపురం చెక్‌పోస్ట్ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలు

### పట్టుబడ్డ ఎర్రచందనం స్మగ్లర్




**రేణిగుంట ఆగస్టు 19 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం ఆంజనేయపురం చెక్‌పోస్ట్ వద్ద టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ సూచనలతో డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలు తనిఖీ చేస్తుండగా మామండూరు వైపు నుండి రేణిగుంట వైపుకు రెండు కార్లు వేగంగా రావడాన్ని గుర్తించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు రెండు కార్లను అడ్డుపడి ఆపారు. ఒక కారు డ్రైవర్ పారిపోగా, మరో కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. వాహనాలు తనిఖీ చేయగా దాదాపు 20 ఎర్రచందనం దుంగలు దొరికాయి. పట్టుబడిన డ్రైవర్ కర్ణాటక వ్యక్తిగా గుర్తించారు. వాహనాలు తనిఖీ చేసిన వారిలో ఆర్ఐ సాయి గిరిధర్, ఆర్ఎస్సైఐ వినోద్ కుమార్ బృందం ఉన్నారు. పట్టుబడిన వ్యక్తిని, ఎర్రచందనం దుంగలను, కార్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

## కాణిపాకం బ్రహోత్సవాలకు పలువురు మంత్రులకు ఆహ్వానం



దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని బ్రహ్మోత్సవాలకు ఆహ్వనిస్తూ ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే మురళీ, ఆలయ అధికారులు తదితరులు

**కాణిపాకం, ఆగస్టు 19 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రముఖులను ఆహ్వానిస్తూ మంగళవారం దేవస్థానం తరపున ఆహ్వానపత్రికలను అందజేశారు. దేవస్థానంలో ఈనెల 27 నుండి సెప్టెంబర్ 16 వరకు స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు జరుగనున్నాయి. ఈమేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ రామచంద్రమోహన్‌లను అమరావతిలోని సచివాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, కాణిపాకం ఆలయ ఏఈఓ ధనుంజయ, స్థానిక టీడీపీ నాయకులతో కలసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. అనంతరం దేవస్థానం తరపున అర్చకులు, వేపదండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని, శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఆలయ మాజీ ఛైర్మన్ మణినాయుడు, టీడీపీ ఐరాల మండల అధ్యక్షుడు హరిబాబునాయుడు, జడ్పీటీసీ సుచిత్ర, నాయకులు గిరధర్‌బాబు, నాయకులు హేమాద్రినాయుడు, నరసింహులునాయుడులతో అర్చకులు, వేదపండితులుపాల్గొన్నారు.

## సంక్షేమపథకాల అమలులో సిఎం రేవంత్‌రెడ్డికి శక్తినివ్వమని వేడుకున్నా

### - పుట్టినరోజున శ్రీవారి దర్శనంతో ఆనందం - తెలంగాణమంత్రి కొండా సురేఖ



**తిరుమల,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్‌పాలనలో పేదప్రజల కుటుంబాల్లో ఆనందం చూడాలనేది ఆశయమని, అందుకనుగుణంగా సిఎం రేవంత్‌రెడ్డి సుపరిపాలన సాగిస్తున్నారని తెలంగాణమంత్రి కొండా సురేఖ తెలిపారు. సంక్షేమపథకాలు అమలులో ,మరిన్ని మంచి పనులు చేసేందుకు అవసరమైన శక్తిని రేవంత్‌రెడ్డికి ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు చెప్పారు. పుట్టినరోజు సందర్భంగా కుటుంబసభ్యులతో కలసి ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణా సస్యశ్యామలంగా ఉండాలని, ప్రజలంతా సంతోషంగా జీవనం సాగించేలా చూడాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు. మంగళవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో ఆమె కుటుంబసభ్యులతో కలసి ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి ఆమెకు దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆదరణ 3లో మత్స్యకారులకు ప్రాధాన్యం

### :బిసి సంక్షేమ మంత్రి సవిత



మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజుతో మాట్లాడుతున్న మంత్రి సవిత

**విజయవాడ.ఆగస్టు19,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృద్ధే చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదరణ 3.0 పథకం అమలులో కూడా మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తామని, ఆధునిక పరికరాలు అందజేస్తామని వెల్లడించారు. మంత్రి సవితను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్మన్ గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. ఇప్పటికే వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందజేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు రూ.10వేల చొప్పున అందజేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ కూటమి ప్రభుత్వం రూ.20 వేలు అందజేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.29 లక్షలకు పైగా మత్స్యకారులకు రూ.259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 217 ను రద్దు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు భృతి ఇవ్వాలని నిర్ణయించిన ఘనత కూడా సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. మత్స్యకారులకు 50 ఏళ్లకే ఫించన్లు అందజేసిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. 2014లో తొలిసారిగా వేట నిషేధ సమయంలో భృతి అందజేశారన్నారు.

## ఆగస్టు 31న సండేస్ ఆన్ సైకిల్ పేరుతో ర్యాలీలు

### - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ ఆగస్టు,19,ప్రభాతవారప్రతినిధి:** ఆగస్టు 29 నుండి 31 వరకు దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం-2025ను నిర్వహించేందుకు క్రీడాశాఖ విస్తృత ప్రణాళికలు రూపొందించింది. ఈ సందర్భంగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవీయ అధ్యక్ష తన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయ ఛాంబర్ నుండి పాల్గొన్నారు.

## ఇరుముడితో శబరిమలైకి మాజీమంత్రి పెద్దిరెడ్డి



**తిరుపతి,ఆగస్టు 19ప్రభాతవార్తప్రతినిధి:** మాజీమంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన అనుచరులతో కలసి అయ్యప్పదీక్షలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం ఇరుముడులతో శబరిమలైకు బయలుదేరి వెళ్ళారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోబాటు ఆయన సోదరుడు తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పలువురు వైసిపి నాయకులు, మాజీ ఎంపి రెడ్డప్ప తో కలసి ఇరుముడులతో అయ్యప్పస్వామి దర్శనానికి తిరుపతి రైల్వేస్టేషన్ నుండి బయలుదేరారు.

వార్త

అందరికీ మంచిగా ఉండాలనుకోవడం అవకాశవాదమే తప్ప ఆచరణీయం కాదు.

-రామకృష్ణ పరమహంస

# సయోధ్య కుదిరేనా?


రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే పుతిన్ మడతపేచీ పెడ్తున్నాడని నిన్న మొన్నటివరకు అన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుతిన్‌తోభేటీ అయ్యాక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దిగిరాక తప్పదని హెచ్చరిస్తున్నారు. ట్రంప్‌యూటర్న్ తీసుకున్నట్లుంది. అంతకుముందు 'పుతిన్ తన మాట వినడం లేదని అక్కసు కొద్దీ జెలెన్‌స్కీని ఉదరగొట్టి పుతిన్ మీద యుద్ధానికి ఆయుధాలు సమకూరిస్తే యుద్ధానికి వెళ్లగలవా? అనే ధోరణిలో మాట్లాడారు. అప్పుడు రెచ్చగొట్టి ఇప్పుడు సముదాయించే మాటలు మాట్లాడడం ట్రంప్‌కే చెల్లింది. ఆయన చేష్టలకు అర్థాలుండవు. కానీ ఆయన ఎప్పుడూ ఒక మాట మీద నిలబడే మనిషి కాదన్నది అర్థమవుతుంది. అలస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య భేటీ శాంతి ఒప్పందాలపై ఎలాంటి కీలక నిర్ణయాలు లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గాలని తన సొంత 'ట్రూత్' సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు సారాంశం. ఒకరినొకరు స్తుతించుకునే వ్యాఖ్యానాలు ఈ భేటీ ప్రధాన ఆకర్షణ. 2022లో అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్ యుద్ధమే జరిగి ఉండేదికాదని పుతిన్ ట్రంప్‌ను కీర్తించారు. వారిద్దరి తాజా భేటీ ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి తెరపడుతుందని, ఆశించిన ఉక్రెయిన్ ప్రజలకు రాజకీయనేతలకు నిరుత్సాహమే మిగిలింది. రష్యా విషయంలో ట్రంప్ జోక్యానికి ఏమాత్రం అవకాశమివ్వని పుతిన్ చాణక్యం బాగా బోధపడింది. కాగా మరోసారి చర్చలకు అవకాశముందని పుతిన్ ప్రకటన ఆశాజనకంగానే ఉంది. దీనిని బట్టి ఉక్రెయిన్, రష్యాలు ఏదో ఓ రోజు శాంతి ఒప్పందానికి సిద్ధమవుతాయని అనుకోవచ్చు. రష్యా ఆక్రమించుకున్న తమ భూభాగాల నుంచి వైదొలగాలని అనడంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎంతో తెలివిగా చాకచక్యంగా చూసారు. రష్యా 12ఏళ్ల నాడు క్రిమియాను ఉక్రెయిన్ నుంచి స్వాధీనం చేసుకుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఇదో జీడిపాకం వ్యవహారం. అయితే తాజాగా జెలెన్‌స్కీతో ట్రంప్‌ను కలిసివెళ్లాలకన్ని అభయాలూ ఇచ్చి కూడా క్రిమియా గురించి నోరెత్తరాదని సూచించినట్లు తెలిసింది. ఇలాంటి అంశాల్లో జెలెన్‌స్కీ వైపు నుంచి సకారాత్మక అంగీకార ధోరణి ప్రకటిస్తేనే ముందుకు కదిలే అవకాశం ఉండొచ్చు. ఉక్రెయిన్ తన డిమాండ్లను వదులుకోవల్సిందేనని హితవు చెప్పిన ట్రంప్ రష్యా ఉక్రెయిన్‌ను అడుగుతున్న మరికొన్ని భూభాగాల విషయంలో ఎలా వ్యవహరించాలో ప్రస్తావించలేదు. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి రేపోమాపో ముగింపు పలికే సమయం ఆసన్నమైందనే భావన అందరిలోనూ ఉంది. కానీ ఫలితం నిష్క్రియ. గతంలో ఫిబ్రవరిలో ట్రంప్, జెలెన్‌స్కీల భేటీలో వాగ్వాదం తప్ప జెలెన్‌స్కీ వద్దట్రంప్ ప్రతిపాదనలేవీ చెల్లలేదు. తర్వాత ఇన్నాళ్లకు భేటీ జరిగింది. గత భేటీలో ట్రంప్,జెలెన్‌స్కీ మధ్య పొత్తు పొసుగకపోవడంతో ఈసారి ఐరోపా దేశాల అగ్రనేతలు కూడా భాగస్వాములైనారు. అయితే ఉక్రెయిన్‌కు అమెరికా దళాలు, ఐరోపా దేశాలు బాసటగా వెన్నంటి ఉంటాయని ముక్తకంఠంతో జెలెన్‌స్కీకి భరోసా ఇచ్చారు. ఆఇరుదేశాల మధ్య శాంతి కోసం తమవంతు సాయం ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. బలమైన సైన్యం ఆయుధాలు, శిక్షణ, నిఘా వ్యవస్థలు, తనకు తోడుగా నిలిస్తే చాలునని జెలెన్‌స్కీ సంతోషించాలి. ఇన్ని ప్రయోజనాలు జరుగుతున్నా పుతిన్ కేవలం కాల్పుల విరమణకు సిద్ధంగా లేరు. ఈ భేటీ జరుగుతున్న సమయంలోనే ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపి ఏడుగురిని పొట్టనపెట్టుకొంది. దానినే ఆసరాగా చేసుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా దుశ్చర్యలను ట్రంప్ తదితర నేతల దృష్టికి తెచ్చారు. ఈ ఇరు దేశాల మధ్య శాంతి కోసం ఎన్నోదేశాల అధ్యక్షులు హాజరవడం అరుదైన విషయం. ట్రంప్‌తో భేటీ జరిగాకరష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం భారత ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యం, శాంతి మార్గాల ద్వారా దేశాల శ్రేయస్సు కోసం ఒప్పందాలు చేసుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. ఎన్ని భరోసాలున్నా, ఎన్ని ప్రతిపాదనలున్నా పూచిక పుల్లంత భూభాగాన్ని కూడా వదులుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సిద్ధంగా లేరు. అయినా తాను ట్రంప్‌తో కలిసి పుతిన్‌తో త్రైపాక్షిక సమావేశం ద్వారానే యుద్ధ శాంతి జరుగగలదని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేయడం కొసమెరుపు. భేటీ సవ్యంగా జరిగితే యుద్ధాన్ని ముగించేందుకు సహేతుకమైన అవకాశాలుంటాయని ట్రంప్ ఆశాభావం. పుతిన్‌కు కూడా దౌత్య, శాంతి మార్గాల ద్వారా శాంతి ఒప్పందాలు చేసుకోవడం మేలని భారత ప్రధాని నరేంద్రమోడీ హితబోధలు పనిచేయగలవు. వారి భేటీ సుగమం కావాలి. మూడున్నరేళ్లుగా యుద్ధంలో మునిగిన రష్యా ఉక్రెయిన్‌ల మధ్య శాంతి సమకూరాలని ఆకాంక్షలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. యుద్ధకాంక్ష ఉన్న చోట శాంతికి ఎన్ని దారులున్నా వారి ఆకాంక్షలు తీరే వరకు యుద్ధం ఆపేందుకు ఏఅవకాశాలు సానుకూలంగా కనిపించవన్నసూత్రం రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధానికి వర్తిస్తుంది. ఉక్రెయిన్‌కు నాటో కూటమి తరహాలో అమెరికా ఐరోపా దేశాలు రక్షణ భరోసా ఇచ్చినా తనకేమీ అభ్యంతరం లేదంటూ పుతిన్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడమే అమెరికా ఐరోపా సమాఖ్య చేయజూస్తున్న సయోధ్యకు మార్గమయ్యేందుకు కీలకం కానుంది. నాటోలో ఉక్రెయిన్ చేరకూడదన్న షరతును పుతిన్‌దాదాపు వదులుకున్నందున రష్యా,ఉక్రెయిన్‌లమధ్య శాంతి కుదిరేందుకు ఏ ఇతర అభ్యంతరాలు అడ్డుకావు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మిత భోజనం వల్ల ఆరోగ్యం, ఆయుష్షు, బలం, సుఖం, మంచితనం అనే ఆరు గుణాలు లభిస్తాయి.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### నీతి లేని చదువు జీతాల చేటు

రక్తి లేని యాట రాత్రి నిద్దుర చేటు, భక్తి లేని పూజ పత్రి చేటు, నీతిలేని చదువు జీతాల చేటురా అని తెలుగుబాల శతకంలో కరుణశ్రీ చెప్పినట్లు నీతి లేని చదువులే ఎక్కువౌతున్నాయి. సార్వత్రిక విద్యలు, ఒకే సంవత్సరంలో రెండు సంవత్సరాల ఇంటర్, ఒకే ఏడాదిలో మూడు సంవత్సరాల డిగ్రీ,రెండు సంవత్సరాల పి.జి.కోర్స్ చదవకుండానే సర్టిఫికేట్,డబ్బులకుడాక్టరేట్ పట్టాలతో? ప్రమోషన్ల కోసంపరపతిని, ధనాన్ని వినియోగించి మీది మీదికి ఉన్నతోద్యోగులుగా కీలకమైన స్థానాల్లో స్థిరపడి, మాతృ సంస్థలకు చేయవలసిన పనుల నైపుణ్యం కొరవడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి, వారి ఉన్నతోద్యోగ ఆధిక్యాన్ని ప్రదర్శించుకోవడానికి సంస్థలోని ఇతర నిజాయితీగా పని చేసిన ఉద్యోగుల చెడ్డచేస్తూ గొప్పవారిగా చెలామణీ అవుతుంటారు. వీరు వచ్చిన మార్గం అక్రమం కావున ఫ్రాడ్ పాలకులుగా మారుతారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### మోసపోతున్న భక్తులు

ప్రపంచంలో అతి పెద్ద వైభవ ప్రాచుర్యం కల్గిన దేవుడు తిరుపతి నారాయణుడు. దాని పరిపాలన పరిధి కూడా అంతే.ధనంతో ప్రమేయం లేకుండా ఏ ఏర్పాట్లు అయినా సులువుగా చేయొచ్చు. గానీ భక్తులదర్శనానికి దేవస్థానం వసతిగానీ ప్రత్యేకదర్శన టిక్కెట్లు గానీఆన్లైన్‌లో భక్తులకు మోసగించి నకిలీ ఫేస్బుక్ లేక ఇంటర్నెట్‌లో చదువుకున్న వారినిసైతందగా చేస్తున్నారు.ఇక్కడ భక్తుల అతితొందర, అజ్ఞానం ఉండొచ్చు.గానీ వారికి ఆవెబ్సైట్లు, వగైరా ఎలా పొందుచున్నారు ఆశ్చర్యం తప్పదు.ఎన్ని సూచనలు ఇచ్చినా, దేవస్థానం నిఘా వ్యవస్థ తగిన చర్యలు చేయాలి. ఏ సడలింపు లేకుండా వారి ఆగడాలను అరికట్టాలి.

- బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### విపత్తులను ముందే గుర్తించాలి

ప్రపంచంలో వచ్చేసమస్యలను విపత్తులనుగుర్తించి ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటేఆస్తి, ప్రాణనష్టాలు జరిగే అవకాశంఉంది.ముఖ్యంగా తుఫానులు, భూకంపాలు, సునామీలు,ప్రకృతి ప్రళయాలు, కాలుష్యం,కార్చిచ్చులు,లావాలు,తదితర విపత్తులనుండి బయటపడేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలి.ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

### సమస్యకు పరిష్కారం చూపాలి

ఆగస్టు 15వ తారీకున ట్రంప్‌కు పుతిన్‌కు మధ్య అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ పరిసమాప్తికోసం జరిగినచర్చలు ఫలప్రదమయ్యాయని ఇద్దరు మహా నేతలు చెప్పుకున్నారు. కాని యుద్ధం ఆపడానికి రష్యా అధినేత పూర్తిగా సమ్మతించినట్టు లేదు. ఉక్రెయిన్ అధినేత జలెన్ స్కీ లేకుండాసంధి ఏలాసాధ్యం? యుద్ధాలు చేసుకుంటున్న దేశాలు స్వయంగా ఒప్పందాలు చేసుకుంటేనే కదా సమస్యలు సమసిపోయేది.ఉక్రెయిన్‌లోఆపారంగా లభించే భూగర్భసంపద అమెరికాకు కావాలి. అందుకోసం యుద్ధం ఆపాలి. ఈ యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన వేలాది మంది సైనికులు, అమాయక పౌరులు ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు, ఆయుధాలు, ఆర్థిక వ్యవస్థ నాశనమౌతున్నాయి. జలెన్ స్కీ కోరుతున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా చర్చల్లో పాల్గొంటేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోననిపిస్తోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సవాలు విసురుతున్న ప్రకృతి విపత్తు

మేఘ విస్ఫోటనం అనేది వాతావరణశాస్త్రంలో అత్యంత విధ్వంసకరమైన ప్రకృతి విలయ ఘటనల్లో ఒకటి. ఇది తక్కువ కాలవ్యవధిలో, స్వల్పవిస్తీర్ణంలో అసాధారణ వర్షపాతం కురిసే పరిస్థితి. శాస్త్రీయంగా, 1015చ.కి.మీ.పరిధిలో గంట వ్యవధిలో 10 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం పడితే దానిని మేఘ విస్ఫోటనంగా నిర్వచిస్తారు. సాధారణ వర్షం క్రమంగా కురుస్తుంది. అయితే మేఘ విస్ఫోటనంలో నీరు ఒక్కసారిగా కురవడం వల్ల నాశనం విపరీతమవుతుంది. పర్వత ప్రాంతాలు, లోయలు, పర్యావరణ సున్నిత భూభాగాల్లో ఇవిఎక్కువగా చోటుచేసుకునే ప్రాంతాలు. ఒరోగ్రాఫిక్ లిఫ్టింగ్, కాన్వెక్టివ్ అస్థిరత్వం, మాన్సూన్ ప్రభావం, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ సంఘర్షణ వంటి కారకాలు దీనికి ప్రాథమిక శక్తులుగా నిలుస్తాయి.

- వెంకట రమణ గిలకత్తుల, హైదరాబాద్

### ఓట్ల చోరీ

నిత్య జీవితంలో ప్రజాస్వామికరణ ప్రజాస్వామ్యం అనే మాటను విరివిగా వాడుతుంటాము. ఆ ప్రజాస్వామికరణ నిలబడడానికి పౌరులకు అధికారణ 324 ద్వారా రాజ్యాంగ రూపకర్తలు ఇచ్చారుకదా. మరి ఎందుకు పౌరులు బ్రతికుండగానే చంపివేస్తున్నారు అనేది ఒక అంశం. ఇకపోతే కర్ణాటకలోని ఒక నియోజక వర్గంలోనే ఒక లక్ష ఓట్ల దాకా ఓట్ల చోరీ జరిగింది.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

**చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహా యింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించు కోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామా చేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుం డా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుం డా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధిం చగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో 2023 శాసనసభ ఎన్నికల తరువాత పార్టీ మారిన 10మంది శాసన సభ్యుల అనర్హత పిటిషన్‌లపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచనల నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులు, ఫిరాయింపుదారులపై అనర్హత వేటు మరొక మారు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిపోయింది. ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం, అవకాశాల కోసమే నాయకులు రాజకీయాలుచేస్తున్నట్లుగా కనిపిస్తుంది. రాత్రికి రాత్రే కండువాలు మారుస్తూ పార్టీలు ఫిరాయిస్తున్న నాయకులతో రాజకీయ విలువలు మరింత దిగజారిపోతున్నాయి. ఒకనాడు హర్యానా, పంజాబ్ ఈశాన్య రాష్ట్రాలకి పరిమితమైన ఆయారాం, గయారామ్‌ల సంస్కృతి నేడు దేశవ్యాప్తంగా ఫిరాయింపు రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయి. రాష్ట్ర విభజన తరువాతతెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం అవకాశవాద అధికారదాహ రాజకీయాలకు ఫిరాయింపులకి కేంద్రంగా మారిపోయిందనే చెప్పాలి. 2014 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం, బహుజన సమాజ్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీలకు చెందిన 29 మంది శాసనసభ్యులు పార్టీ మారితే 2018 శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకి చెందిన 14 మంది శాసనసభ్యులు అలాగే 2023 శాసనసభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది శాసన సభ్యులు అంటే మొత్తం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత 53 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినారు. కానీ విచిత్రం ఏంటంటే ఇప్పటివరకు పార్టీ ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడుపై అనర్హత వేటు పడలేదు. ఈ దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్టీ ఫిరాయింపులు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేయనే చెప్పాలి. నాటి అధికార బిఆర్ఎస్ నేటి అధికార కాంగ్రెస్ పార్టీలు రెండూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయనే అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. నాటి ప్రభుత్వంలో కీలకమైన ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన వ్యక్తి పార్టీ ఫిరాయించటం నాటి శాసనసభ స్పీకర్ నేటి పార్టీ ఫిరాయింపుదారుడుగా ఉండటం కూడా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్టకు చేరాయనే భావన వ్యక్తం అవుతుంది. వివాదాస్పదమవుతున్న స్పీకర్లు చట్టపరంగా పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకునే విషయంలో స్పీకర్లు కాలయాపన చేస్తున్నారనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. అనేక రాష్ట్రాలలో స్పీకర్లు వ్యవహరిస్తున్న తీరు పై వాదానికి బలం చేకూర్చుతుంది. నిర్ణయాలు తీసుకోవటంలో స్పీకర్లు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానాన్ని అనుసరిస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి. 2023లో హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఆరుగురు శాసనసభ్యులు బిజెపిలోకి ఫిరాయిస్తే ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారంగా పార్టీఫిరాయించిన ఆరుగురు శాసనసభ్యులను అర్హులుగా ప్రకటించారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి 10 మంది శాసన సభ్యులు ఫిరాయిస్తే ఇప్పటివరకు వారిపై చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదమవుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికల తరువాత టిఆర్ఎస్ పార్టీకి చెందిన పదిమంది శాసనసభ్యులు నాటి అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయిస్తే అనర్హత వేటు వేయకుండా తీవ్ర



జాప్యం చేసి శాసనసభ కాల పరిమితి ముగియటానికి కొద్ది నెలల ముందు పార్టీఫిరాయించిన వారిపై వేటువేసిన ఉదంతంతో పాటు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీ ఫిరాయించిన ఎనిమిది మంది శాసనసభ్యులపై కూడా అదే విధంగా వేటు వేసినారు. అనేక రాష్ట్రాలలో శాసనసభ స్పీకర్లు చట్ట నిబంధనల మేరకు ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలతో పాటు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. చట్టం వచ్చినా ఆగని ఫిరాయింపులు పార్టీ ఫిరాయింపులకి అడ్డుకట్ట వేయాలనే తలంపుతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేసి పదో షెడ్యూల్‌లో చేర్చినారు. ప్రారంభంలో చట్టం బలంగా పని చేసిందని చెప్పాలి. చట్టాన్ని మరింత బలోపేతం చేయటం కోసం 2003లో 91 వ రాజ్యాంగ సవరణ ద్వారా పదో షెడ్యూల్‌కి సవరణలు చేశారు కానీ చట్టంలో ఉన్న మినహాయింపులను అడ్డంపెట్టుకొని ఫిరాయింపులను కొనసాగిస్తూనే ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం వచ్చినతర్వాత ఫిరాయింపులు వ్యక్తిగత ఫిరాయింపుల స్థాయినుండి సామూహిక ఫిరాయింపుల స్థాయికి దారితీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభ్యుని ఫిరాయింపుపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం సభాపతి స్పీకర్‌కి ఇవ్వటం ప్రధాన లోపంగా కనిపిస్తుంది. 2/3 వ వంతు సభ్యులు పార్టీ మారినప్పుడు చట్టంవర్తించకుండా మినహాయించటం కూడా సామూహిక ఫిరాయింపులను ప్రోత్సహించే నిబంధనగా మారిపోయింది. చట్టం వచ్చిన తర్వాత ఫిరాయింపులు ఆగలేదు కానీ ఫిరాయింపులరూపం మారిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈదశాబ్ద కాలంలో పార్టీలు ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడి పైనైనా వేటుపడిన దాఖలాలు లేవు. గతంలో పార్టీ మారిన శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్టానికి దొరకకుండా ముక్కుమడిగా పార్టీలు మారి అనర్హత వేటు నుండి తప్పించుకున్నారు. గత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ లెజిస్లేటివ్ పార్టీ బిఆర్ఎస్‌లో విలీనం కావడంతో ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి రాకుండా అనర్హత వేటునుండి తప్పించుకున్నారు కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి ఫిరాయించిన పదిమంది శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి వస్తారు. 2023శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి 39 మంది శాసనసభ్యులు విజయం సాధించారు. చట్టం ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 26 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయిస్తేనే వేటుపడకుండా తప్పించుకోగలుగుతారు కానీ పదిమంది శాసనసభ్యులుపార్టీ మారటం వలన వారిపై చట్ట ప్రకారంగా వేటుపడాలి. కానీ నిర్ణయాలు తీసుకునే అధికారం సభాపతిగా స్పీకర్‌కి ఉండటం వలన పార్టీ మారిన శాసనసభ్యులు ఇంతకాలం వేటు నుండి తప్పించుకోగలిగారు. పార్టీ మారిన పదిమంది శాసన సభ్యుల పైన వేటువేయాలని బిఆర్ఎస్ పార్టీ చట్టసభలను న్యాయస్థానాలలో పోరాటం చేస్తుంది. రాజ్యాంగం ప్రకారంగా కోర్టులకి ఉన్న పరిధి దృష్ట్యా స్పీకర్ తీసుకునే నిర్ణయాలలో కోర్టులు జోక్యం చేసుకోలేవు కాబట్టి సుప్రీంకోర్టు తెలంగాణ శాసనసభ స్పీకర్‌కి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని ఒక సూచన మాత్రమే చేసినది. కాబట్టి ఆ పది మంది శాసనసభ్యుల వివరణ మరొకసారి స్పీకర్ కోరి ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించే అధికారం చట్ట ప్రకారంగా కోర్టులకు లేదు కాబట్టి తుది నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోగలుగుతారు. పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై వేటు పడటానికి ఒక్క అవకాశమే ఉంటే వేటునుండి తప్పించుకోవటానికి అనేక మార్గాలున్నాయి. చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహాయింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించుకోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామాచేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుండా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుండా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధించగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది. ●

# పునరుత్పాదక ఇంధనాలే రేపటి శక్తికి నిధులు!


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం లేదా నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీ డే పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం,అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమే కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి. సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసినా తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణశక్తి), బయోమాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేసుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డిజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి. వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది. పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటివరకుభారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగావాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. ●

# కొత్త చరిత్ర లిఖించే సామర్థ్యం యువతకే


డి జె మోహన రావు

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. తాజా నివేదికల ప్రకారం, మన దేశం మొత్తం జనాభాలో 15 నుండి 29ఏళ్ల వయస్సుగల యువ జనాభా 42కోట్ల మంది ఉన్నారు. వీరు మొత్తం జనాభాలో సుమారు 29శాతం ఉన్నారు. భారతదేశ భవిష్యత్తుకు యువతే మూల స్తంభాలు. వారి కలలు, ఆశయాలు, శక్తి దేశాభివృద్ధికి చోదక శక్తులు. నేటి యువత కేవలం రేపటి నాయకులు మాత్రమే కాదు, నేటి మార్పులకూ నాయకులు. సాంకేతికతను, సృజనాత్మకతను ఉపయోగించి దేశాన్ని సరికొత్త శిఖరాలకు చేరుస్తున్నారు. కష్టాలకు వెరవని ధైర్యం, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగే పట్టుదల, సమాజంలో మార్పు తీసుకురావాలన్న తపన ఇవే భారత యువతకు ఉన్న ముఖ్య లక్షణాలు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ, సవాళ్లను ఎదుర్కొంటూ, భారత యువత కొత్త చరిత్రను లిఖిస్తోంది. వారి శక్తి, సామర్థ్యం దేశ ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి. ప్రస్తుత యువత వివిధ దేశాల యువతతో కలిసి వాతావరణ మార్పు, టెర్రరిజం, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సమస్యలపై పని చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి యూత్ ఫోరం వంటి అంతర్జాతీయ వేదికలపై మాతృదేశ గళాన్నివినిపిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి యువ పారిశ్రామికవేత్తలు కొత్త స్టార్టప్‌లను స్థాపించి, సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ సానుకూల అంశాలతో పాటు, తమ కలలు, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి యువత కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు. భారతీయ విద్యా వ్యవస్థ సిద్ధాంతపరమైన జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడంలోవిఫలమవుతోంది. దీని ఫలితంగా, ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కూడా నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. పట్టభద్రులలో నిరుద్యోగ రేటు 29.1 గా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ భారతదేశ ఉపాధి నివేదిక 2024 తెలిపింది. ఇది వారి నైపుణ్యాలకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఉద్యోగ లేమి, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఒత్తిళ్లు, పోటీ వాతావరణం వంటివి యువతపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ గణాంకాల ప్రకారం, దేశంలో రోజుకు సుమారు 30మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది యువతలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్యలకు, తగిన మద్దతు వ్యవస్థ లేకపోవడానికి స్పష్టమైన నిదర్శనం. భారతదేశం డిజిటల్ విప్లవంలో దూసుకుపోతున్నప్పటికీ, గ్రామీణ, పట్టణ యువత మధ్య డిజిటల్ విభజన ఇంకా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్మార్ట్‌ఫోన్ల లభ్యత తక్కువగా ఉన్నాయి. ఇది వారికి ఆన్‌లైన్ విద్య, ఉద్యోగ అవకాశాలు, సమా



చారం అందుబాటులోకి రాకుండా అడ్డుకుంటోంది. 2023లో సెంటర్ ఫర్ డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, గ్రామీణ యువతలో కేవలం 35 మందికి మాత్రమే ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. యువత జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యం తక్కువగా ఉంది. రాజకీయ రంగంలో మార్పులు తీసుకురావాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ, అందుకు తగిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభించడం లేదు. దీనివల్ల విధానాల రూపకల్పన, అమలులో తమ గళాన్ని వినిపించలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రాజెక్టుల వంటి వాటిలో అవినీతి కారణంగా యువత నిరాశకు గురవుతున్నారు. మెరిట్ ఉన్నప్పటికీ, సరైన అవకాశాలు లభించకపోవడం వారిలో అసంతృప్తిని పెంచుతోంది. పారదర్శకత లోపించడంవల్ల ప్రభుత్వ వ్యవస్థలపై వారికి నమ్మకం సన్నగిల్లుతోంది. మహిళా యువత ఇంకా అనేక రంగాల్లో అసమానతలను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, సమాజంలో గుర్తింపు వంటి విషయాల్లో వారికి పురుషులతో సమాన అవకాశాలు లభించడం లేదు. ఇది దేశ అభివృద్ధికి ఒకపెద్ద అడ్డంకిగా ఉంది. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థను సంస్కరించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లను తప్పనిసరి చేయాలి. స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. యువతకు సహాయం అందించే హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసి, వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని విస్తరించాలి. డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టాలి. ఉపాధి అవకాశాలను కల్పించడానికి స్టార్టప్‌లను, చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. వీటికి అవసరమైన ఆర్థిక వనరులు, సరళమైన రుణ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. పాఠశాలలు, కళాశాలల్లో రాజకీయ వ్యవస్థ, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించాలి. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి యువ పార్లమెంట్‌లు, డిబేట్‌ల వంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని పెంచాలి. పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో పారదర్శకతను కచ్చితంగా పాటించాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే యువ సంస్థలకు మద్దతు ఇవ్వాలి. పాఠశాలల నుంచే లింగ సమానత్వం గురించి బోధించాలి. మహిళా యువతకు విద్య,ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. రేపటి భారతదేశానికి పునాదులు వేయగల యువత భవిష్యత్తుకు సంబంధించిన సవాళ్ళను పరిష్కరించడం ద్వారా, మన దేశంలోని యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవచ్చు. ఇది దేశాన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా వేగంగా నడిపిస్తుంది. ●

# 6 వేల విద్యార్థి వీసాలు రద్దు!



## అమెరికా ప్రభుత్వం తాజా నిర్ణయం

### నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు: ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 19:** అమెరికాలో నిబంధనలు ఉల్లంఘించిన విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకొంటున్నారు. తాజాగా 6,000 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలను రద్దు చేసినట్లు బిబిసి రిపోర్టులో పేర్కొంది. అమెరికా విదేశాంగ శాఖ ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. 4,000 మంది దేశ చట్టాలు ఉల్లంఘించడం, దాడులు, మత్తులో డ్రైవింగ్, దోపిడీలకు పాల్పడటం వంటివి చేసినట్లు తెలుస్తోంది. అమెరికా చట్టాల్లోని ఐఎన్ఎ 3బి కింద ఉగ్రవాదానికి పాల్పడిన దాదాపు 300 మంది కూడా ఈ జాబితాలో ఉన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంలో ఈ వీసాల రద్దు వ్యవహారం వెలుగులోని రావడం గమనార్హం.

ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాక దేశంలో ఉన్నత విద్యా వ్యవస్థను పునర్ వ్యవస్థీకరించే పనిలో పడ్డారు. ప్రధాన విశ్వవిద్యాయాలను లక్ష్యంగా చేసుకొని తీవ్రస్థాయిలో పాలసీల మార్పులు చేపట్టారు. ఇవి అంతర్జాతీయ విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. తొలుత జనవరిలో యాంటీ సెమిటిజిమ్‌ను (యూదులపై వ్యతిరేకత) అరికట్టేలా బిల్లును పాస్‌చేశారు. అంతర్జాతీయ విద్యార్థులు పాలస్తీనాకు మద్దతుగా ఆందోళనలు చేపడితే ఈ ఆదేశాల ప్రకారం వారిని దేశ బహిష్కరణ చేయవచ్చు.

విదేశీ విద్యార్థులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను నిలిపివేస్తూ జూన్‌లో ట్రంప్ కార్యవర్గం నిర్ణయం తీసుకొంది. అనంతరం సోషల్ మీడియా వెట్టింగ్‌ను కఠినతరం చేశారు. ఫారెన్ స్టూడెంట్స్ కచ్చితంగా వారి సామాజిక మాధ్యమ ఖాతాలు బహిర్గతం చేయాలని ఆదేశించారు. విద్యార్థుల పోస్టులు, కామెంట్లు, లైక్‌లను అమెరికా అధికారులు పరిశీలించి.. వారు జాతీయ భద్రతకు ముప్పు కాదు అని భావిస్తే మాత్రమే వీసా ప్రక్రియలో ముందుకువెళతారు.

ఇక కీలక విశ్వవిద్యాలయాల్లో పరిశోధనలకు కేటాయించిన నిధుల్లో కోత విధించారు. క్యాంపస్‌ల్లో పాలస్తీనా అనుకూల ఆందోళనల్లో పాల్గొన్న చాలామంది విదేశీ విద్యార్థులను అరెస్టు చేయించారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ విద్యార్థులను నియమించుకోకుండా బ్లాక్ చేశారు. ఈ క్రమంలో ట్రంప్ కార్యవర్గం, విశ్వవిద్యాలయం మధ్య న్యాయపోరాటం మొదలైంది.

గతేడాది గణాంకాల ప్రకారం.. దాదాపు 10 లక్షల మందికిపైగా అంతర్జాతీయ విద్యార్థులు అమెరికాలో చదువుతున్నారు. వారి నుంచి దాదాపు 43.8 బిలియన్ డాలర్లు అమెరికాకు లభించాయని ఎన్ఎఎఫ్ఎస్ఎ అసోసియేషన్ వెల్లడించింది. దేశంలోని మొత్తం విద్యార్థుల్లో వీరు 6 శాతం వరకు ఉంటారు.



## యుఎస్-ద.కొరియా సైనిక విన్యాసాలు

### ఉత్తర కొరియా నియంత కిమ్ కన్నెర్ర

**ప్యాంగ్‌యాంగ్, ఆగస్టు 19:** అమెరికా, దక్షిణ కొరియా సైనిక విన్యాసాలపై ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ మళ్లీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. అణ్వాయుధ సామర్థ్యం కలిగిన అధునాతన యుద్ధనౌకను పరిశీలించిన కిమ్.. ప్రత్యర్థుల సైనిక విన్యాసాలు శత్రుత్వాన్ని పెంచేవేనని అన్నారు. అమెరికా, ద.కొరియా చేపడుతున్న సైనిక కసరత్తులను దండయాత్రకు సన్నాహాలుగా వాదిస్తున్న కిమ్.. తన సైనిక, అణ్వాయుధ కార్యక్రమాలను సమర్థించుకుంటున్నారు. ఈ క్రమంలోనే అణుసామర్థ్యం కలిగిన చో హ్యోన్ అనే యుద్ధనౌకను తాజాగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి మునుపటి కంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతిస్పందించేందుకు తాము కూడా సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

'ఉ. కొరియా చుట్టూ భద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింత ఉద్రిక్తంగా మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇప్పటికే ఉన్న సైనిక, అణు సామర్థ్యాలను వేగంగా మరింత విస్తరించుకోవాల్సిన అవసరం ఉంది' అని కిమ్ పేర్కొన్నట్లు ఉత్తరకొరియా అధికార వార్తా సంస్థ కెసిఎన్ఎ వెల్లడించింది. ఉత్తర కొరియా నుంచి పొంచి వున్న ముప్పును ఎదుర్కొనేందుకు సన్నద్ధమవుతున్న అమెరికా, దక్షిణ కొరియా బలగాలు.. వార్షిక సైనిక విన్యాసాలను భారీ స్థాయిలో నిర్వహిస్తున్నాయి. 11 రోజులపాటు కొనసాగే ఈకసరత్తుల్లో సియోల్‌కు చెందిన 18 వేల మందితో సహా మొత్తం 21వేల మంది సైనికులు పాల్గొంటున్నారు. క్షేత్రస్థాయి శిక్షణ, కంప్యూటర్ సిమ్యులేటెడ్ కమాండ్ పోస్టుతో పాటు ఆయుధ పరీక్షలు కూడా నిర్వహించనున్నారు.

# కాంగోలో ఊచకోత

## 52 మందిని నరికేసిన రెబల్స్

**కిన్‌షాస, ఆగస్టు 19:** ఆఫ్రికా దేశమైన కాంగోలో ఇస్లామిక్ స్టేట్ మద్దతు కలిగిన తిరుగుబాటుదారులు రెచ్చిపోయారు. కత్తులు, గొడ్డళ్లతో 52 మందిని నరికి చంపారు. ఈ విషయాన్ని స్థానిక అధికారులు తెలిపారు. కాంగో దళాల చేతిలో ఓటమి పాలవడంతో రగిలిపోయిన అలైట్ డెమోక్రటిక్ ఫోర్సెస్ (ఎడిఎఫ్) సభ్యులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని అక్కడి అధికారి తెలిపారు. బెని, లుబెరో ప్రాంతాల్లోని పౌరులపై ఎడిఎఫ్ తిరుగుబాటుదారులు దాడికి పాల్పడినట్లు వెల్లడించారు. నిద్రపోతున్న ప్రజలను లేపి.. తాళ్లతో చేతులు కట్టి కత్తులు, గొడ్డళ్లతో అతికిరాతకంగా నరికి చంపారన్నారు. మెలియా గ్రామంలోనే దాదాపు 30 మంది ప్రాణాలు తీశారన్నారు. ఎనిమిది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులతోసహా మొత్తం 52 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వివరించారు. ఇళ్లకు కూడా నిప్పంటించారని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఇటీవల ఓ కాథ్యలిక్ చర్చి ప్రాంగణంలో తిరుగుబాటుదారులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 38 మంది ప్రాణాలుకోల్పోయారు. ఇస్లామిక్ స్టేట్‌తో ముడిపడి ఉన్న తిరుగుబాటు సంస్థ ఎడిఎఫ్. ఈ సంస్థ ఉగాండా, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. పౌరులే లక్ష్యంగా కొన్నేళ్లుగా దాడులకు పాల్పడుతోంది. 2013నుంచి ఇప్పటి వరకు దాదాపు ఆరు వేల మందికిపైగా బలిగొన్నట్లు నివేదికలుఉన్నాయి. ఎడిఎఫ్‌పై అమెరికా, ఐరాస భద్రతామండలిలు ఆంక్షలు విధించాయి.

# అభిప్రాయం చెప్తాం.. తీర్పు ఇవ్వం



## తమిళనాడు కేసుపై స్పష్టం చేసిన సిజెఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** తమిళనాడు కేసుపై తమ బెంచ్ అభిప్రాయం వెల్లడిస్తుందే కానీ తీర్పు ఇవ్వదని సుప్రీంకోర్టు సిజెఐ బిఆర్ గవాయ్ పేర్కొన్నారు. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా తేల్చాలని కోర్టులు నిర్దేశించవచ్చా అన్న అంశంపై సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించింది. తొలుత ఈ పిటిషన్‌ను విచారణకు చేపట్టడంపై ఉన్న అర్హతలను వింటామని చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బిఆర్ గవాయ్ వెల్లడించారు. దీనిపై సీనియర్ న్యాయవాది కెకె వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ అంశంలో చాలా విషయాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను చూడాలని పేర్కొన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో వీలైనంత త్వరగా అన్న పదంవల్ల జాప్యం చోటుచేసుకొందన్నారు. తమిళనాడు కేసు వల్ల ఇప్పుడుగడువు విధించారని వెల్లడించారు. దీనిపై సిజెఐ స్పందిస్తూ స్వయంగా రాష్ట్రపతి దీనిపై రిఫరెన్స్ అడిగారు. దీనిలో మీకున్న సమస్య ఏమిటని ఆయన ప్రశ్నించారు. మరోవైపు అటార్నీ జనరల్ వెంకటరమణి స్పందిస్తూ తాము రాజ్యాంగ ధర్మాసనం పరిశీలన కోరతున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ వాదనలు కూడా విన్న సిజెఐ గవాయ్ స్పందిస్తూ తాము కేవలం అభిప్రాయాలు మాత్రమే చెబుతామని తమిళనాడు కేసుపై తీర్పు మాత్రం ఇవ్వమని పేర్కొన్నారు. మరో న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహా కూడా తమబెంచ్ కేవలం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని, అది తమిళనాడు కేసు జడ్జిమెంట్‌పై ఎలాంటి ప్రభావం చూపదని పేర్కొన్నారు.

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులలను ఆ రాష్ట్ర గవర్నరు ఆర్ఎన్‌రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ యేడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్ గరిష్టంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. ఈతీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని స్పష్టం చేసింది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టు ఉందని జస్టిస్ జెబిపార్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం తేల్చి చెప్పింది.

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందిస్తూ రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధించడంపై అభిప్రాయాలు తెలియచేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది. ఇప్పటికే దీనిపై కేంద్రం స్పందించింది. ఒక రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం రాజ్యాంగపరమైన గందరగోళానికి దారి తీస్తుందని సుప్రీంకోర్టుకు తెలియచేసింది. అలాచేయడం ప్రభుత్వం తనకు రాజ్యాంగం ఇవ్వని అధికారాన్ని అందిపుచ్చుకుని చెల్లాయించినట్లువుతుందని పేర్కొంది.

# 75 వేల కిలోల రాకెట్‌ను సిద్ధం చేసిన ఇస్రో

## ఇప్పటిదాకా ఇదే 'పవర్‌ఫుల్'

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** భారతదేశ అంతరిక్ష లక్ష్యాలకు పెద్ద ముందడుగు వేస్తూ, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇప్పటివరకు అత్యంత శక్తివంతమైన రాకెట్‌పై పని చేస్తోంది. ఈ రాకెట్ 40 అంతస్తుల ఎత్తు ఉంటుంది. ఇది 75,000 కిలోల బరువు గల ఉపగ్రహాన్ని భూమికి దగ్గరి కక్ష్యలోకి తీసుకెళ్తుంది. ఈ ప్రాజెక్టును ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ మంగళవారం ఉస్మానియా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ప్రకటించారు. 35 కిలోల నుండి 75,000 కిలోలకు ప్రయాణం ఇస్రో ప్రారంభ దశలను గుర్తు చేసుకుంటూ నారాయణన్ డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో రూపొందించిన మొదటి రాకెట్ 17 టన్నుల బరువు ఉంటుందని, అది కేవలం 35 కిలోలను మాత్రమే భూమికి దగ్గరి కక్ష్యలో ఉంచగలదని చెప్పారు. 'ఈ రోజు, మేము 75,000 కిలోలను కక్ష్యలో ఉంచగల రాకెట్‌ను రూపొందిస్తున్నాము. ఈ రాకెట్ 40 అంతస్తుల భవనం ఎత్తు ఉంటుంది' అని ఆయన అన్నారు. ఇది భారతదేశ సాంకేతిక అభివృద్ధిలో ఒక మైలురాయి అని అభివర్ణించారు. 2025లో ఇస్రో కార్యక్రమాలు ఇస్రో చేపట్టనున్న కార్యక్రమాలు నావిక్ ఉపగ్రహాలు భారత స్వతంత్ర జీపీఎస్ వ్యవస్థను మెరుగుపరచడం.కొత్త ఎన్1 రాకెట్, ఇది భారీ ప్రయోగాలకు వెన్నెముకగా పనిచేస్తుందని భావిస్తున్నారు. 6,500 కిలోల అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహ ప్రయోగం, ఇది భారతదేశ తక్కువ ధర ప్రయోగ వాహనాలపై ప్రపంచ దేశాలకు పెరుగుతున్న నమ్మకాన్ని సూచిస్తుంది.

**టెక్నాలజీ డెమోన్‌స్ట్రేషన్ శాటిలైట్ ప్రయోగం.**

భారత నావికాదళం కోసం ఒక సైనిక కమ్యూనికేషన్ ఉపగ్రహం జీశాట్7ఆర్ ప్రయోగం, ఇది పాతబడిపోయిన జీశాట్7 (రుక్మిణి) స్థానంలో వస్తుంది. భారతదేశ ఉపగ్రహాల సంఖ్యను పెంచడం ప్రస్తుతం, అంతరిక్షంలో భారతదేశానికి 55 ఉపగ్రహాలు పనిచేస్తున్నాయి. అవి నావిగేషన్, కమ్యూనికేషన్, రక్షణ, వాతావరణ శాస్త్రం, భూమి పరిశీలనలకు ఉపయోగపడుతున్నాయి.

ఈ సంఖ్య రాబోయే మూడు నుంచి నాలుగు సంవత్సరాలలో మూడు రెట్లు పెరుగుతుందని నారాయణన్ చెప్పారు. ప్రపంచ పరిస్థితి, ప్రాధాన్యత ఈ ప్రకటన భారతదేశాన్ని అమెరికా, చైనా, రష్యా వంటి అభివృద్ధి చెందిన అంతరిక్ష దేశాల సరసన నిలుపుతుంది. ఈ దేశాలు కూడా భారీ ప్రయోగ వాహనాలను రూపొందిస్తున్నాయి.

# నెలాఖరులో ప్రధాని చైనా పర్యటన: దోవల్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెలలో చైనాలో పర్యటించనున్నట్లు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వెల్లడించారు. భారత్ పర్యటనలో ఉన్న చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో భేటీ సందర్భంగా దోవల్ ఈ విషయాన్ని ధృవీకరించారు. తియాంజిన్ నగరంలో ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనున్న షాంఘై సహకార సంస్థ సదస్సులో ప్రధాని మోడీ పాల్గొననున్నారని చెప్పారు. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యితో 24వ ప్రత్యేక ప్రతినిధుల స్థాయి చర్చలు ఢిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా అజిత్ దోడల్ మాట్లాడుతూ గడిచిన తొమ్మిది నెలల్లో సరిహద్దుల్లో పరిస్థితులు మెరుగుపడ్డాయని, ప్రస్తుతం అక్కడ ప్రశాంత వాతావరణం కొనసాగుతుందన్నారు. తాజా ద్వైపాక్షిక చర్చలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న ఆయన ఇరు దేశాధినేతలు కజాన్‌లో భేటీకావడం ఉద్రిక్తతలను తగ్గించిందన్నారు. చైనాలోజరిగే ఎస్‌సిఒసదస్సుకు ప్రధాని మోడీ హాజరవుతున్నారని అధికారికంగా ప్రకటించారు. వాంగ్ యి మాట్లాడుతూ కొన్ని ఏళ్లుగా మనం ఎదుర్కొంటున్న సవాళ్లు మన ప్రయోజనాలకు అనుగుణంగా లేవు. మోడీ, జిన్‌పింగ్‌లు కజాన్‌లో భేటీ కావడం, ఆ తర్వాత సరిహద్దులోనూ పరిస్థితులు స్థిరంగాఉండటం సంతోషకరమైన విషయం. ఎస్‌సిఒ సదస్సుకు ప్రధాని మోడీ రాకను స్వాగతిస్తున్నాం. భారత్, చైనాల మధ్య ఆరోగ్యకరమైన సంబంధాలు దీర్ఘకాలిక ప్రయోజనాలకు దోహదం చేస్తాయని చరిత్ర, వాస్తవికత రుజువు చేస్తోంది అని చెప్పారు.

## ఇది పరిహాసమా..

# ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?

### ఒక కంపెనీకి 992 ఎకరాల భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు సీరియస్!

**గువాహతి, ఆగస్టు 19:** రాష్ట్రంలోని డిమా హసావో జిల్లాలో మహాబల్‌సిమెంట్స్ అనే ప్రైవేట్ సిమెంట్ కంపెనీకి ఏకంగా 3,000 బీఘాల (దాదాపు 992ఎకరాలు) భూమిని కేటాయించడంపై గువాహతి హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. రాష్ట్రంలోని బిజెపి ప్రభుత్వ నిర్ణయాన్ని అసాధారణమైనదిగా అభివర్ణించిన న్యాయస్థానం 'ఇది పరిహాసమా.. ఒక జిల్లా మొత్తాన్ని రాసిస్తున్నారా?' అంటూ సీరియస్‌గా ప్రశ్నించింది.

విచారణ సందర్భంగా జస్టిస్ సంజయ్ కుమార్ మేధి భూ కేటాయింపుల గురించి తెలుసుకుని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఒక ప్రైవేట్ కంపెనీకి 3000 బీఘాలా? అది బీడు భూమి అయినా ఇంత పెద్ద మొత్తంలో కేటాయించడం ఏమిటి? ఇక్కడ కంపెనీకి ఎంత భూమి అవసరం అన్నదికాదు, ప్రజా ప్రయోజనమే ముఖ్యం' అని వ్యాఖ్యానించారు. ఈ భారీ భూకేటాయింపుకు సంబంధించిన అన్ని రికార్డులు, ప్రభుత్వ విధాన పత్రాలను తమముందు ఉంచాలని నార్త్ కచార్ హిల్స్ అటానమస్ కౌన్సిల్‌ని న్యాయస్థానం ఆదేశించింది. డిమా హసావో జిల్లా రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్ పరిధిలోకి వస్తుందని, ఇక్కడి గిరిజన తెగల హక్కులు, ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోర్టు గుర్తుచేసింది. కంపెనీ తరఫు న్యాయవాది వాదిస్తూ అది పూర్తిగా బీడు భూమి అని ఫ్యాక్టరీ నిర్మాణానికి అంతభూమి అవసరమని చెప్పారు. టెండర్‌ద్వారా పొందిన మైనింగ్ లీజుకు కొనసాగింపుగానే ఈ కేటాయింపు జరిగిందని తెలిపారు.

# మరో 15 యేళ్లలో చంద్రుడిపైకి భారత్ వ్యోమగామి




## 2027లో మానవసహిత గగన్‌యాన్

### శుభాంశు శుక్లా ఘనతపై లోక్‌సభ చర్చలో కేంద్రమంత్రి జితేంద్రసింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. శుభాంశు శుక్లాను అభినందిస్తూ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ సోమవారం లోక్‌సభలో చర్చను ప్రారంభించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని సింగ్ చెప్పారు. 'సంస్కరణల ద్వారా అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని అనుమతించాక సంబంధిత వాణిజ్యం 800 కోట్ల డాలర్లకు చేరింది. వచ్చే దశాబ్ది నాటికి ఇది 4,500 కోట్ల డాలర్లకు చేరుతుంది. వ్యోమమిత్ర అనే రోబోను వచ్చే యేడాది అంతరిక్షంలోకి పంపించనున్నాం. 2027లో తొలిసారిగా మానవసహిత అంతరిక్ష యాత్ర చేపట్టనున్నాం. 2040లో చంద్రుడిపై భారత వ్యోమగామి పాదం మోపి.. త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష కేంద్రం ఉంటుంది' అని జితేంద్ర సింగ్ వివరించారు. బీహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు లోక్‌సభలో నినాదాలు చేశాయి. జితేంద్ర సింగ్ ప్రసంగిస్తున్న సమయంలోనూ ఇవి కొనసాగాయి. వాకౌట్ చేసిన ప్రతిపక్షాల తీరును ఎన్డీయే నేతలు తప్పుబట్టారు. 'మీకు బిజెపిపై, ప్రభుత్వంపై కోపం ఉండవచ్చు. వ్యోమగామిపైనా మీరు కోపంగా ఉండటం ఆశ్చర్యకరం. ఆయనొక వ్యోమగామి మాత్రమే కాకుండా క్రమశిక్షణ గల వాయుసేన సైనికుడు. ఆయనకు ఏ పార్టీతో సంబంధం లేదు' అని జితేంద్ర చెప్పారు.

**ఇలాంటి వాటిపైనా రాజకీయాలా? : రక్షణమంత్రి రాజ్‌నాథ్**

దేశం అభివృద్ధి చెందడం ప్రతిపక్షాలకు ఇష్టంలేదని, వాటి తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ విమర్శించారు. దేశానికి గర్వకారణమైన అంశాల్లోనైనా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నోత్తరాల సమయానికి అడ్డుపడిన సభ్యులపై స్పీకర్ ఓంబిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతలు ప్రశ్నలడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. విపక్ష నిరసనలతో సభ వాయిదా పడినందువల్ల అసంపూర్తిగా మిగిలిన చర్చ మంగళవారం కొనసాగింది. ప్రతిపక్షాల ఆందోళనతో రాజ్యసభ కూడా వాయిదా పడింది. గందరగోళం మధ్యనే భారతీయ ఓడరేవుల బిల్లును సభ ఆమోదించింది. విపక్షాలు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ అరాచకంగా వ్యవహరిస్తున్నాయని సభాపక్ష నేత జెపి నడ్డా విమర్శించారు.

## సంక్షిప్తంగా..

### నెహ్రూ దేశాన్ని రెండుసార్లు విభజించారు: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్తాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోడీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయిందని, ఎన్డీఎ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

### హద్దుమీరితే అరెస్టులే: అసోం సిఎం శర్మ

**గౌహతి, ఆగస్టు 19:** ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు తమ రాష్ట్రంలో పర్యటించడంపై అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 'కొత్త వ్యక్తులు' రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారని, సున్నిత అంశాలపై రాజకీయం చేస్తే అరెస్టు చేస్తామని హెచ్చరించారు. కేరళ, ముంబయి, ఢిల్లీ ఇలా ఎక్కడివారైనా నిబంధనలకు లోబడి నడుచుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పర్యటించే కొందరిపై నిఘా ఉంచాం. ఎన్ఆర్‌సి అప్‌డేషన్ సమయంలోనూ కొందరు అలజడులు సృష్టించడానికి ప్రయత్నించారు. అప్పుడు వారిపై ప్రభుత్వం అంతగా దృష్టి పెట్టలేదు. కానీ ఇప్పుడు మాత్రం వారిపై కన్నేసి ఉంచాం. నిబంధనలు అతిక్రమించి హద్దులు దాటి ప్రవర్తిస్తే అరెస్టు చేస్తాం అని సిఎం హిమంత పేర్కొన్నారు. రాష్ట్రంలోని సున్నితమైన అంశాలపై రాజకీయం చేస్తే సహించే ప్రసక్తే లేదని అస్సాం ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కేరళ, ముంబయి లేదా ఢిల్లీ ఎక్కడి నుంచి వచ్చినా కొన్ని వర్గాల వారి కార్యకలాపాలను ప్రోత్సహించే ప్రయత్నాలను ఉపేక్షించమన్నారు.

### నేడు రాధాకృష్ణన్ నామినేషన్

**న్యూఢిల్లీ, ఆగస్టు 19:** ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సిపి రాధాకృష్ణన్ ఈనెల 20వ తేదీ ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. రాధాకృష్ణన్ నామినేషన్ పేపర్లపై ఎన్డీఎ పక్ష నేతలు సంతకాలు చేయనున్నారు. ఆయనకుమద్దతుగా 20 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. ఎన్నిక సందర్భంగా అనుసరించాల్సిన వ్యూహంపై మంగళవారం ఉదయం ఎన్డీయే పక్ష నేతలు సమావేశం కాగా, సాయంత్రం 4.30 గంటలకు మరోసారి సమావేశమయ్యారు.

**ప్రతిపక్షాల మద్దతు కోరిన మోడీ**

కాగా, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు ప్రతిపక్షాలు మద్దతివ్వాలని ప్రధానమంత్రి మోదీ కోరారు. ఏకగ్రీవంగా ఆయననుఎన్నుకునేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులోని బాలయోగి ఆడిటోరియం మంగళవారం ఉదయం ఎన్డీయే ఎంపీల సమావేశం జరిగింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ప్రధాని స్వయంగా ఎంపీలకు పరిచయం చేశారు. అనంతరం రాధాకృష్ణన్‌ను సన్మానించారు. కాగా, 20వ తేదీ ఉదయం 11 గంటలకు సీపీ రాధాకృష్ణన్ నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తారని కిరణ్ రిజిజు చెప్పారు.

### అమెరికాలో మెలోనీ వీడియో వైరల్..

**వాషింగ్టన్, ఆగస్టు 19:** భారత ప్రధాని నరేంద్రమోడీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీల పేర్లు మరోసారి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. వీరిమధ్య ఎలాంటి భేటీ జరగలేదు. అయితే, అమెరికాలోని వైట్‌హౌస్‌లో సమావేశంకోసం వచ్చినఆమె.. అక్కడిఅధికారులను భారతీయ సంప్రదాయంలో నమస్తే అంటూ పలకరించారు. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారగా.. మోడీ ఎఫెక్ట్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. రష్యాతో యుద్ధం ముగించే అంశంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీఅయిన సంగతి తెలిసిందే. ఈ సమావేశానికి యూరోపియన్ నేతలు కూడా హాజరయ్యారు. అందులో ఇటలీ ప్రధాని మెలోనీకూడా ఉన్నారు. వైట్‌హౌస్‌కుచేరుకున్న ఆమెకు ట్రంప్ పరిపాలనాధికారులు స్వాగతం పలికారు. ముందుగా షేక్‌హ్యాండ్స్‌తో వారినిపలకరించిన మెలోనీ.. అనంతరం నమస్కారం చేశారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

# కోర్టులలో ఉద్యోగాలకు పరీక్షల తేదీ ఖరారు



**ఏలూరు ప్రభాతవార్త :**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని కోర్టులలో వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుస్తున్నవారికి ఈనెల 20 నుండి 24 వ తేదీ వరకు పరీక్షలు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఫోటో గుర్తింపు కార్డు తీసుకురావాలి నిర్దేశించిన పరీక్షా సమయానికి 15 ని.ల ముందు వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోని అనుమతించడం జరుగుతుంది – జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి ఈ మేరకు స్పష్టం చేశారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో కోర్ట్ లలో వివిధ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 20 నుండి 24వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి చెప్పారు. స్థానిక జిల్లా జడ్జ్ ఛాంబర్ లో మంగళవారం పరీక్షల నిర్వహణ వివరాలను పాత్రికేయుల సమావేశంలో తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జ్ శ్రీదేవి మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని వివిధ కోర్ట్ లలో స్టెనోగ్రాఫర్స్, టైపిస్ట్, కాపీయిస్ట్, డ్రైవర్, తదితర పోస్టులకు జారీ చేసిన నోటిఫికేషన్ కు 4207 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసారని, వీరికి ఈ నెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు ఉభయ గోదావరి జిల్లాలోని 3 కేంద్రాలలో ఏలూరులోని సి.ఆర్.ఆర్. ఇంజనీరింగ్ కాలేజీ, సిద్దార్థ క్వెస్ట్ కళాశాల, భీమవరంలోని డి. ఎన్.ఆర్. కళాశాలలో కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. పరీక్ష ఆన్లైన్ విధానంలో ఉంటుందని, ఈనెల 20, 21, 22, 24 తేదీలలో మూడు షిఫ్టులలో, 23వతేదీన రెండు షిఫ్టులలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను నిర్దేశించిన సమయానికి 15 ని.ల ముందు వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోని అనుమతించడం జరుగుతుందన్నారు.

7వ పేజీలో

# పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ పనుల భూ సేకరణ పనులు వెంటనే పూర్తి చేయాలి
## ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించాలి-జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



ఏలూరు, **ప్రభాతవార్త ::** పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల కోసం అమలు చేస్తున్న ఆర్ అండ్ ఆర్ పనులకు సంబంధించి భూ సేకరణ ను వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ఏలూరు కలెక్టరేట్ నుండి పోలవరం ప్రాజెక్టు ఆర్అండ్ఆర్ భూ సేకరణ, జాతీయ రహదారుల భూసేకరణ, తదితర అంశాలపై అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సంబంధించి తమ భూములు అందించిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో భాగంగా భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ కాలనీల నిర్మాణం, తదితర పనులకు గాను ఏలూరు జిల్లాలో మిగిలిఉన్న భూసేకరణ పనులను వెంటనే పూర్తిచేయాలని, తాడిపూడి ఎత్తిపోతల పథకం భూసేకరణ కూడా పూర్తిచేయాలన్నారు. బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి మండలాలలో భూసేకరణ కు అవసరమైన భూమిని వెంటనే గుర్తించాలన్నారు. భూసేకరణ కోసం భూమిని గుర్తించిన తర్వాత ఆయా గ్రామాలలో రైతులతో ఆర్డీవో, డిసిస్సి అధికారులు చర్చించి వారి సమస్యలతో గ్రామ సభలు నిర్వహించాలని సూచించారు. భూములకు పరిహారాన్ని ప్రభుత్వ నిబంధనలు ప్రకారం రైతులకు చెల్లించటానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. భూ సేకరణ స్నేహపూరిత వాతావరణంలో రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా అధికార యంత్రాంగం వ్యవహరించాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టరు పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న,ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు ఐటీడీఎ అపూర్వ భరత్, జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, స్పెషల్ కలెక్టరు యస్.సరళ వందనం,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు,తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉండాలి

**ఏలూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** జిలాలో భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా ఎటువంటి నష్టం కలగకుండా తీసుకోవలసిన చర్యలపై స్థానిక కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఎక్కువ అవుతున్న దృష్ట్యా జిల్లాలో గోదావరి ముంపు ప్రమాద ప్రాంతాలలో ప్రజలకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గోదావరి నదికి మొదటి ప్రమాద హెచ్చరిక ప్రకటించేలోపులోనే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీకి ముందుగానే అధికారులు సహాయక చర్యలకు సిద్ధం కావాలని, ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రమాద ప్రాంతాలలోని గర్భిణీలు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, వికలాంగ ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రసవానికి సిద్ధంగా ఉన్న గర్భిణీలను దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలన్నారు. ముంపు ప్రమాద మండలాలకు చెందిన ప్రజలను గోదావరి తీర ప్రాంతంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రమాద హెచ్చరికలు జారీ చేసిన వెంటనే ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా కూలిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను ముందుగానే సిద్ధం



చేసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తుఫాన్లు, వరదల సమయంలో విద్యుత్ స్తంభాలు కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా సంబంధిత చర్యలు తీసుకోవాలని జేసీ అధికారులను ఆదేశించారు. ప్రమాద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకునేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని జేసీ ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు.

# ఆక్వా పరిశ్రమను ఆదుకోవాలని మంత్రి నారా లోకేష్ కు వినతి

**భీమవరం ఆగస్టు 19, ప్రభాతవార్త :** భారత సముద్ర ఆహార ఎగుమతుల సంఘం ప్రతినిధులు ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆక్వా పరిశ్రమను ఆదుకోవటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు సానా సతీష్ బాబు, లావు శ్రీకృష్ణ దేవరాయలు, బీద మస్తాన్ రావులు కూడా హాజరై, సంఘ ప్రతినిధులతో కలిసి మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. అమెరికా ప్రభుత్వం ఇటీవల భారత సముద్ర ఆహార ఎగుమతులపై 25% టారిఫ్ విధించడంతో, ఎగుమతి రంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటుందని, ప్రస్తుతం అమెరికా భారతదేశానికి అతిపెద్ద మార్కెట్ కాగా, సంవత్సరానికి 8 బిలియన్ అమెరికా డాలర్ల విలువైన ఎగుమతులు జరుగుతున్నాయని వారు తెలిపారు. ఈ టారిఫ్ కారణంగా రైతులు, హ్యాచరీ యజమానులు, చిన్న ఎగుమతిదారులు పెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచే అత్యధికంగా ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి అవుతున్నందున, ఈ రంగాన్ని రక్షించడానికి కేంద్రం మరియు రాష్ట్ర



ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# సొసైటీ నూతన పాలకవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే నాయకర్



మొగల్తూరు ఆగస్టు 19(ప్రభాత వార్త ) కే.పీ. పాలెం సౌత్ గ్రామం వడ్లవానిపాలెం సహకార సంఘ త్రిసభ్య కమిటీ చైర్మన్ గా జనసేన పార్టీ నాయకులు వలవల శేషారావు (బాబులు), కమిటీ సభ్యులుగా కొయ్యకృష్ణ (బిజెపి), కొండేటి సత్యనారాయణ (టిడిపి) సంఘ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్. స్థానిక శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, డీసీఎంఎస్ అధ్యక్షుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న), పాల్గొని ప్రమాణ స్వీకారం చేసిన సంఘ చైర్మన్ వలవల శేషారావు (బాబులు), కమిటీ సభ్యులు కొయ్య కృష్ణ, కొండేటి సత్యనారాయణ లను అభినందించారు. వడ్లవానిపాలెం సొసైటీ చైర్మన్ వలవల బాబులు మరియు కమిటీ సభ్యులు కొయ్య కృష్ణ కొండేటి సత్యనారాయణ లను కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, నరసాపురం మాజీ శాసనసభ్యుడు బండారు మాధవ నాయుడు, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు,గ్రామ సర్పంచ్ అందే వెంకటలక్ష్మి, ఎంపీటీసీ అందే దొరబాబు, కే.పీ.పాలెం నార్త్ సర్పంచ్ కడలి సోంబాబు, ఉప సర్పంచ్ బెల్లపు కొండ నాని, ఎంపీటీసీ దొంగ సత్యనారాయణ, వలవల నాని, నీటి సంఘం అధ్యక్షుడు కడలి మోహనరావు, మొగల్తూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప్పులూరి రాంబాబు, గుండా బత్తుల నారాయణరావు, జనసేన పార్టీ నాయకులు కుమ్మరి పురుగు రాంబాబు, కునపురెడ్డి గోవింద రాజులు,అల్లం మెహర్ బాబా, బొడ్డు త్రిమూర్తులు, కందులపాటి ముత్యాలరావు, అల్లం ముక్తేశ్వరావు, అల్లం పెద్దరాజు, టిడిపి నాయకులు చిన్నమిల్లి రాధా, కుమ్మరి పురుగు తాతాజీ, బిజెపి నాయకులు దొంగ నరసింహారావు, కందులపాటి మూల స్వామి, తదితరులు"శుభాకాంక్షలు" తెలిపారు.

# శిథిలావస్థలో వేంపాడు మేజర్ కాలువ -గండ్లు పడినా పట్టించుకోని అధికారులు

**ప్రభాతవార్త చాట్రాయి :** నాగార్జునసాగర్ వేంపాడు మేజర్ కాలువ శిథిలావస్తుకు చేరింది. కాలువకు ఇరువైపులా భారీ గండ్లు పడినప్పటికీ అధికారులు పట్టించుకోవటం లేదని ఆయకట్టు రైతులు వాపోతున్నారు. కాలుకు ఇరువైపులా రోడ్డు ఉండగా రైతులకు తమ పంట పొలాలకు వెళ్లేందుకు అవకాశం ఉండేది. కానీ నేడు గండ్లు పడటంతో పాటు కర్ర తుమ్మ చెట్లు, పిచ్చి మొక్కలు కూడా బాగా పెరిగిపోవడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలం చనుబండ నుండి పిట్టల వారి గూడెం మీదగా చాట్రాయికి రోడ్డు ఉండగా కాలువకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచారంగా తయారైంది. సంబంధిత ఎన్ఎస్పి అధికారులు కాలువను పరిశీలించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.



# ఎన్నెన్నో జ్ఞాపకాలకు ఆటోగ్రఫీ ఫోటోగ్రఫీ

**ప్రభాతవార్త నరసాపురం :** ఎన్నో జ్ఞాపకాలు. ఎన్నెన్నో అనుభూతులు. వయస్సు మీరినా ఆనాటి చిత్రాలను చూడగానే మెదడు కరెంట్ కన్నా వేగంగా అక్కడికి తీసుకు పోతుంది. కాలం కొవ్వొత్తిలా కరిగిపోయిన ఆ బొమ్మ మాత్రం కరిగిపోదు. కలలు చెదిరిపోవచ్చు. కాలం ఎదురీతలో ఎన్నో కన్నీళ్లు ...... ఎన్నెన్నో ఆనందపు విరిజల్లులు... వాటన్నిటినీ ఒక్క రూపాయి ఫీజు లేకుండా ఓ ట్రంకు పెట్టెలా... ఓ బోషానంలా ఓ లాకర్ల దాచి పెట్టేది ఫోటోగ్రఫీ. అంతటి శక్తివంతమైనది కెమెరా. వాటిని అందంగా తీర్చిదిద్దే గొప్ప దీశాలే ఫోటోగ్రాఫర్. నరసాపురం పట్టణంలో వరల్డ్ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నరసాపురం ఫోటో & వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మంగళవారం నిర్వహించారు. శివాలయం సెంటర్ దగ్గర కెమెర సృష్టికర్త లూయిన్ డాగురే విగ్రహానికి ఫోటోగ్రాఫర్లు, నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రెసిడెంట్ కె.యస్.యన్. రాజు మాట్లాడుతూ 186వ వరల్డ్ ఫోటోగ్రఫీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ ఐక్యమత్యంగా ఉండి ఫోటోగ్రాఫీ వృత్తిని కాపాడుకోవాలని సూచించారు. సభ్యులకు కష్టం వచ్చినప్పుడు యూనియన్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ వృత్తిని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలు



అందించి ఆదుకోవాలన్నారు. పేద ఫోటోగ్రాఫర్లకు కెమెరాలు , వృత్తికి సంబంధించిన పనిముట్లు ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్. ఉమా శేఖర్, సెక్రటరీ శ్రీరామ చంద్ర మూర్తి(రాంబాబు), ట్రెజరర్ కె.బాలకృష్ణ తదితరులు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# పీఎం లంకలో సముద్రపు కోత రక్షణ గోడ పనులను వేగవంతం చేయాలి
## - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.

**భీమవరం ఆగస్టు 19 ప్రభాతవార్త :** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామం పి.ఎం లంకలో డెలాయిట్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ రూ.13.75 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన రక్షణ గోడ ప్రాజెక్ట్ యొక్క ప్రస్తుత పురోగతి, గ్రామం వైపు 700 మీటర్లు భూమి క్లియరెన్స్కు అనుమతి, కాంట్రాక్టర్ ద్వారా ఇసుక, బండరాళ్ల సేకరణ, పీఎం లంక గ్రామంలో ఇటీవల నిర్మించిన రహదారిని ముందస్తుగా ఉపయోగించడానికి అనుమతి, పీఎం లంక గ్రామ తీరప్రాంతం నుండి ఇసుక వాడకంపై పై స్టీరింగ్ కమిటీ సభ్యులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు కోత నిరోధక అడ్డుకట్ట అక్టోబర్ నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు పనులను ప్రారంభించడం జరిగిందని, కానీ నిర్మాణ పనుల్లో



అనుకున్నంత పురోగతి లేదన్నారు. దీనిపై కంపెనీ ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. స్టీరింగ్ కమిటీ సభ్యులకు పలు ఆదేశాలు జారీ చేశారు. "జియో టెక్స్టైల్ ట్యూబ్ సీవాల్"" (సముద్రపు రక్షణ గోడ) నిర్మాణ పనులను నిర్ణీత గడువు లోపుగా పూర్తి చేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టి రావాల్సిందిగా సూచించారు.

# వివాహిత అదృశ్యం

అత్తిలి– ఆగస్టు 19 (ప్రభాతవార్త): అత్తిలి మండలం మంచిలి గ్రామానికి చెందిన వివాహిత సోమవారం నుండి కనిపించడం లేదని తల్లి ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి. ప్రేమ రాజు తెలిపారు. వివాహిత కు ఐదు సంవత్సరాల క్రితం పెళ్లయిందనే హైదరాబాదులో ఉంటుందని తెలిపారు. కొద్ది రోజుల నుండి అమ్మమ్మ ఊరైన ఈడూరులో ఉంటుందని తెలిపారు . సోమవారం రాత్రి ఆమె ఇంటి నుండి వెళ్లిపోయినట్లు తల్లి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మంచిలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తిపై వారు అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి కుమార్తెకు గాయాలు





**ఉండి ఆగస్టు 19, ప్రభాతవార్త :** మండలంలోని కలిసిపూడి గ్రామ పరిధిలో 216 జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అంగర శ్రీను (58) అక్కడికక్కడే మృతి చెందగా అతని కుమార్తె తీవ్ర గాయాల పాలయింది. ఈ సంఘటనకు సంబంధించి ఉండి ఎస్సై మహమ్మద్ నషీరుల్లా అందించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆకివీడు మండలం తాళ్లకోడు గ్రామానికి చెందిన అంగర శ్రీను మరియు అతని కుమార్తె మోటార్ సైకిల్ పై భీమవరం నుంచి ఆకివీడు వైపు వస్తున్నారు. కలిసిపూడి గ్రామ పరిధిలో చేరుకునేసరికి ఎదురుగా వస్తున్న కారు వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలుపాలైన అతని కుమార్తె భీమవరంలో చికిత్స పొందుతున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నషీరుల్లా వివరించారు.


# నకిలీ మద్యం సీసాలు స్వాధీనం - అన్నదమ్ములు ఇరువురు అరెస్టు



**జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త:** నకిలీ మద్యం సీసాలు అమ్ముతున్న ఇరువురు అన్నదమ్ములను జంగారెడ్డిగూడెం ఎక్సైజ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ అజయ్ కుమార్ సింగ్ స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వివరాలను తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ బోయపాటి శ్రీలక్ష్మి, ఈ ఎస్ ప్రభు కుమార్ ఆదేశాల మేరకు మాకు అందిన సమాచారం మేరకు పుట్లగట్లగూడెం వద్ద గల బైపాస్ రోడ్డు సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక యువకుడు పరారవడానికి ప్రయత్నించగా, అతని మోటారుసైకిల్ ను స్వాధీనపరచుకొని తనిఖీలు చేశామని తెలిపారు.రెండు అట్ట పెట్టెలలో 99 విలువగల బాటిల్స్ ను స్వాధీనుపరచుకొని, పరిశీలించామని తెలిపారు. వేగవరంలోని అతని సోదరుని ఇంటిలో ప్రభుత్వ మద్యం సీసాలను కొని, వాటిలోంచి 30 నుంచి 30 ఎంఎల్ వరకు మద్యం ను తీసి, ఆ సీసాలో నీళ్లను కలపటం, బయటకు తీసిన మద్యంలో కూడా నీళ్లను కలిపి వేరొక ఖాళీ సీసాలో నింపటం జరుగుతోందన్నారు. ఈ బాటిల్స్ ను బెల్ట్ షాపులకు అమ్ముతున్నట్లుగా గుర్తించామని తెలిపారు వేగవరంలోని అతని ఇంటి వద్ద నుండి 219 మద్యం సీసాలు, 19,500 క్యాప్ లు (మూతలు), 670 ఖాళీ సీసాలు, బాటిల్స్ తీయడానికి ఉపయోగించే పరికరాన్ని స్వాధీన పరుచుకున్నామన్నారు. నీళ్లతో కలిపిన మద్యం బాటిల్స్ ను రూ.20 నుంచి రూ.30ల లాభంతో అమ్ముతున్నట్లు గుర్తించామన్నారు. అన్నదమ్ములు నూతి మధు, సాయిరామ్ లను అరెస్టు చేసి, కోర్టుకు పంపుతున్నామని వివరించారు. వీరికి క్యాప్ లు అమ్మిన విజయవాడకు చెందిన మనోజ్ అనే వ్యాపారస్తుడిని కూడా అరెస్టు చేసి, సమగ్రంగా దర్యాప్తు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ దాడిలో స్థానిక ఎక్సైజ్ సి ఇ శ్రీనుబాబు, ఎస్ఐలు సుబ్రహ్మణ్యం, కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరేడు ఆలయ కమిటీ చైర్మన్ గా గొట్టం రామకృష్ణ

**ఉండి ఆగస్టు 19, ప్రభాతవార్త :** మండలంలోని ఆరేడు గ్రామానికి చెందిన శ్రీ తాండవేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా గ్రామానికి చెందిన గొట్టం రామకృష్ణ నియమితులైనారు. అలాగే ధర్మ కర్తగా పిప్పిరిశెట్టి సుబ్బారావు, సభ్యులుగా చల్ల సంధ్య గాయత్రి, నక్క దుర్గారావు, బండి ఆదిలక్ష్మి, కోడె వరలక్ష్మి, మల్లు వలస ప్రసాద్ , గన్నాబత్తుల వెంకటరమణ, పాలకోడేటి లక్ష్మి, కూటమి తరుపున సభ్యులుగా నియమితులైనారు. రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు సమక్షంలో ఈ కమిటీ నేడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కావున ఉండి మండలానికి చెందిన కూటమి సభ్యులందరూ హాజరుకావాలని పాలకవర్గం పిలుపునిచ్చింది.



# 2005 సమాచార హక్కు చట్టంపై అవగాహన ర్యాలీ

**మొగల్తూరు ఆగస్టు 19 ( ప్రభాతవార్త)** మొగల్తూరు గ్రామంలో సహకార సంఘం సీఈవో కొత్తపల్లి గోవిందరాజులు ఆధ్వర్యంలో ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం సమాచార హక్కు చట్టం 2005 రైతులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ ప్రతినిధులు కౌరు నాగేశ్వరరావు సిబ్బంది ప్రభు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు



**మొగల్తూరు ఆగస్టు 19 (ప్రభాతవార్త) :** పాతకాలువ సెంటర్ సమీపంలో ఆశా ఫోటో స్టూడియో నందు మంగళవారం మొగల్తూరు ఏరియా ఫోటోగ్రాఫర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జాక్విన్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి, అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మొగల్తూరు యూనియన్ ప్రెసిడెంట్ వంకాయల రవికుమార్, జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు, లక్కు శేషు, గొల్ల డేవిడ్, తోట చిట్టిబాబు, కుక్కల సత్యనారాయణ, కే రాము, పి రామ్, బి సత్యనారాయణ, సురేంద్ర నగేష్ అనిల్ తదితరులు స్థానికులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వేగవరం వద్ద లారీలు ఢీ



జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మండలంలోని వేగవరం వద్ద మంగళవారం తెల్లవారు ఝామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు లారీలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వేగవరం స్పీడ్ బ్రేకర్స్ వద్ద ముందు లారీ సడన్ గా బ్రేక్ వేయడంతో మూడు లారీలు ఢీ కొనడం జరిగింది. అందులో ముందున్న లారీ వెళ్ళిపోగా మిగిలిన రెండు లారీలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. అందులో మధ్యలో ఉన్న డ్రైవర్ కు తీవ్ర గాయాలు కాగా అతనిని జంగారెడ్డిగూడెంలోని ప్రైవేటు ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు. డ్రైవర్ ది మండలంలోని లక్కవరంనకు చెందిన పరపతి రవిగా గుర్తించారు. జంగారెడ్డిగూడెం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## గణిత ఆనంద్ ప్రసాద్ ఆధ్వర్యంలో జీకే చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: సామాజిక సేవ హృదయా నికి సంబంధించిన అంశం అని నిస్వార్ధతతో కూడిన పారదర్శక సేవ దాతలను స్పందింప చేస్తుందని ఈ దిశగా సేవా రంగంలో రాణిస్తు ఎందరికో స్పూర్తి గా నిలిచిన గణిత ఆనంద్ ప్రసాద్ సారధ్యంలో జీకే చారిటబుల్ ట్రస్ట్ ఆదర్శంగా నిలవాలని పట్టణ ప్రముఖులు మల్లాది సీతారామారావు (ఎం ఎస్ ఆర్) అన్నారు. జంగారెడ్డిగూడెం రోటరీ హాలులో సోమవారం సాయంత్రం గణిత ఆనంద్ ప్రసాద్ నిర్వహణలో చావా రమేష్ బాబు సభాధ్యక్షులుగా జీకే చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఎమ్మెస్సార్ సంస్థ బ్యానర్ ను ఆవిష్కరించి ప్రసంగించారు. కరుణతో సేవ అంశంతో కూడిన లోగోను చామర్తి శ్రీ రాములు ఆవిష్కరించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గణిత ఆనంద్ ప్రసాద్,కార్యదర్శిగా చావా రమేష్ బాబు,కోశాధికారిగా గణిత పద్మశ్రీ,సభ్యులుగా తెలంగరపు ఆనంద్ కుమార్,ఈదుపల్లి కనకమహాలక్ష్మిలతో కూడిన కార్యవర్గమును పరిచయం చేసి ట్రస్టు స్థాపిత లక్ష్యాలను ఆనంద్ ప్రసాద్ వివరించారు,సమావేశంలో కోరా



నాగేశ్వరరావు,కొండపల్లి కేశు బాబు,గుమ్మడి హరికృష్ణ ప్రసాద్, దాకా రపు కృష్ణ,తెలగరపు జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో ప్రముఖులు వలవల తాతాజీ, కొల్లేపార ఆనంద్,అల్లూరి రామకృష్ణ,తుట్టగుంట మధు కుమార్ ,కొండపల్లి పండు, రుద్రరాజు శ్రీనివాసరాజు, పెనుమర్తి సురేష్ బాబు,తదితరులు ప్రసంగించారు. చావా రమేష్ బాబు పుట్టినరోజు వేడుకలను జీకే ట్రస్టు నిర్వహించి, సత్కరించారు. కాగా కొండపల్లి కేసు బాబు,కోరా నాగేశ్వరరావు,స్వర్గీయ పెమ్మరాజు వెంకట నాగ మౌళి కుటుంబం తనో ఐదు వేలు విరాళంగా అందజేశారు.

## గిరిజన ప్రాంతాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలో ఉన్న గిరిజన ప్రాంతాల అభివృద్ధికై సహకరించాలని రాష్ట్ర గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. మల్లికార్జున నాయక్ ను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కోరారు. రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ గిరిజన శాఖ ముఖ్య కార్యదర్శిని కలిసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి తగిన నిధులు విడుదల చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చింతలపూడి నియోజకవర్గంలో అనేక గిరిజన గ్రామాలు ఉన్నాయని,వాటిలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని కోరారు.



## మద్దిని దర్శించుకున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త: మండలంలోని గుర్వాయిగూడెంలో ని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారిని మంగళవారం కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరి స్వామి వారిని దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానమునకు వివిధ సేవల, విరాళాల ద్వారా రూ. 1,27,873 సమకూరింది. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును అర్చకులు, కార్యనిర్వహణ అధికారిణి ఆర్.వి.చందన ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,సత్కరించారు.



## నేడు జంగారెడ్డిగూడెం సొసైటీ కమిటీ ప్రమాణ స్వీకారం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (ఏపీసిఎస్) సొసైటీ అధ్యక్షులుగా మానికల నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం ఈనెల 20వ తేదీ బుధవారం ఉదయం 9:30 గంటలకు స్థానిక సొసైటీ కార్యాలయం వద్ద జరుగుతుందని పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొంటున్నారని తెలిపారు.

## జాతీయ ఐక్యతా అవార్డ్ ను అందుకున్న డా తిరువీధుల రాజరాజేశ్వరి

పాలకొల్లు-ప్రభాతవార్త :పాలకొల్లు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ కళాశాల(స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపాల్ డా. తిరువీధుల రాజరాజేశ్వరి తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ నుండి నేషనల్ యూనిటీ అవార్డ్ (జాతీయ ఐక్యతా అవార్డ్ ) -2025 ను అందుకున్నారు. హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియం లో జరిగిన అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాలలో ఈ అవార్డ్ అందుకున్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవ ముగింపు ఉత్సవాల సభకు తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ జాతీయ కార్యదర్శి డా. ఉదయశ్రీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ విధాన పరిషత్ మాజీ డిప్యూటి ఛైర్మన్ యం యల్ సి డా బండ్ల ప్రకాష్ ,ఆత్మీయ అతిథులుగా యం యల్ సి మక్కన సింగ్ రాజ్ ఠకూర్, తెలంగాణ విధాన పరిషత్ సభ్యులు బొగ్గరపు దయానంద గుప్త, ప్రముఖ విద్యావేత్త కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ




సందర్భంగా డా బండ్ల ప్రకాష్ మాట్లాడుతూ సామాజిక సేవారంగంలో తనదైన ముద్ర వేసిన డా తిరువీధుల రాజరాజేశ్వరికి అవార్డ్ ప్రకటించటం చాలా ఆనందంగా ఉందన్నారు.

## సొసైటీల్లో స.హ చట్టంపై అవగాహన కార్యక్రమం

పెనుమంట్ర-ప్రభాతవార్త : మండలంలోని కొయ్యేటిపాడు, వెలగలేరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో సమాచార హక్కు చట్టంపై మంగళవారం అవగాహన సదస్సు అనంతరం ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సహ చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల కార్యకలాపాలు గురించి దరఖాస్తు ద్వారా మనకు కావలసిన సమాచారాన్ని నిర్దిష్ట సమయంలో పొందవచ్చు అన్నారు. ఇది ప్రభుత్వ కార్యకలాపాల్లో జవాబుదారీతనాన్ని, అవినీతి నిర్మూలనకు, ప్రజాస్వామ్య మనుగడకు దోహదపడుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్ పర్సన్ లు పాల భోగేశ్వరరావు, నాగేశ్వరరావు, మల్లిడి మీరా రెడ్డి, చిర్లా నాగేశ్వర్ రెడ్డి, సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న భీమవరంలో 5 వేల ఉచిత వినాయక ప్రతిమలు పంపిణీ

భీమవరం ఆగష్టు 19 ప్రభాతవార్త: ప్రజలందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణాన్ని రక్షించడంలో భాగస్వాములు కావాలని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే అంజిబాబు నివాసంలో ఈనెల 23వ తేదీన భగవాన్ ప్లాజా వద్ద జైత్ర బిజ్ సొల్యూషన్స్ (భీమవరం డాట్ కామ్) అధ్వర్యంలో 5 వేల ఉచిత వినాయక ప్రతిమల పంపిణీ బ్రోచర్ విగ్రహ ప్రతిమను ఎమ్మెల్యే అంజిబాబు ఆవిష్కరించారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో 13 ఏళ్లుగా ఉచిత వినాయక ప్రతిమలను అందించడం అభినందనీయమని అన్నారు. ఈనెల 27న జరిగే వినాయక చవితి పండుగను ప్రజలందరూ సుఖసంతోషాలతో జరుపుకోవాలన్నారు. రసాయనాలతో చేసిన



విగ్రహాల్లో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వినియోగంతో పర్యావరణానికి పెను నష్టం వాటిల్లోందన్నారు. ప్రజలు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలన్నారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, అరసవల్లి సుబ్రమణ్యం, యర్రంశెట్టి శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక పరురాలు రమణమ్మ సేవలు ఎనలేనివి

భీమవరం ఆగష్టు 19 ప్రభాతవార్త: ఆధ్యాత్మిక పరురాలు ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు ఆదర్శ మూర్తి బిజెపి యువ మోర్చా అధ్యక్షులు అల్లూరి సాయి దుర్గరాజు మాతృమూర్తి అల్లూరి రమణమ్మ ప్రధమ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొవ్వాడ గ్రామంలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించారు. రైల్వే జెడ్ఆర్ యుసీసీ మెంబర్ కోరా రామ్మూర్తి మాట్లాడుతూ ఉమ్మడి వ్యవస్థలో అటు పెద్దలను ఇటు పిల్లలను కుటుంబ సభ్యులను భర్త కోదండ రామరాజు ఆశయాలకు అనుగుణంగా రమణమ్మ వ్యవహరించారని నివాళులర్పించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలకు రమణమ్మ చేసిన సేవలు ఎనలేనివని, తల్లి పేరిట విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందించడం గొప్ప



విశేషమని అన్నారు. అనంతరం కొవ్వాడ జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు నిఘంటువులు, విద్యా సామాగ్రిని, వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు అందించారు. కార్యక్రమంలో రమణమ్మ కుమారులు అల్లూరి సాయి దుర్గరాజు, విజయలక్ష్మి, గాదిరాజు వెంకటేశ్వర రాజు, అరసవల్లి సుబ్రమణ్యం, అడబాల శివ, పులపర్తి వెంకటేశ్వరరావు, తోట గంగరాజు, అల్లూరి శివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రతకు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి,

### ఎస్ ఐ క్రాంతి కుమార్

జీలుగుమిల్లి, ఆగస్టు-19, ప్రభాతవార్త: మహిళలు డౌన్లోడ్ చేసుకోవాలని జీలుగుమిల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు. మండలంలోని స్వర్ణ వారి గూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలో నిర్వాసితులకు శక్తి యాప్ గురించి జీలుగుమిల్లి సి ఐ బి వెంకటేశ్వరరావుతో కలసి అవగాహన ఆయన మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటే ఈ యాప్ ను ఉపయోగించడం ద్వారా దగ్గరలోనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందుతుందని తెలిపారు. తద్వారా పోలీసులు సహకారం బాధితులకు వెంటనే అందుతుందన్నారు. అందుకోసం శక్తి యాప్ ను ప్రతి ఒక్క మహిళ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అంతేకాకుండా మొబైల్ ఉపయోగించేటప్పుడు



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, ఫోన్ లలో మాట్లాడడం చేయవద్దని తెలిపారు. ఓటిపిల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## రైతులకు ఎరువులు కొరతను నివారించాలి -ఈ భూషణం,

జీలుగుమిల్లి, ఆగస్టు-19, ప్రభాతవార్త: రైతులకు ఎరువులు కొరత లేకుండా నివారించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు ఈ భూషణం ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల్ల అన్ని రకాల పంటలకు ఎరువులు మరియు పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు. రైతులు వరి, మొక్కజొన్న, వేరు శెనగ, పత్తి పంటలు వేసిన రైతులు కు సకాలంలో మందులు అందుబాటులో లేకపోవడం వలన రైతులు చాలా నిరాశతో ఉన్నారని అన్నారు. ముఖ్యంగా యూరియా కొరత రైతులను బాగా వేధిస్తుందన్నారు. యూరియా కొరత వల్ల రైతన్నలు ప్రైవేట్ ఎరువులషాపుల వద్ద



ఎరువులు అధిక రేట్లకి కొనుగోలు చేయవలసిన దుస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత లేకుండా రాకుండా జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## లైన్స్ క్లబ్-ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం.

అత్తిలి -ఆగస్టు 19( ప్రభాత వార్త): అత్తిలి మండలం ఉరదాళ్ళ పాలెం గ్రామమలో అత్తిలి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో నిడదవోలు ఆర్ ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి సహకారం తో ఉచిత మెగా ఐ క్యాంప్ నిర్వహించారు.. క్యాంప్ బి ను వంక రాజకుమారి ప్రారంభించారు. లయన్స్ మాజీ గవర్నర్ క ఎం.బాపూజీరావు ఆర్థిక సహాయంతో క్యాంప్ నిర్వహించారు.. ఈ క్యాంప్ లో 135 ని పరీక్ష చేయగా 18 మంది ఆపరేషన్లకు ఎంపికయ్యారు. 35 మందికి కళ్ళజోళ్లు ఇచ్చారు.. 26 మందికి ప్రత్యేక చికిత్స ని మిత్తం నిడదవోలు ఐ హాస్పిటల్ కు రిఫర్ చేసారు. అత్తిలి లయన్స్ క్లబ్ అధ్యక్షులు శిరగాని నాగేశ్వరరావు, కార్యదర్శి చిట్టాల బాల మురలి కృష్ణ, కోశాధికారి వర్ధినీది వెంకట శివ, జోనల్ చైర్ పర్సన్ పట్నాల వేంకటేశ్వర రావు ,ఉలుసు భాస్కరరావు , దాసం బాబ్జీ, యాతం



రాంబాబు,శింగంశెట్టి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. 18 నెలల పాప కుసంపూడి సాద్వికకు హార్ట్ ఆపరేషన్ నిమిత్తం క్లబ్ సభ్యులు ఇతరులు కలసి వంక రాజకుమారి చేతుల మీదుగా 77 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా...
ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, పెదపాడు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా...
ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించవలెను.
ఫోన్: 9704502377

## కోర్టులలో ఉద్యోగాలకు పరీక్షల తేదీ ఖరారు

అభ్యర్థులు సదరు విషయాన్ని పరిశీలించి పరీక్షా సమయానికి 15 ని.ల ముందుగానే పరీక్షా కేంద్రంలోనికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటుగా తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డును తీసుకురావాలన్నారు. స్టెనోగ్రాఫేర్ గ్రేడ్-3, టైపిస్ట్, కాపీయిస్ట్ మరియు డ్రైవర్ పోస్టులకు కంప్యూటర్ పరీక్షలతో పాటు నైపుణ్యం పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విభిన్న ప్రతిభావంతులకు వారి విజ్ఞప్తి మేరకు స్క్రైబ్ ని ఏర్పాటుచేయడం జరుగుతుందని, వారిని నిర్దేశించిన సమయం కన్నా 30 ని.లు అదనపు సమయం ఇవ్వడం జరుగుతుందన్నారు. హాల్ టికెట్ డౌన్లోడ్ లో సాంకేతిక సమస్యలు, తదితర సమస్యల పరిష్కారం కోసం అభ్యర్థుల కోసం 0863-2372752 ఫోన్ నెంబర్ తో హెల్ప్ లైన్ ఏర్పాటుచేయడం జరిగిందని, helpdesk.hc.ap.aij.gov.in మెయిల్ కి తెలియజేవచ్చన్నారు. పరీక్షల నిర్వహణకు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి ప్రతీ పరీక్షా కేంద్రానికి ప్రత్యేక అధికారిని, సాంకేతిక సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్త్ ఏర్పాట్లు చేయాలనీ పోలీసు శాఖ అధికారులను, పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. , పరీక్షల కేంద్రాలకు అవసరమైన రవాణా సౌకర్యాలు ఏర్పాటుచేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్, ప్రభృతులు పాల్గొన్నారు.

## జిల్లాలో సరిపడా ఎరువుల లభ్యత ఉంది

ఏలూరు, ఆగష్టు, ప్రభాతవార్త :జిల్లాలో సరిపడా ఎరువుల నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరత లేదన్న విషయాన్నీ ప్రతీ రైతుకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. ఎరువుల లభ్యత, అన్నదాతా సుఖీభవ అంశాలపై జిల్లాలోని వ్యవసాయాధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుత వ్యవసాయ సీజన్ కు అవసరమైన ఎరువులు, డిఏపి నిల్వలు ఉన్నాయని, ఎటువంటి కొరతా లేదన్న విషయాన్నీ గ్రామా స్థాయిలోని వ్యవసాయాధికారులు రైతులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో ఎరువులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, ఎవరైనా డీలర్లు ఎరువులను బ్లాక్ మార్కెటింగ్ చేసినా, అధిక ధరలకు అమ్మినా వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. అన్నదాతా సుఖీభవ పథకంలో పెండింగ్ ఉన్న రైతుల ఈ కెవైసి వెంటనే పూర్తిచేయాలని, రైతులనుండి అందిన అభ్యంతరాలపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వెబ్ లాండ్ లో తప్పుగా నమోదు అయిన ఆధార్ రైతులు పేరు సరిచేయడం మరియు చనిపోయిన రైతుల భూమి వారి కుటుంబంలో మ్యూటేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించి అర్హత కలిగిన ప్రతీ రైతుకు అన్నదాత సుఖీభవ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావే శం.

అత్తిలి- ఆగస్టు 19( ప్రభాత వార్త): అత్తిలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం జరుగుతుందని ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఎంపీపీ మక్కా సూర్యరావు అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు సర్పంచులు, అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.


## ఆధార్ మొబైల్ క్యాంపులు

అత్తిలి-ఆగస్టు 19( ప్రభాతవార్త ): అత్తిలి మండలంలో ఆధార్ మొబైల్ క్యాంపులను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆరు సంవత్సరాల లోపు పిల్లలకుఆధార్ సీడింగ్ చేయించాలని కోరారు. 19న ఆరవల్లి, స్కి %శ్రీ%న్నెర పురం, 20న ఉనికిలి, కంచుమర్రు, ఈడూరు, 21న లక్ష్మీనారాయణ పురం, మంచిలి పాలూరు,22న మంచిలి, కొమ్మర గ్రామాలలో మొబైల్ క్యాంపులు జరుగుతాయని తెలిపారు. 28న అత్తిలి, తిరుపతిపురం 29న ఊరదళ్ల పాలెం,అత్తిలి 30న గుమ్మంపాడు, పాలి, కె.ఎస్ గట్టు గ్రామాల్లో ఆధార్ నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# ఫోటోగ్రాఫర్లును ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

## - ఫోటోగ్రాఫర్ల యూనియన్ నేత రామారావు

**చాట్రాయి, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఫోటోగ్రాఫర్లను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని చాట్రాయి మండల ఫోటోగ్రాఫర్ల యూనియన్ అధ్యక్షుడు సవరం రామారావు కోరారు. ఫోటోగ్రాఫర్లు యూనియన్ సభ్యులు మొత్తం సంఘటితంగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. మంగళవారం ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం సందర్భంగా చాట్రాయి సెంటర్లో ర్యాలీ నిర్వహించి అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్లు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం సబ్సిడీపై రుణాలు మంజూరు చేసి ఫోటోగ్రాఫర్లను ఆదుకుంటే ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఫోటోగ్రాఫర్లు ఏ ఒక్కరికైనా ఇబ్బంది వస్తే అందరం కలిసికట్టుగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇందుకోసం ప్రతి నెల ఫోటోగ్రాఫర్లు అంతా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసుకోవడం మంచిది అనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు. దీనివల్ల ఇబ్బందుల్లో ఉన్న సాటి ఫోటోగ్రాఫర్ ను ఆర్థికంగా ఆదుకునేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. మండలంలోని అందరు ఫోటోగ్రాఫర్లు ప్రతి నెల సమావేశం అయి సమస్యలు చర్చించుకుని పరిష్కార దిశగా పయనించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గమిడిమిల్లి ప్రభాకర్, సెక్రటరీ రిబ్బు సుమన్, కోశాధికారి



లింగోజి మురళి, సీనియర్ ఫోటోగ్రాఫర్ షణ్ముఖ మరియు సోమిశెట్టి శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులుగా కాగా ఇజ్జిగిరి కేశవ, కాళంగి శ్రీనివాసరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో


### శ్రీ అభయాంజనేయ స్వామి దర్శనం,



పెనుమంట్ర ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు జెడ్ వంతెన దగ్గర కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామిని వానర సైన్యంతో తమలపాకులు, గులాబీలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. స్వామి వారికి శుభదినం మంగళవారం కావడంతో అభయాంజనేయ స్వామి వారిని తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. అర్చకులు విజయ గోపాలచార్యులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ అలంకరణ సహకరించిన కమిటీ సభ్యులకు భక్తులకు కర్రీ అచ్యుత రామారెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వరిలో మురుగునీరుని బయటకు పంపించాలి,

### ఏవో దేవి స్వరూప



పెనుమంట్ర-ప్రభాతవార్త :అధిక వర్షాలు వల్ల నీట మునిగిన పంట పొలాల నుండి మురుగు నీటిని కాలువల ద్వారా బయటకు పంపించాలని మండల వ్యవసాయ అధికారి దేవి స్వరూప తెలిపారు. మంగళవారం ఆమె మండలంలోని నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 443 ఎకరాలను వరి పంట నీట మునిగిందని తెలిపారు. నీరు బయటకు పంపిన తర్వాత ఎకరాకు 20 కిలోల యూరియా, 10 కిలోల మ్యూరిట్ ఆఫ్ పొటాష్ ను బూస్టర్ డోస్ గా వెయ్యాలన్నారు. మరిన్ని వివరాలకు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల వి ఏ ఏ లను సంప్రదించాలని కోరారు.

# ఈనెల 25 న ఉపాధ్యాయుల ధర్నా

నూజివీడు, ఆగస్టు19 ప్రభాతవార్త: సమస్యలు పరిష్కరించాలని, పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ, ఉపాధ్యాయులు ఈ నెల 25వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు పోలవరం మంగళవారం పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు, అర్హులైన ఉద్యోగులకు జీ.వో.57 ప్రకారం పాత పింఛన్ విధానం అమలు చేయాలని కోరుతూ ఈనెల 25న విజయవాడలో మహా ధర్నా చేపడుతున్నట్లు డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల ఫోరం పిలుపునిచ్చింది. నూజివీడు లోని స్థానిక ఎస్సార్ ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ధర్నా గోడ పత్రిక ఆవిష్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాలనాపరమైన విధానాల కారణంగా పోస్టింగ్ ఆలస్యమైన ఉపాధ్యాయులు ఉద్యోగులకు పాత పింఛను విధానం వర్తింప చేయాలన్నారు .ఈ విషయమై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ధర్నా కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ మేరకు ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని సంఘాల ఉద్యోగ ఉపాధ్యాయులు విధిగా హాజరై ధర్నా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2003 ఫోరం జిల్లా కన్వీనర్ బొల్లిగర్ల శ్రీనివాసరావు యు.టి.ఎఫ్ నాయకులు జి. వెంకటేశ్వరరావు ,బాబురావు,పద్మకిషోర్, రాంబాబు డి. పి .ఆర్ .యు నాయకులు వి .ఎస్ .ఆర్ ప్రసాద్, జి. నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్ , డి .టి .ఎఫ్ నాయకులు ఎస్ .వి. శ్రీనివాసరావు, బి. వెంకటేశ్వరరావు ఎస్ .టి. యు , నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎం. శ్రీనివాసరావు తదితర నాయకులు, 2003 డీఎస్సీ ఫోరం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# 'మురళీనాయక్' పాత్ర పోషించడం నా అదృష్టం



**తెలుగు** సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది దేశం గర్వపడే సినిమా అవుతుందిఖి అన్నారు హీరో గౌతమ్ కృష్ణ. విషాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై గౌతమ్ కృష్ణ కథానాయకుడిగా కే సురేష్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్ లో ఈ సినిమాని అనౌన్స్ చేశారు.

ప్రెస్ మీట్ లో హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ,జై భారత్ జై మురళి నాయక్. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ఇది ఒక రియల్ హీరో కథ. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఇప్పటివరకు ఒక్క తెలుగు సైనికుడు మీద కూడా బయోపిక్ రాలేదు. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. నా గత సినిమా సోలో బాయ్ రిలీజ్ అయినప్పుడు మురళి నాయక్ ఫ్యామిలీని పిలిచి వారితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడుతున్నప్పుడు మురళి నాయక్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను.

మురళి భారత సైన్యానికి సేవలందించాలనే కళ లక్ష్యంతో ఆర్మీలో చేరారు. మురళి నాయక్ లాంటి ఎంతోమంది సైనికులు బోర్డర్లో పోరాటం చేయడం వల్లే మనం ఇక్కడ మనం ఆనందంగా ఉండగలుగుతున్నాం. మురళి కథ ప్రపంచానికి తెలియాలి. ఆపరేషన్ సింధూరం మన దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. అలాంటి ఒక వార్ లో పాల్గొని వీరమరణం పొందిన మురళి నాయక్ కథ ప్రపంచానికి తెలియాలి. ఇంత పవర్ఫుల్ సబ్జెక్టు నాకు చెప్పే అవకాశం రావడం నా అదృష్టం. మురళి పేరెంట్స్ ని కలిసాము. వారు ఏమి ఆలోచించకుండానే కచ్చితంగా మీరు ఈ కథని చెయ్యండి అని చెప్పారు. మాకు ఎలాంటి ఆశ లేదు. మా అబ్బాయి జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూపించండి. ఈ దేశానికి పరిచయం చేయించండని చెప్పారు. మురళి గురించి తెలిసింది ఒక్క శాతమే. ఆయన కథను చెబుతుంటే నాకు కన్నీళ్లు ఆగలేదు. అలాంటి గ్రేట్ స్టోరీ ని ప్రజెంట్ చేయాలని మేము అనుకుంటున్నామ. దానికి మీ ప్రతి ఒక్కరు సపోర్టు కావాలి. ఇది నార్మల్ సబ్జెక్ట్ కాదు. మురళి నాయక్ రియల్ హీరో ఈ సినిమాని గ్రాండ్ స్కేల్లో తీయడానికి ముఖ్య కారణం నిర్మాత కె సురేష్ బాబు . మురళి నాయక్ నార్మల్ పర్సన్ కాదు. ఆయన సినిమా కూడా మామూలుగా ఉండకూడదు.

చాలా అద్భుతంగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో తీయడానికి పూర్తి సహకారం ఉంటుందని సురేష్ బాబు గారు ముందుకు వచ్చారు. అందుకు ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సినిమాలు చాలా బిగ్ అండ్ గ్రాండ్ స్కేల్లో నిర్మిస్తున్నారు. మురళి నాయక్ పేరెంట్స్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇది ఒక కేవలం సినిమా మాత్రమే కాదు. దేశం గర్వపడే ఒక ఎమోషన్.

నిర్మాత కే సురేష్ బాబు మాట్లాడుతూ,అందరికీ నమస్కారం. ఇది సినిమా కంటే ఇండియన్ ఎమోషన్. మురళి నాయక్ జీవితం అందరికీ ఇన్స్పిరేషన్. ఆయన దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ఈ కథ, ఈ సినిమా అందరూ గర్వపడేలా ఉంటుంది. మురళి నాయక్ జీవితాన్ని తనపైకి అద్భుతంగా తీసుకురావడానికి మేము ప్రయత్నిస్తున్నాం. పాన్ ఇండియా లెవెల్ లో ఈ సినిమాని నిర్మిస్తున్నాం.మురళి నాయక్ తండ్రి మాట్లాడుతూ, భారత్ మాతాకీ జై, మురళి ఆపరేషన్ సింధూర్లో విరోచితంగా పోరాడారు. గౌతమ్ బాబు మురళి గురించి మంచి మూవీ తీయాలి. భారతీయులందరికీ గుండెల్లో నిలిచిపోవాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా తీయడానికి మురళి నాయక్ తల్లిదండ్రులుగా మేము అంగీకరిస్తున్నాము. మురళి పాత్రలో గౌతం బాబుని చూడడం మురళి తల్లిదండ్రులుగా మేము చాలా సంతోషపడుతున్నాం.

ఈ సినిమా పెద్ద విజయం కావాలని కోరుకుంటున్నాను. జైహింద్ మురళి నాయక్ తల్లి మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మురళి ఆర్మీలో జాయిన్ కావాలని కలలు కన్నాడు. భారత్ కి సేవ చేయాలని వెళ్ళాడు. చచ్చినా బ్రతికిన అక్కడే అనుకున్నాడు. తల్లిదండ్రులుగా మేము కూడా తనకి సపోర్ట్ చేశాము. గౌతమ్ కూడా నాకు కొడుకు లాంటి వాడే. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

# కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్



**ప్రతిష్ఠాత్మక** పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'లో ఎన్నడూ చూడని కొత్త లుక్ లో మెస్మరైజ్ చేయబోతున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. రామ్ చరణ్ పెద్దిలో నెవర్ బిఫోర్ లుక్‌తో మెస్మరైజ్ చేయడానికి రెడీ అయ్యారు. టాప్ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ కోసం స్పెషల్ కేర్ తీసుకొని సరికొత్త లుక్ లో ప్రెజంట్ చేయబోతున్నారు. రామ్ చరణ్ స్టైల్, స్వాగ్‌లో కొత్త బెంచ్‌మార్క్‌ను క్రియేట్ చేయనున్నారు.

రీసెంట్ గా స్టైలిస్ట్ ఆలీం హాకీం, రామ్ చరణ్ తో కలిసి దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రామ్ చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27, 2026న ఈ చిత్రం విడుదల కానుంది.

సినిమా

# 'అర్జున్‌చక్రవర్తి'లాంటి సినిమా ఇంతవరకు రాలేదు

ఖచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది: నిర్మాత శ్రీని గుబ్బల విజయ రామరాజు టైటిల్ రోల్ పోషించిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాని నిర్మాత శ్రీని గుబ్బల నిర్మించారు. ఇప్పటికే ఈ సినిమాకు 46 ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ వచ్చాయి. ఇటివలే రీలీజైన టీజర్, సాంగ్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నిర్మాత శ్రీని గుబ్బల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మీ నేపథ్యం గురించి?**

మాది వెస్ట్ గోదావరి తణుకు. మా నాన్న గుబ్బల రామారావు సోషల్ వర్కర్. నేను యుఎస్ వెళ్లి 18 ఏళ్ళు అవుతుంది. నాకు మొదటి నుంచి క్రియేటివిటీ పై ఆసక్తి ఉంది. మేం సాఫ్ట్వేర్ లో కూడా క్రియేటివ్ వర్క్ చేస్తుంటాం. క్రియేటివిటీ మీద ఇష్టం డెవలప్ అవుతూ అలా సినిమాల్లోకి రావడం జరిగింది.

**ఈ ప్రాజెక్టు ఎలా స్టార్ట్ అయింది?**

మా కజిన్ ద్వారా డైరెక్టర్ విక్రాంత్ పరిచయమయ్యారు. ఆయన చెప్పిన కథ చాలా నచ్చింది. ఒక ఆరు నెలలు ట్రావెల్ అయిన తర్వాత ప్రాజెక్ట్ ని స్టార్ట్ చేయాలనుకుని నిర్ణయించుకున్నాం. డైరెక్టర్ కి క్రియేటివ్ సైడ్ పూర్తిగా ఫ్రీహ్యాండ్ ఇచ్చాం.

**మీ తొలి సినిమాని స్పోర్ట్స్ డ్రామాగా తీసుకోవడానికి కారణం?**

క్రియేటివ్‌గా ఏదైనా కొత్తగా చేస్తున్నప్పుడు ఆ ఆనందం వేరుగా ఉంటుంది. కబడ్డీ బ్యాక్ డ్రాప్ లో ఇప్పటివరకు కొన్ని కథలు వచ్చాయి. అయితే ఈ సినిమాలో చూపిస్తున్నంత సీరియస్ గా ఇప్పటివరకు సినిమా రాలేదు. కచ్చితంగా ఒక బెంచ్ మార్క్ మూవీ అవుతుందని చాలెంజ్‌గా తీసుకుని సినిమా చేశాం.

**అర్జున్ చక్రవర్తి కథ గురించి చెప్పండి?**

నల్గొండలో కబడ్డీ ప్లేయర్ నాగులయ్య. అతనిని అర్జున్ అని కూడా పిలుస్తారు. ఆయన అద్భుతమైన ప్లేయర్. ఆయన జీవితంలో ట్రూ ఈవెంట్స్ 60, 40 ఫిక్షన్ తో ఈ కథని చేయడం జరిగింది.

# యూనివర్సిటీ పేపర్ లీక్ 22న రిలీజ్

**ఆగస్టు 22** న రిలీజ్ అవుతోన్న ఆర్ నారాయణ మూర్తి యూనివర్సిటీ పేపర్ లీక్

సినిమాలో అద్భుతమైన ఎమోషన్స్ వున్నాయి.. ప్రముఖ హాస్య నటులు పద్మశ్రీ బ్రహ్మానందంహాయిగా తలరా స్నానంచేసి నేత చీర కట్టుకున్న స్త్రీలా ఉన్న సినిమా యూనివర్సిటీ పేపర్ లీకేజ్..

అందరూ చూడాల్సిన సినిమా.. ప్రముఖ హాస్య నటులుపద్మశ్రీ బ్రహ్మానందం మాట్లాడుతూ, నలభై సంవత్సరాలనుండి నాకు తెలిసిన నారాయణ మూర్తి నిరంతరం ప్రజలు, ప్రజలు అందునా పేదవాళ్లు పేదవాళ్లు.వారు పడుతున్న కష్టాలు వారు పడుతున్న భాధలు.. నటుడుగా నటించడం కాకుండా ఒక మెసేజ్ అనేది ప్రపంచానికి ఇవ్వాలి అనేటటువంటి వ్యక్తి నారాయణ మూర్తి. నేను థియేటర్ లో ప్రివ్యూ లు చూసి చాలాకాలం అయ్యింది. ఈ సినిమా ఎందుకు చూడాలి అనుకున్నాను అంటేదర్శకుడు వేరు నిర్మాతవేరు టెక్నీషియన్స్ వేరు. ఆ 24శాఖల పని అంతా అవన్నికూడా ఒక్కడే కాడి మోసి తాను చెప్పాలనుకున్నది అద్భుతంగా సినిమా తీసి చూపించాలనుకుంటాడు ఎందుకు అంటే అది మీకోసం ప్రజలకోసం పేద ప్రజలకోసం . ఈ సినిమా చూస్తున్నంతసేపు నాకు అనిపించింది ఇందులో అద్భుతమైన ఎమోషన్ వుంది. తండ్రి కొడుకు, తండ్రి కూతురు.. ఆ తండ్రి చదివించి చదివించి ఆ తండ్రి చేసిన త్యాగం, అలాగే ఆ కొడుకు తండ్రి కోసం చేసిన త్యాగం ఇలాంటి ఎమోషన్స్ అన్నిటినీ ఒకచోటకు తీసుకొచ్చి, ఎంత దారుణంగా హ్యూమన్ ఎమోషన్ తో ఈ సొసైటీ ఆడుకుంటుందో చెప్పే ప్రయత్నం నారాయణ మూర్తి చేశారు.అవినీతి బంధుప్రీతి అలుముకున్న చీకటి బజారు అలుముకున్న ఈదేశం ఎటు దిగజారు అన్నాడు శ్రీ శ్రీ. 50 ఏళ్ల కిందట మాట అది. దాన్ని ఈరోజు మాములు మనుషులకు కూడా అందుబాటులో ఉండాలి అని కష్టపడి కష్టపడి సినిమా తీసాడు తనకోసం కాదు మీకోసం. తన ఈ చొక్కా ఈ ప్యాంట్ అదే అతని జీవితం. అది మీకు అంకితం..ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ:తెలుగు చలన చిత్ర పరిసరాల్లో ఒక కస్తూరి శివరావు గారు ఎరా చూసాము రమణారెడ్డి గారు రేలంగి ఎరా చూసాము అల్లు రామలింగయ్య ఎరా చూసాము పద్మనాభం, రాజబాబు గార్ల ఎరా చూసాము ఇపుడు బ్రహ్మానందం ఎరా చూస్తున్నాము. ఆయన మహానటుడు మహా జ్ఞాని. అన్నింటిని మించి మాస్టరు. అందుకే నా పేపర్ లీకేజ్ సినిమా లోగోను ఆయనచే ఆవిష్కరింపచేసుకొని సినిమా రెడీ అయిన తరువాత ఆయనను కలసి ఈ సినిమా చూసి నాలుగు మాటలు చెప్పాలని విజ్ఞప్తి చేశాను. ఇంత బిజీలో కూడా యూనివర్సిటీ సినిమా చూసి నన్ను ఆశీర్వదించి నాపై ప్రేమను చూపిస్తున్న బ్రహ్మానందంకి మీ అందరి సమక్షంలో శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. యూనివర్సిటీ పేపర్ లీక్ సినిమా ఆగస్టు 22 న రిలీజ్ చేస్తున్నాను మీరు చూడండి ఏమాత్రం బాగున్నా ఆదరించండి. మరిన్ని సినిమాలు తీసే శక్తిని ప్రసాదించండి అని అన్నారు.



నటీనటులు : ఆర్. నారాయణ మూర్తి, వైఎస్ కృష్ణేశ్వర్ రావు, తిరుపతి నాయుడు, విజయ్ కుమార్, పాటలు గద్దర్ జలదంకి సుధాకర్, వేల్పుల నారాయణ.మోటపలుకులు రమేష్,ఎడిటింగ్ మాలిక్‌కెమెరా బాబూరావు దాస్‌కథస్క్రీన్ ప్లే మాటలు సంగీతం దర్శకత్వం నిర్మాత ఆర్. నారాయణ మూర్తి

# 'లవ్‌యూ రా' ఘనంగా ఆడియో లాంచ్



**సముద్రాల** సినీ క్రియేషన్స్ బ్యానర్ మీద చిన్ను హీరోగా, గీతికా రతన్ హీరోయిన్‌గా సముద్రాల మంత్రయ్య బాబు, కొన్నిపాటి శ్రీనాథ్ ప్రజాపతి నిర్మాతలుగా రానున్న చిత్రం లవ్ యూ రా. ఈ మూవీకి ప్రసాద్ ఏలూరి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ఈవెంట్‌ను సోమవారం (ఆగస్ట్ 18) నాడు నిర్వహించారు. ఈ క్రమంలో 'ఏ మాయ చేశావే పిల్లా' 'వాట్సప్ బేబీ'యూత్ అబ్బా మేమ్మ,'దైవాన్నే అడగాల్తా అనే పాటలను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లోహీరో చిన్ను మాట్లాడుతూ,లవ్ యూ రానాకు మొదటి చిత్రం. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో మా వెన్నంటే నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రసాద్ ౧ నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చారు. 'లవ్‌యూ ర్హా ఆద్యంతం అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఉంటుంది. గీతిక పాత్రకు ప్రాణం పోశారు. కృష్ణ సాయి కారెక్టర్ అందరినీ నవ్విస్తుంది. చంద్ర శేఖర్ పాత్ర చాలా బాగా వచ్చింది. మా చిత్రంలో హారర్, కామెడీ, లవ్ ఇలా అన్ని అంశాలుంటాయి. ఈశ్వర్‌మాకు మంచి పాటలు ఇచ్చారు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. మీడియా సపోర్ట్ ఉంటేనే మాలాంటి వాళ్లు ఆడియెన్స్ వరకు చేరుకుంటాం. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ,లవ్ యూ రా చిత్రం సెప్టెంబర్ 5న రాబోతోంది. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలి. శ్రీనాథ్ చెప్పినట్టుగా ఈ మూవీ వందకు రెండొందల శాతం సక్సెస్ అవుతుంది. టీం అందరికీ ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరోయిన్ గీతిక మాట్లాడుతూ,లవ్‌యూ రా టీం అంతా కలిసి ఎంతో సరదాగా షూటింగ్ చేశాం. సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను. మా మూవీకి పని చేసిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నిర్మాత శ్రీనాథ్ ప్రజాపతి మాట్లాడుతూ, లవ్ యూ రా సినిమాను నేను చూశాను. నాకు చాలా నచ్చింది. అందుకే ఈ మూవీతో అసోసియేట్ అయ్యాను. ఎక్కడా కూడా కొత్త వాళ్లు ఈ మూవీని చేసినట్టుగా అనిపించదు. ఈ మూవీ కచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది. నేచర్‌లో తీసిన నేచురల్ మూవీ అని అన్నారు.

దర్శకుడు ప్రసాద్ ఏలూరి మాట్లాడుతూ, 'లవ్ యూ రా ' మా మూవీని చూసి మెచ్చుకున్న డిస్ట్రిబ్యూటర్ దయానంద్‌కి థాంక్స్. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. నాకు రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా స్ఫూర్తి. చిన్న చిత్రాల్ని కూడా మీడియా ఎంకరేజ్ చేస్తూనే ఉంటుంది. మా మూవీని మీడియా ప్రమోట్ చేయాలని, ఆడియెన్స్ వరకు రీచ్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.నటుడు కృష్ణ సాయి మాట్లాడుతూ,'లవ్ యూ రా'చిత్రం అందరినీ నవ్వించేలా ఉంటుంది. మా దర్శకుడు ఈ చిత్రం గురించి చాలా కష్టపడ్డారు. మా హీరో చిన్ను, హీరోయిన్ గీతిక చక్కగా నటించారు. మా సినిమాను సక్సెస్ చేయాలని ఆడియెన్స్‌ను కోరుకుంటున్నాను అని అన్నారు.

# అక్టోబర్10న శశివదనే : విడుదల



**రక్షిత్ అట్లూరి**, కోమలి ప్రసాద్ జంటగా గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్వీఎస్ స్టూడియోస్ బ్యానర్ల మీద అహితే జ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల నిర్మించినచిత్రం'శశివదన్షే . ఈమూవీకి సాయి మోహన్ ఉబ్బనదర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫీల్ గుడ్ వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కించిన 'శశివదనే' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్లు సోమవారం నాడు ప్రకటించారు.'శశివదనే' చిత్రాన్ని దసరా సీజన్‌లో అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ఓ అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్, మ్యూజిక్ ఎంత ప్రాముఖ్యం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సినపని లేదు. శశివదనే మూవీని మేకర్స్ ఓ దృశ్యకావ్యంగా మలిచారు. ఈ సినిమాకు అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం మేజర్ అస్సెట్ కానుంది. రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా నటించిన ఈ చిత్రంలో శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు నటించారు. అక్టోబర్ 10న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల కాబోతోంది. నటీనటులు : రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్, శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, జబర్దస్త్ బాబీ తదితరులు. సాంకేతిక బృందంబ్యానర్ : ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్వీఎస్ స్టూడియోస్, సమర్పణ : గౌరీ నాయుడు, నిర్మాతలు : అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల, దర్శకుడు : సాయి మోహన్ ఉబ్బన, సంగీత దర్శకుడు : శరవణ వాసుదేవన్, నేపథ్య సంగీతం :అనుదీప్ దేవ్, కెమెరామెన్ :శ్రీ సాయికుమార్ దారా, ఎడిటర్ : గ్యారీ బీహెచ్, కాస్ట్యూమ్ డిజైనర్ :గౌరీ నాయుడు, పీఆర్వో : ఫణి, నాయుడు (బియాండ్ మీడియా) మార్కెటింగ్ : విష్ణు తేజ పుట్టా, (క్రాస్ క్లిక్ మార్కెటింగ్ .

# లిటిల్ హార్ట్స్' ఈవెంట్‌లో అనిల్ రావిపూడి



.టీనేజ్ లైఫ్ లోని ఫన్నీ ఇన్సిడెంట్స్‌ను"లిటిల్ హార్ట్స్" మూవీలో లైవ్‌లీగా చూపించారు టీజర్ రిలీజ్ ఈవెంట్ లో బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి..90 మిడిల్‌క్లాస్ బయోపిక్ ఫేమ్ మౌళి తనుజ్, అంబాజీపేట మ్యారేజి బ్యాండు మూవీతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ శివానీ నాగరం లీడ్ రోల్స్ లో నటిస్తున్న మూవీ "లిటిల్ హార్ట్స్". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్ ప్రొడక్షన్ బ్యానర్ పై దర్శకుడు సాయి మార్తాండ్ రూపొందించారు. 90 మిడిల్ క్లాస్ బయోపిక్ ఫేమ్ డైరెక్టర్ ఆదిత్యహాసన్"లిటిల్ హార్ట్స్"మూవీకి నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమా కంటెంట్ నచ్చి నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి సెప్టెంబర్ 12న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర టీజర్ ను బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈటీవీ విన్ నుంచి నితిన్ మాట్లాడుతూ అనగనగా, ఎయిర్, కనకమహాలక్ష్మి హ్యాట్రిక్ సక్సెస్ తర్వాత ఈటీవీ విన్ నుంచి వస్తున్నచిత్రమిది. థియేటర్స్ లోమీరుఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేసేలా సినిమా ఉంటుంది. థియేటర్స్ లో ఒకసారి చూస్తే మళ్లీ చూడాలని అనుకుంటారు. "లిటిల్ హార్ట్స్" ను థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్న బన్నీవాస్, వంశీ నందిపాటి కి థ్యాంక్స్ అన్నారు.మ్యూజిక్ డైరెక్టర్ సింజిత్ యెర్రమల్లి మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్" టీమ్ అందరికీ బెస్ట్ విశెస్ అందిస్తున్నా. ఒక మంచి మూవీ చేశామనే నమ్మకంతో మేమంతా ఉన్నాం. ఈ సినిమాను థియేటర్స్ లో చూసి ఆదరించండి అన్నారు. డైరెక్టర్ సాయి మార్తాండ్ మాట్లాడుతూ 2గంటల 3 నిమిషాల సినిమా చాలా బాగా వచ్చింది. థియేటర్స్ లో బాగా ఎంజాయ్ చేస్తారు. మంచి ప్రయత్నం చేశామని నమ్మకంతో మేమంతా ఉన్నాం. అన్నారు. నటుడు రాజీవ్ కనకాల మాట్లాడుతూ "లిటిల్ హార్ట్స్"" ఈ సినిమాలో నాకొక కొత్త తరహా క్యారెక్టర్ లో నటించే అవకాశం దక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను తప్పకుండా చూడాలని కోరుతున్నాననిఅన్నారు. ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి మాట్లాడుతూ, మా "లిటిల్ హార్ట్స్" సినిమా టీజర్ లాంఛ్ చేసేందుకు వచ్చిన బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడికి థ్యాంక్స్. ఆయన మంచి సినిమాలు చేయడమే కాదు.అందరికీ రీచ్ అయ్యేలా ఎలా ప్రమోట్ చేయాలో చేసి చూపించారు."లిటిల్ హార్ట్స్" సినిమా చూసి మీరంతా థియేటర్స్ లో కడుపునొప్పి పుట్టేలా నవ్వితే వాళ్లకు కడుపునొప్పి తగ్గేందుకు మెడిసిన్స్ ఫ్రీగా ఇస్తాం. సెప్టెంబర్ 12న మా మూవీని థియేటర్స్ లో తప్పకుండా చూడండి. అన్నారు. ప్రేక్షకులు తప్పకుండా ఆదరణ చూపిస్తారు. శివానీ బిజీ హీరోయిన్ అవుతోంది. రాజీవ్ ఈ అల్లరి కొడుకును భరించే తండ్రిగా ఆకట్టుకునేలా నటించారు. ఈటీవీ విన్ సాయి, నితిన్‌కు నాఅభినందనలు, మంచి కంటెంట్ తీసుకొస్తున్నారు.మంచి కంటెంట్ థియేటర్స్ లోకి రావాల్సిన అవసరం ఉంది. మీరు వీలైనన్ని ఎక్కువ మూవీస్ థియేటర్స్ కు తీసుకురావాలని కోరుతున్నా. వంశీ కి, బన్నీవాస్ కి కంగ్రాట్స్ చెబుతున్నా, వాళ్లు ఈ మూవీతో హిట్ కొట్టినట్లే. అన్నారు.

నటీనటులు మౌళి తనూజ్, శివానీ నాగరం, రాజీవ్ కనకాల, ఎస్ ఎస్ కాంచి, అనిత చౌదరి, సత్య కృష్ణన్, తదితరులు.

# ఎప్పటికి గుర్తుండిపోతుంది

నిర్మాత విజయ్ డొంకాడ



'పరదా' ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా అవుతుంది. ఆడియన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అందిస్తుంది: నిర్మాత విజయ్ డొంకాడ సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరద్దా అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి.

'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత విజయ్ డొంకాడ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఎఈ కథని టేకాఫ్ చేయడానికి కారణం?**

డైరెక్టర్ ప్రవీణ్ నాకు సినిమాబండి నుంచి తెలుసు. ఆనంద మీడియా బ్యానర్ పెట్టిన తర్వాత మేము దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఒక సినిమా చేయాలనుకున్నాం. కానీ కొన్ని కారణాల వలన అది కుదరలేదు. అయితే ఈ బ్యానర్‌లో తొలి సినిమాగా ఒక గుర్తుండిపోయే కథ చెప్పాలని భావించాము. అప్పుడు ప్రవీణ్ పరదా ఐడియా చెప్పారు. చాలా నచ్చింది. తప్పకుండా ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కమర్షియల్‌గా ఎంత చేస్తుందనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. కథగా మాత్రం నాకు చాలా బాగా నచ్చింది. తెలుగులో చాలా కొత్త అటెంప్ట్ అవుతుంది.

**ఇది నిజంగా జరిగిన కథ?**

కాదండి. పరదా ఫిక్షనల్ స్టోరీ. అయితే ఈ కథ మొదలవడానికి ఒక ట్రూ ఇన్స్పిరేషన్ ఉంది. అయితే అది ఏంటి అనేది ఇప్పుడే రివిల్ చేయడం లేదు. మీరు సినిమాలో చూసినప్పుడు తెలుస్తుంది.

**ఈ కథలో అనుపమని తీసుకోవాలని ఆలోచన ఎవరిది?**

నేను, డైరెక్టర్ కలిసి తీసుకున్న నిర్ణయం.ఈ కథ అనుకున్నప్పుడే అనుపమ పర్ఫెక్ట్ ఆప్ట్‌గా ఉంటుందని మేమిద్దరం అనుకున్నాం. అనుపమ కథ విన్న వెంటనే ఓకే చెప్పారు. కథ వినగానే చాలా కనెక్ట్ అయ్యారు. ఫస్ట్ కాపీ చూసి ఈ సినిమా తన కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుందని చాలా ఎమోషనల్ అయ్యారు. చాలా ఓన్ చేసుకొని ప్రమోషన్స్ చేశారు. అలాగే దర్శన, సంగీత పాత్రలు కూడా అద్భుతంగా వుంటాయి. సంగీత చాలా మంచి సపోర్ట్ ఇచ్చారు.

ఈ ఏడాది మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని మణిక విశ్వకర్మ సొంతం చేసుకున్నారు. జైపూర్ వేదికగా ఆగస్టు 18న జరిగిన 'మిస్ యూనివర్స్ 2025 (మిస్ యూనివర్స్ ఇండియా 2025) పోటీల్లో ఆమె గెలుపొందారు. 2024 మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా.. మణికకు కిరీటాన్ని అలంకరించారు. ఈ ఏడాది నవంబర్‌లో థాయ్‌లాండ్‌లో జరగనున్న 74వ మిస్ యూనివర్స్ పోటీల్లో భారత్ తరపున మణిక ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక ఈ పోటీల్లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన తాన్య శర్మ ఫస్ట్ రన్నరప్‌గా, మెహక్ ధింగ్రా సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. హరియాణా అమ్మాయి కౌశిక్




# మిస్ యూనివర్స్ ఇండియా 'మణిక'

మూడో స్థానాన్ని సొంతం చేసుకున్నారు. మిస్ యూనివర్స్ ఇండియా 2025'గా నిలవడంతో మణిక గురించి నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. రాజస్థాన్‌లో పుట్టిన ఆమె ప్రస్తుతం ఢిల్లీలో చేరారు. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ ఫైనల్ ఇయర్. చదువుతున్నారు. క్లాసికల్ డ్యాన్సర్. జాతీయ స్థాయిలో ఎన్నో



ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు సొంతం చేసుకున్నారు. చిత్రలేఖనంలోనూ ప్రావీణ్యం ఉంది. మిస్ యూనివర్స్ రాజస్థాన్ 2024 టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నారు. మణికకు సమాజ సేవ కూడా ఎక్కువే. న్యూరోనోవా అనే సంస్థను స్థాపించారు. న్యూరోలాజికల్ సమస్యలతో బాధపడే వారికి సేవలు అందిస్తారు. మిస్ యూనివర్స్ ఇండియా కిరీటాన్ని సొంతం చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. మణిక. "నా ప్రయాణం నా స్వస్థలం గంగానగర్ నుంచి వచ్చింది. అక్కడినుంచి ఢిల్లీకి వచ్చి ఈ పోటీకి సిద్ధమయ్యాను. మనపై మనం నమ్మకంతో, ఆత్మవిశ్వాసంతో ఉంటే ఏదైనా సాధ్యమవుతుంది. నా విజయం వెనక ఎంతోమంది ఉన్నారు. నాకు సాయం చేస్తూ నన్ను ప్రోత్సహించిన అందరికీ పేరునా కృతజ్ఞతలు" అని తెలిపారు. □

# సాధికారతకు సవ్యసాచులు !

స్వయం సహాయక బృంద సభ్యులుగా.. స్థిరమైన ఉపాధి పొందుతూ, తమ జీవన ప్రమాణాల్ని మెరుగుపరచుకోవడం ద్వారా స్ఫూర్తిగా నిలిచిన మహిళ (లఖ్‌పతి దీదీ)లను ఢిల్లీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. కామారెడ్డి జిల్లాకు చెందిన ఈ ముగ్గురూ ఆ జాబితాలో ఉన్నారు. వీళ్ల ప్రత్యేకత ఏంటంటే..



సవిత, సులోచన, గోదావరి

### రూ.40 కోట్ల రుణాలు! -గడ్డం సులోచన

మాది లింగంపేట మండలం మోతె గ్రామం. ఓం సాయిరాం సంఘంలో 25 ఏళ్ల క్రితం సభ్యత్వం తీసుకున్నాను. చిన్న మొత్తాలతో పొదుపు ప్రారంభించా. స్త్రీనిధి ద్వారా రుణం తీసుకుని వ్యవసాయం అభివృద్ధి చేసుకోవడంతో పాటు పిల్లలను బాగా చదివాను. వాళ్లు సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడ్డారు. నేను సంఘానికి నాయకురాలుగా పనిచేస్తూ పొదుపు విలువను అందరికీ వివరించా. రుణాలను సకాలంలో చెల్లించేలా అవగాహన కల్పించా. గ్రామ, మండల సమాఖ్యల అధ్యక్షురాలుగా పనిచేశాను. మండలంలో 22 కేంద్రాలద్వారా 1.30 లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయడంతో రూ.41 లక్షల కమీషన్ వచ్చింది. ఈ ఏడాది మండలంలో 756 సంఘాలకు 38.99 కోట్ల రుణాలు ఇప్పించాం. స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావడం చాలా ఆనందంగా ఉంది.

### నాయకత్వ లక్షణాలతో ముందుకు - గరిగే గోదావరి

మాది కామారెడ్డి మండలం శాబ్దిపూర్. 1999లో సంఘ సభ్యురాలిగా చేరాను. మొదట్లో చిన్న మొత్తానికీ కష్టమైనా జాగ్రత్తగా పొదుపు చేసుకుంటూ వచ్చా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ నుంచి రుణాలు తీసుకుని వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నాను. వచ్చిన లాభాలతో మూడెకరాల భూమి కొనుగోలు చేశాం. పిల్లల్ని చదివించుకుంటున్నాం. 'అమ్మ ఆదర్శ పాఠశాల' చైర్మన్‌గా పనిచేసి మౌలిక సదుపాయాలు కల్పించాను. పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుట్టేందుకు గ్రామంలో మహిళా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వారి కొనుగోలు కేంద్రాలనూ ఏర్పాటు చేయించారు. ఈ ఏడాది ఆరు కేంద్రాల ద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయించారు. ఒకప్పటితో పోల్చితే మేమంతా మెరుగైన స్థితిలో ఉన్నాం. ఢిల్లీ స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నాక నా బాధ్యత మరింత పెరిగిందనిపిస్తోంది.

### 50 మందికి ఉపాధి చూపుతోంది! -బొందుగుల సవిత

బీర్కూర్‌లోని లక్ష్మీగణపతి మహిళా సంఘం మాది. 2014లో సభ్యత్వం తీసుకున్నా. టైలరింగ్ చేస్తూ వచ్చిన మొత్తంలోంచి కొద్దికొద్దిగా జమ చేసుకున్నా. ఆ తర్వాత బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకున్నా. టైలరింగ్ కేంద్రం, నా భర్త వడ్రంగి దుకాణం పెట్టడానికి రుణాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం కుట్టిచ్చే పనిని స్వయం సహాయక సంఘాలకు అప్పగించారు. మా మండలంలో ఆ పని నాకు వచ్చింది. 50 మందికి ఉచితంగా ఉపాధి దుస్తులు కుట్టడం నేర్పించి వారికి చూపించాను. ఆ తర్వాత మండలం మొత్తం పాఠశాలల్లో దుస్తులు కాంట్రాక్ట్ నాకే ఇచ్చారు. ఒక్కో డ్రెస్సుకు ప్రభుత్వం రూ.75 వరకు ఇస్తుంది. అయితే ఈ యూనిఫాం కుట్టడాన్ని లాభాపేక్షతో కాకుండా సేవాభావంతో చేస్తున్నా. నా పొదుపు అలవాటు ఢిల్లీ వరకూ తీసుకువెళ్తుందని ఎప్పుడూ ఊహించలేదు. □

# సరైన పద్ధతిలో పండ్ల శుభ్రత

ఆరోగ్యానికి పండ్లు ఎంతో మంచిది. పుచ్చకాయ నుంచి మామిడి వరకూ ఎన్నో పండ్లను తింటుంటాం. త్వరగా పక్వానికి రావాలని కొన్ని రకాల మందులు వాటిపై చల్లుతుంటారు. ఒకసారి నీటితో శుభ్రం చేస్తే చాలు తినేయొచ్చు అనుకుంటాం. కానీ వాటిపై ఉండే రసాయనాలు అంత తొందరగా పోవు. కాబట్టి వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేసి తినాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలానో చూసేద్దాం. పండ్లు శుభ్రం చేస్తున్నారా.. ఒక గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో స్పూన్ బేకింగ్ సోడా వేసి పండ్లను 15 నిమిషాలు నానబెట్టాలి. తరవాత వాటిని మంచి నీటితో శుభ్రం చేసుకుంటే క్రిములన్నీ తొలగిపోతాయి.

మూడు వంతుల నీటికి ఒక వంతు వైట్ వినెగర్ కలపాలి. పండ్లను ఆ మిశ్రమంలో పది నిమిషాలు ఉంచి ఆపై చేత్తో రుద్ది కడిగితే రసాయనాలు తొలగిపోతాయి. స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు కలిపిన నీటిలో పండ్లు వేసి అరగంట పాటు నానబెట్టాలి. ఆపై నీటితో చక్కగా శుభ్రం చేస్తే చాలు. వాటిపై ఉండే బ్యాక్టీరియా తొలగి పోతుంది. పైవన్నీ చేయలేమనుకుంటే కనీసం మార్కెట్ నుంచి తెచ్చిన పండ్లను వెంటనే నీటిలో ఒక పది నిమిషాల పాటు ఉంచాలి. తరవాత మళ్లీ వేరే నీటితో శుభ్రం చేసుకుని తిన్నా మంచిదే. □

వీటిని సరైన పద్ధతిలో శుభ్రం చేయాలి..



### చెలి చిట్కా

గులాబ్ జామ్ చేసినప్పుడు చక్కెర ఎక్కువగా మిగిలితే అందులో వేయించిన గోధుమరవ్వ వేసి వుడికించి హల్వా చేసుకోవచ్చు. □

# ఆఫీసులో ఐకమత్యం ఉందా !

ఐకమత్యమే మహా బలం.. చిన్నప్పుడు ఈ మాట చాలాసార్లే వినుంటాం కదా! పిల్లలకీ కథలుగానూ చెప్తుంటాం. మరి ఆఫీసులో ఈ సూత్రాన్ని పాటిస్తున్నారా? కొందరి తీరు నచ్చదు. ఇంకొన్నిసార్లున మనం బాధపడుతోంటే చూసి ఆనందించేవారూ కనిపిస్తారు.



స్నేహితులున్నా.. కనిపించని పోటీ. నేనూ మెప్పు పొందాలనే తత్వం.. తరచి చూస్తే పనిచేసే చోట ఎన్నో రకాల మనస్తత్వాల వారు కనిపిస్తారు. ఎలాగున్నా మాన ముఖం అనుకుంటేనే విజయం. అందుకు ఎద్దులు, సింహాల కథే రుజువు. నాలుగు ఎద్దులూ కల్గి ఉన్నప్పుడు సింహాన్నే ఎదిరిస్తాయి. వాటి మధ్య పొరపొచ్చాలు వచ్చి వేటికవే అయిపోయినప్పుడు అన్నీ అదే సింహానికి ఆహారవుతాయి. ఆఫీసులోనూ అంతే! కలిసి పనిచేయడం, ఒకరిపై మరొకరికి నమ్మకం తప్పనిసరి. అప్పుడే ఎంతటి కష్టమైన పనైనా సులువుగా పూర్తవుతుంది. పైఎత్తులు వేస్తూ, నేను, నా పని అన్నట్లుగా సాగితే ఆపద వేళలో తోడుండేవారే ఉండరు. ఇల్లంతా ఒకతాటిపై నడిచేలా చేసేవాళ్లం మనం. పనిచేసే చోటూ అలాగే భావించి చూడండి. సమష్టి విజయాల్లో ఉన్న ఆనందం తెలుస్తుంది. □

# హాయిగా నవ్వేస్తే పోలా?

నవ్వు నాలుగు విధాల చేటు అంటూ ఆడపిల్లల నవ్వులపైనా ఆంక్షలు విధించే ఆనాటి రోజులు కావివి. నవ్వడమే యోగం, భోగం అంటూ వైద్యులు సూచిస్తోన్న సందర్భాలే ఇప్పుడన్నీ. ఇదే విషయాన్ని జర్నల్ ఆఫ్ క్లినికల్ సైకాలజీలో ప్రచురితమైన అధ్యయనంతో పాటు మేరీ ల్యాండ్, ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయాలు చేసిన పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ వివరాల ప్రకారం నవ్వు మవ్వు మహిళల్లో కార్టిసాల్ (ఒత్తిడి హార్మోన్), ఎపినెఫ్రైన్ (ఆందోళన హార్మోన్) స్థాయిలను తగ్గిస్తుంది. హృదయ నాళాల



పనితీరునీ మెరుగుపరుస్తుంది. ఒంట్లో ఇమ్యునోగ్లోబులిన్ ఎ(ఐజిఎ) స్థాయిలను పెంచి అంటువ్యాధులతో పోరాడే శక్తినిస్తుంది. డిప్రెషన్‌తో బాధపడుతున్న మహిళల్లో ఆ లక్షణాలనూ తగ్గించ గలదట. నిద్రలేమితో బాధపడుతున్న స్త్రీలతో గాఢనిద్రకు సాయపడుతుందట. అంతేకాదు, నవ్వు థెరపీలా పనిచేసి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తుందట. మరి ఇన్ని ప్రయోజనాలున్నాయని తెలిశాక నవ్వకపోతే ఎలా? □

# తెల్లజుట్టును దాచేద్దాం !

తెల్లజుట్టు.. ఈ రోజుల్లో వయసుతో సంబంధం లేకుండా చాలామంది ఎదుర్కొంటున్న సమస్య ఇది. అయితే నెరిసిన జుట్టు కనిపించకుండా హెయిర్ డై వేసుకోవడం, హెన్నా పెట్టుకోవడం.. వంటి తాత్కాలిక చిట్కాలు పాటిస్తారు కొందరు. నిజానికి ఈ పద్ధతిని అనుసరించడానికి కాస్త సమయం పడుతుంది. మరి, తక్షణమే తెల్లజుట్టును దాచేసి నల్లగా కనిపించేలా చేయాలంటే.. ఈ సింపుల్ చిట్కాలు మేలు చేస్తాయంటున్నారు నిపుణులు.

◆ తెల్ల జుట్టును తక్షణమే నల్లగా మార్చుకోవాలంటే. రూట్ టచప్ స్ప్రేలు/ పౌడర్లు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసుకుంటే సరిపోతుంది. క్షణాల్లో జుట్టు నల్లబడుతుంది. జుట్టు రంగును బట్టి వివిధ షేడ్స్‌లో లభించే ఇవి. తలస్నానం చేసే వరకు రంగు వెలిసిపోకుండా కాపాడతాయ!

◆ బయట దొరికే హెయిర్ మస్కారా, కన్సీలర్ స్టిక్స్‌తో సైతం నెరిసిన జుట్టును తిరిగి నల్లగా మార్చుకోవచ్చంటున్నారు నిపుణులు. ..



◆ కొంతమందికి అప్పుడప్పుడే జుట్టు నెరిసిపోవడం మొదలవుతుంది. అలాంటి వారిలో ఈ మార్పు కుదుళ్ల వద్ద ఎక్కువగా గమనించవచ్చు. ఇలాంటి వారు సహజసిద్ధంగా తెల్లజుట్టును దాచుకోవాలంటే. వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించవచ్చు నిపుణులు. ముఖ్యంగా మెస్సీ బన్స్, బ్రెయిడ్ బ్రెస్, టెక్చర్డ్ స్టైల్స్.. కట్టు వేసుకుంటే కుదుళ్ల, ఆ భాగంలో నెరిసిన జుట్టు తక్కువగా బయటికి కనిపించే ఆస్కారం ఉంటుందట! ◆జుట్టుకు అదనపు హంగులద్దేందుకు ప్రస్తుతం వివిధ రకాల హెయిర్ ఫ్లెయిర్స్ దొరుకుతున్నాయి. ఆర్టిఫిషియల్ పువ్వులు, తీగలు, ముత్యాలు.. సాధారణంగా వీటిని ఉపయోగిస్తే ఇవి హెయిర్ బ్యాండ్‌గా, క్లక్కర్ మాదిరిగా, బాన్ చుట్టూ, వదులైన హెయిర్‌స్టైల్ వేసుకున్నప్పుడు అక్కడ అమర్చుకునేలా.. ఇలా ఎలాగైనా జుట్టును స్టైలింగ్ చేసుకోవచ్చు. అందు అందాన్ని ఇనుమడింపజేసుకోవడంతో పాటు వీటి మాటున తెల్లజుట్టునూ దాచేయచ్చు. ◆ ఐషాడో, ఐబ్రో పౌడర్‌తో కూడా నెరిసిన జుట్టును దాచేయచ్చంటున్నారు నిపుణులు. జుట్టు రంగులో కలిసిపోయే షేడ్ని ఎంచుకొని.. బ్రష్ సహాయంతో కుదుళ్ల, జుట్టుపై అప్లై చేసినా ఫలితం ఉంటుంది. ◆ జుట్టు రంగుల్ని బట్టి ఆయా షేడ్స్‌లోనూ హెయిర్ స్ప్రేలు ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని ఉపయోగించినా తక్షణమే తెల్లజుట్టును దాచేయచ్చు. తదుపరి షాంపూ చేసుకునే వరకు ఈ రంగు నిలిచి ఉంటుందంటున్నారు నిపుణులు. □

# పోషకాలు పోని మైనం కాగితాలు

వంటంతా అయిపోయిన తర్వాత వాటిని వేరే పాత్రల్లోకి మార్చి.. వేడి చల్లారకుండా ఉండేందుకు పైన మూతలు పెడతాం. ఫ్రిజ్‌లో దాచాలంటే కవర్లలో చుడతాం. ఈ మధ్యకాలంలో సిల్వర్‌ఫాయిల్ కాగితాలని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఇలా చేయడం వల్ల పదార్థాలకు గాలి ఆడక రుచినీ, పోషకాలనీ కోల్పోతాయి. బదులుగా ఫ్రిజ్‌లో కాయగూరలని కూరగిన్నెలని ఉంచడానికి మైనం కాగితాలు బీక్స్ వాక్స్



పేపర్స్ అందుబాటు లోకి వచ్చాయి. ఈ కాగితాల వల్ల పదార్థాలు తాజాదనం కోల్పోకుండా ఉంటాయి. ఈ కాగితాలని శుభ్రం చేసి మళ్లీమళ్లీ వాడుకోవచ్చు. సిల్వర్ ఫాయిల్‌లా కాకుండా ఇవి త్వరగా నేలలో కలిసిపోయి పర్యావరణ చిక్కులు లేకుండా చేస్తాయి. □



# వార్డ్‌రోబ్ సువాసనభరితంగా !

దుస్తులు అమర్చే వార్డ్‌రోబ్ ఎప్పుడూ మూసే ఉండడం వల్ల ఒక్కోసారి అందులో నుంచి అదో రకమైన వాసన వస్తుంటుంది. అలా జరగకుండా ఉండాలంటే ఈ చిట్కాలు ప్రయత్నించమచ్చంటున్నారు నిపుణులు.

✦ వార్డ్‌రోబ్ ఎప్పుడూ తాజాగా, పరిమళభరితంగా ఉండాలంటే లావెండర్, జెరానియం.. వంటి అత్యవసర నూనెలినఓన అరల మూలల్లో ఖాళీల్లో స్ప్రే చేయాలి.

✦ ఓ చిన్న గంధపు చెక్కను వార్డ్‌రోబ్ మూలలో ఉంచడం వల్ల కూడా అందులోంచి పరిమళాలు వెదజల్లేలా చేయచ్చు.



✦ సహజ పదార్థాలతో తయారు చేసిన సబ్బుల్ని ఒక సన్నటి కటన్ క్లాత్‌లో చుట్టి వార్డ్‌రోబ్ మూలల్లో అమర్చాలి. తద్వారా ఈ సబ్బుల నుంచి వెదజల్లే పరిమళాలు అల్మరా అంతా పరచుకుంటాయి. ✦ చిన్న చిన్న రంధ్రాలున్న ఒక జార్‌లో కొన్ని కాఫీ గింజల్ని పోసి.. ఆ జార్‌ని వార్డ్‌రోబ్ లో అమర్చినా అందులోని దుర్వాసనలు తొలగిపోయి.. క్లోజెట్ పరిమళభరితంగా మారుతుంది. ✦ అలాగే సహజ పదార్థాలతో మూలికలతో తయారు చేసిన పరిమళభరిత శాషేలను కూడా వార్డ్‌రోబ్‌లో ఉంచవచ్చు. □

# కైకేయికి సుమంత్రుడి హితబోధ




శ్రీరాముడి వనవాసం, భరతుడి పట్టాభిషేకం-అనే వరాలను కోరింది కైకేయి. అవి తప్ప మరేదైనా కోరమని దశరథుడు ప్రాధేయపడినా పట్టు వీడలేదామె. అప్పుడు దశరథుని రథసారథి సుమంత్రుడు కలగజేసుకుని- అమ్మా! దశరథుడు మీకు పతీశ్వరుడే కాదు, మా అందరికీ ఆయన ప్రభువు. ఆయనను లక్ష్యపెట్టక.. అలాంటి వరాలను దక్కించుకువాలన్న మొండి పట్టుదల సబబు కాదమ్మా. ఇక్ష్వాకు వంశ సంప్రదాయం ప్రకారం రాజపుత్రుల్లో మొదటివారికే పట్టాభిషేకం జరగాలి. కానీ మీరు ఆ ఆచారాన్ని పట్టించుకోవడంలేదు. రాముణ్ణి అడవులకు పంపడం సరికాదు తల్లీ! మీకింలాంటి పంతం, పట్టుదల మీ మాతృమూర్తి నుంచే వచ్చిందని నా అనుభవం చెబుతోంది. ఒక గంధర్వ యోగి మీ తండ్రికి ఇచ్చిన వర ప్రభావం వల్ల కేకయ మహారాజు ఏ ప్రాణుల అరుపులు విన్నా.. వాటికి అర్థం ఏమిటో తెలుసుకోగలడు. ఒకసారి ఆయన శయన మందిరంలో ఉండగా..పక్షుల కువకువల్లోని భావం గ్రహించి నవ్వుకున్నారాయన. అది చూసిన మీ మాతృమూర్తి తననే గేలిచేస్తున్నాడనుకుని, కారణం అడగ్గా.. ఇదొక రహస్యం. ఎవరికీ చెప్పకూడదు. చెబితే మరణిస్తానన్న షరతు ఉంది అంటూ బదులిచ్చారు. ఆమె మరింత అసహనంతో తమరైమై తేనేం.. అదేంటో తెలియాల్సిందే అంది. దాంతో కేకయ మహారాజు తనకు వరమిచ్చిన గంధర్వ యోగిని సలహా అడిగాడు. చెబితే చనిపోతావని బదులివ్వడంతో, ఆ రహస్యాన్ని తనలోనే దాచుకున్నాడు. తర్వాత కూడా ఆయన హాయిగా జీవించాడు., కానీ మీ మాతృమూర్తికి మాత్రం అంత్యకాలం సమీపించింది. మీరు కూడా అలాంటి తప్పే చేస్తున్నారు. పుత్రులకు తండ్రుల లక్షణాలు, కుమార్తెలకి తల్లుల లక్షణాలు అబ్బుతాయన్నది లోకోక్తి. మీ విషయంలో అదే జరిగినట్లుంది. దయచేసి అలా కోరకండి, విజ్ఞతతో వ్యవహరించండి. మహారాజు చెప్పిన మాటను పాటించి..రాజ్యానికి, ప్రజలకు మేలు చేయండి అంటూ హితబోధ చేశాడు. కానీ కైకేయి వినలేదు. తన పంతమే నెగ్గించుకుంది. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి మునగ చపాతి

ఆరోగ్యానికి మంచిదని మునక్కాడలు లేదా మునగాకుతో చారు చేస్తే.. పిల్లలు ససేమిరా తినరు. ఆ ఆకును పిండిలో కలిపి..చపాతి చేశారనుకోండి. వంక పెట్టకుండా తినేస్తారు. మునగ చపాతి ఎలా చేయాలంటే.. మునక్కాడలను ముక్కలు కోసం, ఉడికించి, పప్పుగుత్తితో మెత్తగా మెదపాలి. గుజ్జును ఉంచి, పిప్పిని తీసేయాలి. ఇందులో కప్పు గోధుమపిండి, అరకప్పు వేయించిన మునగాకు, రెండు చెంచాల కొత్తిమీర, చెంచా నూనె వేసి బాగా కలపాలి. దానికి కారం, ఉప్పు, పసుపు, జీలకర్ర పొడి, ధనియాల పొడి, వేయించిన నువ్వులు జతచేయాలి. గుజ్జులో ఉన్న తడి



సరిపోలేదంటే.. కొన్ని నీళ్లు చిలకరిస్తూ కలిపి పక్కన ఉంచాలి. అరగంట నాననిచ్చి చపాతీలు ఒత్తుకుని పెనం మీద నూనె లేదా నెయ్యితో కాల్చుకోవాలి. అంతే.. నోరూరించే మునగ చపాతీలు రెడీ. మునగలో ఐరన్, పొటాషియం, జింక్.. ఇలా శరీరానికి అవసరమైన పోషకాలు అనేకం ఉన్నాయి. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. ఊబకాయం రానివ్వదు. రుచి మాత్రమే కాదు..కాకుండా ఇంత మేలు చేస్తుంది కనుక. మీరూ ప్రయత్నించండి. □

ఆట

# సింక్‌ఫీల్డ్ కప్ విజేతగా ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** గ్రాండ్ చెస్ టూర్, సింక్‌ఫీల్డ్ కప్-2025 విజేతగా భారత్ గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద రమేష్‌బాబు నిలిచాడు, ఈ విజయం ప్రజ్ఞానందను ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 3వ స్థానానికి చేర్చింది. అంతేకాకుండా ప్రత్యక్ష రేటింగ్‌లో అమెరికన్ గ్రాండ్ మాస్టర్ ఫాబియానో కరువానాను కూడా అధిగమించాడు. మిస్సోరీలోని సెయింట్ లూయిస్‌లో మంగళవారం సింక్‌ఫీల్డ్ కప్ ప్రారంభ రౌండ్‌లో ప్రజ్ఞానంద ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ గుకేష్ దొమ్మరాజును ఓడించాడు. తెల్లటి పావులతో ఆడుతున్న ప్రజ్ఞానంద, గుకేష్‌పై ఆధిపత్యాన్ని సంపాదించి అతడిని ఓడించాడు. ఈ నేపథ్యంలో 36 కదలికలలో ప్రపంచ ఛాంపియన్ పదవి నుంచి రాజీనామా చేయవలసి వచ్చింది. ఆట ప్రారంభంలో గుకేష్ స్వల్ప పొరపాటు చేసి, అభివృద్ధిలో వెనుకబడ్డాడు. ప్రజ్ఞానంద ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. గుకేష్ పోరాటాన్ని ప్రదర్శించినప్పటికీ, సింక్‌ఫీల్డ్ కప్‌లో తన కెరీర్‌లో తొలి విజయం కోసం ప్రజ్ఞానంద ఆధిక్యాన్ని కోల్పోకుండా చూసుకున్నాడు. ఈ విజయం మూడు సంవత్సరాలలో క్లాసికల్ చెస్‌లో గుకేష్‌పై ప్రజ్ఞానంద సాధించిన తొలి విజయాన్ని కూడా సూచిస్తుంది. అతను చివరిసారిగా 2022లో గుకేష్‌ను ఓడించాడు. అంతేకాకుండా, ఈ విజయం ప్రజ్ఞానందను లైవ్ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ముందుకు తీసుకెళ్లింది. అతను ఇప్పుడు 2784 లైవ్ రేటింగ్‌తో ప్రపంచంలో 3వ స్థానంలో ఉన్నాడు, 2783.2తో మూడవ స్థానంలో ఉన్న ఫాబియానో కరువానాను అధిగమించాడు.

### ఆసియా కప్ కోసం టీమిండియా

# కెప్టెన్‌గా సూర్య

### గిల్‌కు వైస్, బుమ్రా, సంజుకు చోటు



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ కోసం ఖరారు చేసిన 15 మంది సభ్యులతో కూడిన జట్టులో శుభ్‌మాన్ గిల్, జస్‌ప్రీత్ బుమ్రా, సంజు సామ్సన్‌లు ఎంపికయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ప్రకటించిన ఈ జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తారు మరియు గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లను నియమించబడిన స్పిన్నర్లుగా ప్రకటించారు. పేస్ అటాక్‌లో ముగ్గురు స్పెషలిస్ట్‌లు మాత్రమే ఉన్నారు. బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్-సీమ్-బౌలింగ్ ఎంపిక కాగా, హార్దిక్, శివమ్ చోటు దక్కించుకున్నారు. ఆసియా కప్ కోసం ఖరారు చేసిన టీమిండియా పూర్తి జట్టులో సూర్యకుమారన యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ సింగ్ రాణా ఉండగా, ఐదు స్టాండ్ బైలుకు సంబంధించి ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు.

# వన్డే ర్యాంకింగ్స్‌లో భారత్‌కు ప్లేస్ నిల్

### ఆల్‌రౌండర్లలో దక్కని స్థానం.. అఫ్గానిస్థాన్ ప్లేయర్లదే హవా




**న్యూఢిల్లీ:** ఐసీసీ వన్డే ఆల్‌రౌండర్ ర్యాంకింగ్స్‌లో ఆసియా ఆటగాళ్ల ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచ క్రికెట్‌లో ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను నిర్ణయించే ఐసీసీ తాజాగా వన్డే ఆల్ రౌండర్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈసారి ర్యాంకింగ్స్‌లో ఆసియా క్రికెటర్లు ఆధిపత్యం చెలాయించారు. ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించారు. అయితే, ఈ ర్యాంకింగ్స్‌లో ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే టాప్5లో ఒక్క భారత ఆటగాడికి కూడా చోటు దక్కలేదు.

ముఖ్యంగా, అఫ్గానిస్తాన్ క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శనతో టాప్ 2 స్థానాలను కైవసం చేసుకున్నారు. జింబాబ్వే, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌కు చెందిన స్టార్ ఆటగాళ్లు కూడా టాప్ 5లో చోటు దక్కించుకున్నారు. ఈ తాజా ర్యాంకింగ్స్‌లో టాప్5లో అఫ్ఘనిస్తాన్ యువ ఆల్‌రౌండర్ అజ్మతుల్లా ఒమర్‌జాయ్ 296 రేటింగ్‌తో మొదటి స్థానంలో నిలిచాడు. 2025లో లాహోర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో అతను అద్భుత ప్రదర్శన చేసి, తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్ సాధించాడు. అలాగే సీనియర్ ప్లేయర్, అఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ 292 రేటింగ్‌తో రెండో స్థానంలో ఉన్నారు. నబీ చాలా కాలంగా అఫ్ఘన్ జట్టుకు వెన్నెముకగా నిలిచారు.

2017లో గ్రేటర్ నోయిడాలో ఐర్లాండ్‌పై అతను తన కెరీర్ బెస్ట్ 350 రేటింగ్ సాధించారు. ఇక జింబాబ్వే స్టార్ ఆల్ రౌండర్ సికిందర్ రజా 290 రేటింగ్ పాయింట్‌లతో మూడో స్థానంలో ఉన్నారు. అతను తన జట్టు కోసం బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ నిలకడగా రాణిస్తున్నాడు. 2024లో పాకిస్తాన్‌పై అతను 299 రేటింగ్ సాధించారు. బంగ్లాదేశ్ ఆల్ రౌండర్ మెహదీ హసన్ మిరాజ్ 249 రేటింగ్‌తో నాలుగో స్థానంలో ఉన్నారు. 2022లో మీర్‌పూర్‌లో భారత్‌పై అతను కెరీర్ బెస్ట్ 295 రేటింగ్ సాధించారు. టాప్ 5లో న్యూజిలాండ్ స్థానం సంపాదించింది. న్యూజిలాండ్ ఆల్ రౌండర్ మైఖేల్ బ్రేస్‌వెల్ 246 రేటింగ్ పాయింట్‌లతో ఐదో స్థానంలో ఉన్నారు. 2025లో బే ఓవల్‌లో పాకిస్తాన్‌పై అతను తన కెరీర్ బెస్ట్ రేటింగ్ నమోదు చేశారు.




### యూరప్ స్మాష్‌లో..

# శ్రీజ, ఠక్కర్ సంచలన విజయం

### 3-2 తేడాతో మనికా ఓటమి

**న్యూఢిల్లీ:** యూరోప్ స్మాష్‌లో తెలంగాణ ప్లేయర్ అకుల శ్రీజ మానికా బాత్రాను ఓడించగా, పురుషుల విభాగంలో మానవ్ ఠక్కర్ ప్రపంచ 23వ ర్యాంక్‌ను ఓడించాడు. స్వీడన్‌లో జరిగిన డబ్ల్యూటిటి యూరప్ స్మాష్‌లో నిర్వహించిన అఖిల భారత మహిళల సింగిల్స్ పోరులో శ్రీజ అకుల మణికా బాత్రాపై విజయం సాధించింది. ప్రపంచంలోనే అత్యధిక ర్యాంక్ పొందిన భారత మహిళల సింగిల్స్ ప్యాడ్లర్ అయిన అకుల, 2025 సీజన్‌లో పేలవమైన ఫామ్‌తో మరింతగా విస్తరించిన అనుభవజ్ఞురాలైన బాత్రాపై 3-2 తేడాతో సంచలన విజయం సాధించి తన సత్తా చాటింది. తొలి గేమ్‌ను 5-11 తేడాతో ఓడించిన అకులకు అంతగా మంచి ఆరంభం లభించలేదు, కానీ ఆ తర్వాతి రెండు గేమ్‌లను 11-9, 15-13 తేడాతో గెలిచింది.

బాత్రా పుష్ఓవర్ ద్వారా నాల్గవ గేమ్‌ను 12-10 తేడాతో ఆధిక్యం సాధించినా, ఐదవ గేమ్‌లో అకుల 11-8 తేడాతో గెలిచి, 45 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఇక పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో మానవ్ ఠక్కర్ జపాన్‌కు చెందిన ప్రపంచ 23వ ర్యాంకర్ హిరోటో షినోజుకాపై సంచలన విజయం సాధించాడు. భారత పురుషుల సింగిల్స్ ప్యాడ్లర్‌లో అత్యున్నత ర్యాంక్ పొందిన థక్కర్, షినోజుకాపై ఆధిపత్యం సంపాదించాడు.

భారత ఆటగాడు కేవలం 30 నిమిషాలకు పైగా జరిగిన ఈ పోటీలో 12-10, 11-5, 5-11, 11-8 తేడాతో గెలిచి రెండవ రౌండ్‌లోకి అడుగుపెట్టాడు.పురుషుల డబుల్స్ భారత్ జోడీ థక్కర్ మనుష్ షా, మిక్స్‌డ్ డబుల్స్ జత షాదియా చిటాలే మొదటి రౌండ్ బైలు పొందారు.

### షూటింగ్ ఛాంపియన్‌షిప్..

# కపిల్‌కు స్వర్ణం

### మనుకు డబుల్ కాంస్య పతకాలు






**న్యూఢిల్లీ:** 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ రైఫిల్/పిస్టల్/షాట్‌గన్‌లో భారత్ ఖాతాలో తొలి స్వర్ణం నమోదైంది. ఎయిల్ పిస్టల్ విభాగంలో కపిల్ బైన్సా స్వర్ణ పతకం, వ్యక్తిగత విభాగంలో డబుల్ మెడలిస్ట్ మను భాకర్ ఒక కాంస్య పతకాన్ని సాధించారు. అంతేకాకుండా జట్టు విభాగంలో ఒలింపిక్ మను భాకర్, సురుచి సింగ్, పాలక్ గులియాతో కూడిన భారత్ బృందం కాంస్య మరో పతకం సాధించింది. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో మంగళవారం జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల జూనియర్ ఫైనల్‌లో భారత్ షూటర్ కపిల్ బైన్స్లా 243.0 పాయింట్లు సాధించి అగ్రస్థానంలో నిలిచాడు. కపిల్ క్వాలిఫికేషన్‌లో 579 పాయింట్లు సాధించి 4వ స్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో బ్లాక్‌ల వెలుపల అత్యంత వేగంగా ఆడిన ఆటగాడు ఇల్ఖోంబెక్‌ను కపిల్ 15వ షాట్ తర్వాత మొదటిసారి దాటాడు. 20వ షాట్ తర్వాత ఉజ్బెక్ చివరి రెండు షాట్‌లకు కపిల్ కంటే ముందున్నాడు. అయితే ఆ తర్వాత కపిల్ 10.8 మరియు 10.6తో ముగించగా, ఇల్ఖోంబెక్ తన 23వ రేసులో 10.4తో దూసుకెళ్లి 9.4తో ముగించి కపిల్‌కు టైటిల్‌ను అందించాడు. కాగా రెండవ రోజు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత మను భాకర్ రెండు కాంస్య పతకాలతో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. 23 ఏళ్ల మను 219.7 పాయింట్లు సాధించింది. మను భాకర్, సురుచి ఫోగట్ మరియు పాలక్ గులియాలతో కూడిన భారత త్రయం 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జట్టు విభాగంలో 1730 స్కోరుతో కాంస్యం గెలుచుకుంది. వ్యక్తిగతంగా అర్హత రౌండ్‌లో, మను చివరి షాట్‌లలో పరిపూర్ణ 100 పరుగులు సాధించి, 583 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. ఫైనల్లో మను మొదటి ఐదు షాట్ల తర్వాత 50.3 పాయింట్లతో ఐదవ స్థానంలో నిలిచింది. తదుపరి క్రమంగా పాయింట్లను పెంచుకునే యత్నం చేయడంతో పదకొండవ షాట్‌లో బలమైన 10.5 స్కోరుతో ఆమె రెండవ స్థానానికి ఎగబాకింది.

## వాణిజ్యం



### నాల్గో రోజూ

# లాభాల్లో సూచీలు

### రూ.25 వేలకు చేరువలో నిఫ్టీ

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** జీఎస్టీ విషయంలో కేంద్రం తలపెట్టిన సంస్కరణలు, రష్యా ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను ముందుండి నడిపించాయి. ఇతర ఆటోమొబైల్ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల స్థాయికి చేరువైంది.సెన్సెక్స్ ఉదయం 81,319.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,273.75) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 81,755.88 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 370.64 పాయింట్ల వద్ద 81,644.39 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 103.70 పాయింట్ల లాభంతో 24,980.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.95గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఎటెర్నెల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫినసర్వ్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3343 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ఆసికా మార్కెట్లు చాలావరకు నష్టాల్లో ముగియగా ఐరోపా మార్కెట్లు లాభాలతో ట్రేడింగ్ ఆరంభించాయి.

# అమెజాన్‌లో కొలువుల జాతర

### పండుగ సీజన్‌లో 1.50 లక్షల జాబ్స్ భర్తీకి 400కుపైగా నగరాల్లో రిక్రూట్‌మెంట్!

### వరంగల్, గుంటూరు, రాజమండ్రి తదితర నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు




**హైదరాబాద్,ఆగస్టు 19, ప్రభాతవార్త:** పండుగ సీజన్‌లో ఏకంగా 1.50 లక్షల మందికిపైగా ఉద్యోగులను భర్తీ చేసేందుకు ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ రెడీ అవుతోంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లాంటి పెద్ద నగరాలతో పాటు వరంగల్, గుంటూరు, రాజమండ్రి లాంటి చిన్న నగరాల్లోనూ జాబ్ రిక్రూట్‌మెంట్లు చేయబోతోంది.పండుగల సీజన్ వస్తోంది. ఆగస్టు 26న వినాయక చవితి, సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకు నవరాత్రులు, అక్టోబరు 2న దసరా, అక్టోబరు 21న దీపావళి పండుగలు ఉన్నాయి. ఏటా ఈ ఫెస్టివల్ సీజన్‌లో అమెజాన్‌కు ఆర్డర్లు వెల్లువెత్తుతుంటాయి. వాటిని కస్టమర్లకు సకాలంలో డెలివరీ చేయడానికి అమెజాన్‌కు అదనపు మానవ వనరులు అవసరం. అందుకోసమే ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. ఈ ఉద్యోగాల్లో భర్తీ అయ్యేవారు అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో వివిధ విధులను నిర్వర్తిస్తారు.అమెజాన్ ఏటా పండుగల సీజన్‌లో ఉద్యోగాలను భర్తీ చేస్తుంటుంది. అయితే మునుపటి కంటే అత్యధికంగా ఈదఫా 1.50 లక్షల మందికిపైగా యువతకు ఉద్యోగాలను ఇవ్వబోతోంది. ఇప్పటివరకు అమెజాన్ నిర్వహించిన అతిపెద్ద సీజనల్ ఉద్యోగ నియామక డ్రైవ్ ఇదేనని అంటున్నారు. ఈసారి దేశంలోని చిన్న నగరాలు, పట్టణాలను కూడా ఈ డ్రైవ్‌లో భాగం చేశారు. దీనివల్ల దాదాపు 400కుపైగా నగరాల్లోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభించబోతున్నాయి. వారంతా తమతమ ఇళ్లకు సమీపంలోనే ఉంటూ, అమెజాన్‌లో ఉద్యోగాలు చేసుకోవచ్చు.అమెజాన్‌కు చెందిన ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు, సార్టేషన్ హబ్‌లు, డెలివరీ స్టేషన్లలో ఉండే ఖాళీలను అమెజాన్ భర్తీ చేయబోతోంది. ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్ల ద్వారా ఆర్డర్ల స్వీకరణ, నిల్వ, ప్యాకింగ్, పంపిణీ వంటి పనులన్నీ జరుగుతాయి. అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లు నేరుగా సార్టేషన్ హబ్‌లకు చేరుకుంటాయి. వాటిని అక్కడ వివిధ ఏరియాల వారీగా వేరు చేస్తారు. అనంతరం వాటిని కస్టమర్ అడ్రస్‌కు డెలివరీ చేస్తారు. ఇక డెలివరీ స్టేషన్లలో అమెజాన్ ఆర్డర్ల ప్యాకేజ్‌లను పంపిణీ కోసం సరిగ్గా, సవ్యంగా సిద్ధం చేస్తారు. అమెజాన్‌లో అసోసియేట్‌లుగా ఉద్యోగాలు పొందేవారు కస్టమర్ల ఆర్డర్లను స్వీకరించడం, ప్యాకింగ్, సార్టింగ్, లాస్ట్ మైల్ డెలివరీ వంటి పనులు చేయాల్సి ఉంటుంది.అమెజాన్ ఇచ్చేవి సీజనల్ ఉద్యోగాలే అయినప్పటికీ, కొందరు పండుగ సీజన్ తర్వాత కూడా కంటిన్యూ అవుతుంటారు. ఇంకొందరు ఏటా పండుగల సీజన్‌లలో అమెజాన్ కోసం సేవలు అందిస్తుంటారు. లాజిస్టిక్స్, ఈ కామర్స్‌లో అనుభవం పొందాలని భావించే యువతకు ఈ ఉద్యోగాలు మంచి అవకాశం. అమెజాన్‌లో ఉద్యోగాలు పొందే వారికి నెలవారీ వేతనంతో పాటు మరిన్ని సౌకర్యాలు, ప్రయోజనాలు లభిస్తాయి. ఆఫీసుల్లో స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాష్‌రూమ్‌లతో పాటు గోదాంలలో విశ్రాంతి గదులు ఉంటాయి. పెద్ద అమెజాన్ కేంద్రాలలో ఏసీ టిఫిన్ సెంటర్లు కూడా ఉంటాయి. ఉద్యోగులకు వైద్యసాయం అందించేందుకు శిక్షణ పొందిన నర్సులతో, యామాకేర్ ప్రథమ చికిత్స కేంద్రాలను నిర్వహిస్తారు. మెరుగైన వైద్యం అవసరమైతే ఉద్యోగులను ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తారు. తీవ్రమైన ఎండలు, వర్షాలు ఉన్నప్పుడు, అందుకు అనుగుణంగా ఉద్యోగాల డ్యూటీ టైంలను సర్దుబాటు చేస్తారు. అమెజాన్ ఉద్యోగులు ముందస్తు చెల్లింపు కార్యక్రమంతో ప్రయోజనాన్ని పొందొచ్చు. ఇందులో భాగంగా వారు శాలరీ పడే తేదీ కంటే ముందే వేతనంలో 80 శాతం భాగాన్ని తీసుకోవచ్చు. ఈ ఫీచర్ వారికి అత్యవసరాల్లో చేదోడుగా నిలుస్తుంది. అమెజాన్ అసోసియేట్‌లకు ప్రతినెలా రెండు వీక్లీ ఆఫ్‌లు, వార్షిక సెలవులు, అనారోగ్య సెలవులు లభిస్తాయి. ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), గ్రాట్యుటీ, ఈఎస్ఐసీ బీమా కవరేజ్ వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు సైతం ఉద్యోగులు పొందొచ్చు. మొత్తం మీద ఈ ఉద్యోగం వల్ల ఆర్థిక స్థిరత్వం, సామాజిక భద్రత లభిస్తాయి.అమెజాన్ ఈ సంవత్సరంలో ఇప్పటివరకు వేలాది మంది భారతీయ మహిళలకు అసోసియేట్‌లుగా ఉద్యోగాలు ఇచ్చింది. అమెజాన్ ఉద్యోగుల్లో దాదాపు 2,000 మందికిపైగా దివ్యాంగులు సైతం ఉన్నారు. అన్ని వర్గాలకు ఉద్యోగాల భర్తీలో అమెజాన్ ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన పని వాతావరణాన్ని కల్పిస్తోంది.




# చాట్ జిపిటి గో రూ.399కే

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** భారత్లో లో చాట్ జీపీటీ గో పేరుతో ఓపెన్ ఏఐ కొత్త సేవలను ప్రకటించింది. రూ.399కే ఈ ప్లాన్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపింది.మెసేజ్‌లు, ఇమేజ్ జనరేషన్, ఫైల్ అప్లోడ్ల సంఖ్యను భారీగా అనుమతించనుంది.ఇండిక్ లాంగ్వేజీ సపోర్టుతోపాటు యూపీఐతోనూ చెల్లింపులు చేసే సౌలభ్యాన్ని తీసుకొచ్చినట్లు తెలిపింది.ఉచిత ప్లాన్‌తో పోలిస్తే జీపీటీ గో లో మెసేజ్ లిమిట్,ఇమేజ్ జనరేషన్, ఫైల్ లేదా ఇమేజ్ అప్లోడ్లు 10 రెట్లు ఎక్కువగా ఉండనున్నాయి. మెమొరీ కూడా ఉచిత ప్లాన్లో పోలిస్తే రెండింతలు ఎక్కువగా ఉండనుంది. భారత్‌లో ఓపెన్ ఏఐ టూల్స్‌కు భారీగా పెరుగుతున్న ఆదరణ దృష్ట్యా ఈ అధునాతన కృత్రిమ మేధ టూల్స్‌ను అందుబాటులో ధరల్లో అందించేందుకు చాటీజీపీటీ గో పేరుతో కొత్త ప్లాన్లను ప్రవేశపెడుతున్నాం" అని తాజా ప్రకటనలో వెల్లడించింది.ఇదివరకే అందుబాటులో ఉన్న రూ.1999 చాట్ పీటీ ప్లస్ ప్లాను అదనంగా ఇది ఉండనుంది. దీంతోపాటు నిపుణులు. సంస్థల కోసం ఇప్పటికే ప్రో ప్లాన్‌కు రూ.19,900తో అడ్వాన్స్డ్ ఫీచర్లను అందిస్తోన్న విషయం తెలిసిందే.ఇదే విషయాన్ని చాటే జీపీటీ వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ నిక్ టర్లీ పేర్కొంటూ.భారత్‌లో లెర్నింగ్, వర్క్, క్రియేటివిటీ, ప్రాబ్లమ్‌సాల్వింగ్ కోసం నిత్యం లక్షలాది మంది యూజర్లు చాటిజీపీటీని ఎలా ఉపయోగిస్తున్నారనే విషయం నుంచి ఓపెన్ ఏఐ ప్రేరణ పొందుతోందన్నారు.ఈ నేపథ్యంలో యుపిఐ ద్వారా ఈ సేవలను అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు చాట్‌జిపిటీ లోగోను ప్రవేశపెడుతున్నామన్నారు. ధరలు కూడా భారత్ కరెన్సీలోనే కనిపించనున్నాయని ఆయన ఇతర దేశాలకు విస్తరించే ముందు భారత్‌లో వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఓపెన్ ఏఐ అత్యంత ఆడ్వాన్స్‌డు ఏఐ మోడల్ చాట్‌జిపిటీ 5ను ఇటీవల పరిచయం చేసింది. ఈ సందర్భంగా ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్టమన్ మాట్లాడుతూ చాట్‌జిపిటిని మార్కెట్‌లలో రెండో స్థానంలో ఉన్న భారత్ త్వరలోనే అతిపెద్ద మార్కెట్‌గా అవతరించే అవకాశం ఉందన్నారు.విద్యార్థులు నిపుణులు ,డెవలపర్లు క్రియేటర్లు,సంస్థలకు చెందిన లక్షలాది మంది యూజర్లతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఓపెన్ ఏఐ ఇప్పటివరనకు తయారు చేసిన అత్యంత శక్తివంతమైన మేడల్‌గా దీన్ని పేర్కొంది.




# 1జిబి ప్లాన్‌కు మంగళం!

**హైదరాబాద్,ఆగస్టు19, ప్రభాతవార్త:** ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్టెల్ కూడా వినియోగదారులకు షాకిచ్చింది. ఎంట్రీలెవల్ ప్రీపెయిడ్ ప్లాన్ రూ.249కు మంగళం పాడేసింది. బుధవారం (ఆగస్టు 20) నుంచి ఈ ప్రీపెయిడ్ ప్లాన్ యూజర్లకు అందుబాటులో ఉండదు.

1జీబీ డేటా ప్లాన్ను జియో తొలగించిన కొన్ని గంటల్లోనే ఎయిర్టెల్ నుంచి ఈ నిర్ణయం వెలువడింది. వొడాఫోన్ ఐడియా నుంచి ఇదే తరహా నిర్ణయం వెలువడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. 24 రోజులకు 1 జీబీ డేటా, అపరిమిత కాల్స్తో ప్రస్తుతం ఎయిర్టెల్ ఈ ప్యాక్ అందిస్తోంది. ఇకపై ప్రతి యూజర్ కనీస రీఛార్జి రూ.319 చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ప్యాక్ నెలరోజుల వ్యాలిడిటీతో వస్తోంది.

ప్రస్తుతం వొడాఫోన్ ఐడియా రూ.299కు 1జీబీ/డే ప్లాన్ను అందిస్తోంది.తొలుత జియో..: 28 రోజులకు రోజుకు 1 జీబీ డేటా అందించే ప్లాన్ ను జియో నిలిపివేసింది. ఇకపై రోజుకు 15 జీబీ ప్లాన్లే ఆప్షన్గా అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే ఈ మార్పు అమల్లోకి వచ్చింది. జియో వెబ్సైట్లో 1జీబీ ఎంట్రీ లెవల్ ప్లాన్ కనుమరుగైంది. ప్రస్తుతం 28 రోజులకు రూ.299తో 1.5 జీబీ/డే, రూ.349తో 2 జీబీ/డే ప్లాన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. తిళిశిగీ పెంచుకునేందుకే ఎంట్రీ లెవల్ ప్లాన్లు సవరించడం వల్ల యూజర్లు కనీసం రోజుకు 1.5జీబీ అందించే ప్లాన్కు మారాల్సి ఉంటుంది. దీంతో యూజర్ నుంచి వచ్చే సగటు ఆదాయాలు (తిళిశిగీ) ఆ మేర పెరగనున్నాయి. జియో యూజర్లలో 20 25 శాతం మంది 1జీబీ ప్లాన్ వాడే వాళ్లుంటారని అంచనా ఎయిర్టెల్ యూజర్లలో 1820 శాతం మంది ఎంట్రీ లెవల్ ప్లాన్ యూజర్లు ఉంటారు. ఈ ప్లాన్లు తొలగింపు వల్ల ఆయా టెలికాం సంస్థల ఆదాయాలు 47 శాతం, సగటు ఆదాయం రూ.1013 మేర పెరుగుతుందని బ్రోకరేజీ సంస్థలు అంచనా.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.